Reg. No. M. 4479

చందా వివరాలు
ఆదివారం వారపత్రిక

సంవత్సర చందా	రు 9-12-0	అర్ధసంవత్సరం చందా	రు 5-0-0
దినపత్రిక, ఆదివారంసంచికతో కలిసి—		ఆదివారం సంచికగాక—	
సంవత్సరానికి	రు 48-0-0	సంవత్సరానికి	రు 40-0-0
అర్ధసంవత్సరం	24-8-0	ఆరుమాసాలకు	20-8-0
నెలకు	4-4-0	నెలకు	3-8-0

ఆంధ్రపత్రిక

3,15,768

Founder: K. NAGESWARA RAO. WEEKLY EDITION.

Vol. 36. | Andhra Patrika Madras, Sunday, 12-9-43 స్వభానుసం॥ భాద్రపద శుద్ధ త్రయోదశి | No. 7

విడిపత్రిక 3 అణాలు

STOCKISTS WANTED THROUGHOUT ANDHRA DESA & HYDERABAD STATE
FOR
WOOLLEN RUGS, KAMBLIES & COATINGS
(Made in Mysore State)
QUALITY SUPREME—DESIGNS THEIR OWN
(Coats and over-coats stitched out of the coatings look quite pretty being at the same time exceptionally warm)
Coat Lengths at Rs. 12/- and above.
Apply to Distributors:
S. S. Sivasankar & Brothers, P. O. Malleswaram (Bangalore), or to Madras Representative at 2, Sarojini Street, Thyagarayanagar P. O.

ఇటలీ నౌకాదళం చాలాభాగం తప్పించుక మాల్టాచేరింది

నొవొరొసిస్కునకై తీవ్రపోరాటం

బలమైన రష్యను సేనలు దిగినవి

రష్యనుల విజయపరంపర

బెర్లిన్, సెప్టెంబరు 11:— రష్యనులు నవొరొసిస్కు ప్రాంతాన పెద్ద సేనను దింపిరి. పోరాటం ముమ్మరంగా జరుగుతోంది. జర్మను సేనలు పారిపోయెను. ఖాళీచేయవలసి వచ్చెను.

రష్యను పురోగమనం

లండను, సెప్టెంబరు 11:— స్టాలిన్‌గ్రాడ్ విజేత జనరల్ రొకొసావ్‌స్కి యూక్రెను రాజధానికి 80 మైళ్లు తక్కువదూరంలో ఉన్నాడు. బ్రియాంస్కు రంగాన పోరాటం చెలరేగింది. డ్నీపర్ ఉపనది డెస్నాను రష్యన్లు దాటిచేసి పశ్చిమ ఒడ్డుపనున్న పల్లెటిదిక్కులను పట్టుకొనిరి.

బాక్‌మాక్, బ్రియాంస్కులమధ్య నొవొగ్రావ్‌వద్ద పోరైనది. రష్యను సేన స్మాలెంస్కు రైల్వేలైనుకు విఘాతము కూర్చునున్నది.

రష్యను సేన రోజుకు 10 మొదలు 15 మైళ్లవరకు ముందుకు పోతోంది. డ్నీపరుకు 40 మైళ్ల దూరానే ఉంది. జర్మను రక్షణశ్రేణులు ఒక టొకటిగ భగ్నమౌతున్నయ్. అజోవ్ తీరాన ఉన్న ఒక్క జర్మన్ రేవు మారిపోలే రష్యనువశమౌటం వల్ల జర్మను సేన తప్పించుకుపొయ్యే అవకాశం తప్పిపోయింది. చాప్లైనో, బార్వెంకోవ రష్యన్లు పట్టుకోవటంలో క్రిమియాలోని సెబాస్టపోల్ జోపారా రైల్వేమార్గానికి ముప్పువస్తోంది. జర్మను సేనలు చుట్టుముట్టబడేట్టున్నవి.

మాస్కో సోవియట్ ప్రకటన ప్రకారం ఈక్రింది ప్రదేశాలు సోవియట్ల వశమైనవి: మికాలొవ్కా, కిషిత్సుసరొన్‌స్కా, అశిన్‌స్కా, షెలెజెవ్‌స్కా, జొల్చెంకొవ్, లొగొవింకా. స్టాలిన్‌కు పశ్చిమాన అస్పెరొవ్‌కా, ఎలిజవెటొవ్‌కా, ఏకటరినొవ్‌కా కంస్టాంటినొవ్‌కా, నొరొమికలోవ్కా, వలెరియాన్పొల్, ఇవనొవ్కా, ఒక్టయబ్రిస్కాయా, క్రాస్నొవ్‌కా, చర్డక్నె (వెలికోన్‌టాల్, కాల్చిక్ రైల్వేస్టేషన్లు.)

రాయిటర్సు ప్రత్యేక విలేఖరి ఇల్లా వ్రాస్తున్నాడు:— విజయంపై విజయం రష్యన్లకు వచ్చిపడుతోంది. గతవారంలో జరిగిన పురోగమనం అపూర్వం. మధ్య దక్షిణ రష్యాలో ఆరువందలమైళ్ల పొడుగున సాగ్మలెంస్కు రోడ్డు నుండి బరెస్సారోడ్డువరకు జర్మన్లను 50 మైలు వందమైళ్లవరకూ వెనక్కుతరిమారు. ఈ భాగం ఇటలీలో సూడ్రోవంతు ఉంటుంది. ఓరెల్, బియల్గొరాడ్, ఖార్కోవ్ పట్నాలు ముట్టడి ఆనంతరం రెండు పెద్దపట్నాలను, రష్యన్లు పట్టుకోగలిగారు. 8 వేల చిన్నపట్నాలు, పల్లెటూళ్లుగూడా వశంచేసుకున్నారు. అంగస్టాలినో మంచి ఉక్కు బొగ్గు కేంద్రం. జర్మన్లు పారిపోవటంలో అనేక పరుగుల వరలి పెట్టిపొయ్యారు.

బొడాగ్లియో ఏమైనాడు?

హత్యచేయబడినట్లు వదంతి

న్యూయార్కు, సెప్టెంబరు 11:— మార్షల్ బొడాగ్లియో గురువారంనాడు హత్యచేయబడినా డని ఇటలీ-స్విజ్జర్లాండు సరిహద్దునుంచి వచ్చిన ఒక అనిర్ధారితవార్తను స్విజ్జర్లండునుండి వెలువడు 'లిబరస్టాంపా' అనే ఇటలీపత్రిక ప్రకటించింది. ఈ లెర్న్ వార్తను పురస్కరించుకొని రాయిటర్సు విలేఖరి విచారించగ ఆధారమేమీ దొరకలేదు.

ఇటలీ రాజు రోంలోనే!

న్యూయార్కు, సెప్టెంబరు 11:— విక్టర్ ఇమాన్యుయల్ రాజు ఇంకా రోంలోనే ఉండి పరిపాలనసెరపుచున్నాడని ఉత్తరాధ్రికోలోని మిత్రకార్యాలయం నుంచి వార్తవచ్చింది.

స్విస్ రేడియోవార్త

లండను, సెప్టెంబరు 11:— విక్టర్ ఇమాన్యుయల్ రాజు మార్షల్ బొడాగ్లియోగూడా ఇటాలియను ఆక్రమించిన దక్షిణాన నున్న పట్నాన్ని చేరారని స్విస్ రేడియోవార్త.

సిసిలీకి ఇటలీరాజు పలాయనం

లండను, సెప్టెంబరు 12:— విక్టర్ ఇమాన్యుయల్ రాజు, మార్షల్ బడాగ్లియోగూడా సిసిలీకి పలాయనంచేశారని మంచిఆధారం గలవార్తవచ్చిందని విల్‌హెల్మ్‌స్ట్రాసిజ్జిత్రికాధిపతి ఒకవిదేశవిలేఖరికి చెప్పినట్లు శనివారం రాత్రి జర్మను రేడియో చెప్పింది.

యువరాజు సిసిలీలో మిత్రఅధికార్లచేత చిక్కినా, రాజు అన్నా, యువరాజు అన్నా ఫాసిస్టులకు పడరు. విక్టర్ ఇమాన్యుల్ రాజ్యపరిత్యాగం చెయ్యలేదనీ, అంబర్గో రాకుమారుడు రాజ్యం అక్కర్లేదనటయూ ఇమాన్యుల్ రాజుచే ఫాసిస్టులకు సరిపడనివనీ, వారి దృష్టులన్నీ అతని సంబంధిస్తాలెటొవైపు వున్నవనీ వ్రాస్తున్నాడు.

సామోస్ దీవి గ్రీకువశం

ఇస్తాన్‌బుల్, సెప్టెంబరు 11:— సామోస్ అనే గ్రీకుదీవిపైనున్న ఇటాలియన్ అధికార్లు గ్రీకులకు పరిపాలన వప్పజెప్పినారని, అక్కడనుండే విమానాలన్నీ సైప్రెస్‌కు చేరినవని వార్తవచ్చింది.

జపానుపై సముద్రదాడికి మిత్రులకు గొప్ప అవకాశం

ఒక్క ఇటలీ యుద్ధనావను జర్మనులు ముంచివేశారు

లండను, సెప్టెంబరు 10:— ఇటలీనౌకాదళంలో అత్యధికభాగం మిత్రమండలి చేతికివచ్చినదని చెప్పవచ్చును. ఈ నౌకాదళముతోపాటు మిత్రమండలి తన త్రాయిజర్లను ఉపయోగించి యూరోపులో యుద్ధము జరుపును. మిగత బ్రిటిషు అమెరికను నౌకాదళమును యావత్తు జపానువారిపైకి పంపుటకు వీలుకలదు.

ఇటాలియనునౌకాదళం తప్పించుకొన్నవిధం

బ్రిటిషువారి దగ్గ మాల్టాదీవికి ఇటాలియనులగు 4 పెద్ద యుద్ధనావలు (బాటిల్ షిప్సు) 7 త్రాయిజరులు ఆరు డిస్ట్రాయర్లు శుక్రవారం సాయంత్రము వచ్చిచేరినవి. వీటిలో కొన్ని ఉత్తర ఇటలీలో జర్మనులచేతిలో నున్న స్పీజియారేవు నుండి తప్పించుకొని వచ్చినవి. ఇది తప్పించుకొనకుండ జర్మనులు వెయ్యికళ్లతో కనిపెట్టుకొనియున్నను వారికళ్లలో కారదుకొట్టి ఎట్లో బయటపడెను.

జర్మను విమానాలు, మాల్టాకు పోవు ఈ ఇటాలియను నౌకాదళముపైని మధ్యదారిలో 36 గంటలసేపు విడువకుండ బాంబులు కురిపించెను. ఇటాలియను యుద్ధనావలలోనున్న వారు తమ ప్రాణములనైనను త్యజించుటకు సిద్ధపడికొనగాని బాంబులనుండి తప్పించుకొను నిమిత్తం యుద్ధనావలను ఒడ్డుకువడపి జర్మనులవశముగావించుట కిచ్ఛగింపలేదు. జర్మను వైమానికులు వేసిన బాంబులఫలితంగా, ఒక పెద్ద ఇటాలియను యుద్ధనావ మునిగిపోయినది. దీని పేరు రోమా యైయుండును. ఉత్తర ఇటలీనుండి నావలనీ వచ్చుటచేత ఇటాలియను యుద్ధనావలు చాలాదూరము మిత్రవిమాన సహాయము లేకుండగనే ప్రయాణము చేయవలసి వచ్చెను. జర్మనువిమానదాడి జరిగినవి అప్పుడే అతర్వాత బ్రిటిషువిమానాలు, యుద్ధనావలు వచ్చి ఆదుకొనెను. జర్మను విమానాలతో యుద్ధము ఇటాలియను యుద్ధనావలకి అనిశ్చయసహాయముగా చాలా ప్రశంసనీయముగా కొనసాగించెను. జర్మను బాంబులు నెమునూద పడకుండ సముద్రములో అవి ఒత్తిళ్లిన రీతి గొప్పచాకచక్యమునకు నిదర్శనము. అవి విమాననిర్ధ్వంసక ఫిరంగులను అతిశీఘ్రగా ప్రయోగించెను. పెద్దయుద్ధనావ తప్ప ఇటాలియనులని, ఇంకేవియునుగలేదు. ఒక డిస్ట్రాయరుపై జర్మను వైమానికులు బాంబులు వేసిరిగాని అవి అన్నియు గురి తప్పెను. ఈ పోరాటము జరిగినది, కార్సికా సార్డీనియాలమధ్య నని మిత్రమండలి ప్రకటన విశదపరచుచున్నది. పెద్ద ఇటాలియను యుద్ధనావ జెనుకప్రక్కగా నీటిలో మునిగిపోయెను. కాని వానిలోనున్న నావికులలో చాలామంది, ఇతర ఇటాలియను యుద్ధనావలలోని వారు బయటికి తీసి రక్షించుకొనిరి. ఒక జర్మను విమానం విమానవిధ్వంసక ఫిరంగినుండి సుడుదెబ్బ తగిలి మంగళవారమే కిందపడుటను అందరు ప్రత్యక్షముగా తిలకించిరి.

మాల్టాకు వచ్చిన యుద్ధనావలలో కొన్ని స్పీజియానుండి వచ్చినవి కొన్ని టారంటోనుండి వచ్చినవి. వీలైతే మిత్రమండలి స్వాధీనమునందున్న రేవులకు పోవలెను, లేకున్న కనీసపక్షం తటస్థరాజ్యముల రేవులకు పోవలెను అని మధ్యప్రాచ్య మిత్రసేనాని చేసిన ఉత్తరువును ఇటాలియను నౌకాదళము పాలించినది.

మాల్టాచేరిన యుద్ధనావలు

మాల్టాకు చేరిన పెద్ద ఇటాలియను యుద్ధనావల పేరు విట్టోరియో వెంటో, ఆండ్రియా డోరియా కౌయోమిల్లియో; 6 అంగుళముల ముఖరంధ్రముగల ఫిరంగులమరియున్న ఇటాలియను త్రాయిజర్ల పేర్లు డ్యూగీ, డెర్లీ, అల్బుజ్జీ, గ్యూసెప్పె, గరిబాల్డి, సావోయిగూ, రెయిమండా, మాంటిక్యూ కొన్లీ, బ్యాగీకా డోర్నా. మిగిలిన 17 యుద్ధనావలను కాక మరికొన్ని యుద్ధనావలతోపాటు ఇటాలియనులు మాల్టా రేవులోనికి నడిపించినట్లు రాయిటరు ప్రత్యేక విలేఖరి ద్వారా పనూవారము తెలిసెను.

మాల్టాకే కాక ఇతర రేవులకు ఇటాలియను నౌకాదళం

బ్రిటిషు నౌకాశ్రయ మగు జిబ్రాల్టరులో కొంతి ఇటాలియను నౌకాదళము లంగరు వేసెను. మాల్టా జిబ్రాల్టరులలో నున్న ఇటాలియను యుద్ధనావలను లెక్క వేయుచో అది, ఇటలీకి గల మొత్తం నౌకాదళంలో అధికభాగ మని తేలగలదు. 7 పెద్దయుద్ధనావలు 3 విమాన వాహకనావలు 2 త్రాయిజర్లు 9 చిన్నత్రాయిజర్లు 25 డిస్ట్రాయర్లు జలాంతర్గాములు- ఇవి ఇటలీకి గల మొత్తం నౌకాదళము.

స్పెయినువారికి సంబంధించి బాలరిక్ దీవులకు ఒక ఇటాలియను త్రాయిజరును 6 డిస్ట్రాయర్లు, వచ్చెను. వాటిలోనున్న నావికులను, తటస్థ ధర్మము ననుసరించి స్పెయిను ప్రభుత్వాధికారులు నిర్బంధమునందుంచిరి. ఇటాలియను నావలు తటస్థదేశములకు చిక్కుపడినను, మిత్రదేశములకు ఒక మేలే. వాటిని జర్మనులుపయోగించుటకు వీలుండదు. మెజోర్కా మైనార్కాకు ఇటాలియనుయుద్ధనావ లేవియు పోలేదని జర్మనువార్తా సంఘము ఎరిగించుచున్నది. మెజోర్కాకు ఇటాలియను యుద్ధనావలు వచ్చియున్నవని మిత్రమండలి ప్రచురించిన వార్తలలో కలదు.

మధ్యధరాసముద్రమునం దున్న మిత్రనౌకాదళము

మధ్యధరాసముద్రములో అమెరికా సంయుక్తరాష్ట్రములకు ఎంత నౌకాదళ మున్నదో తెలియదు. బ్రిటిషువారికి 'కింగుజార్జి దిఫస్టు'లో పలోపీయను పెద్దయుద్ధనావలు రెండుకలవు. ఇవిఒక్కొక్కటి 36 వేలటన్నులవి. దాడ్లీ, నెల్సన్, జట్లండ్ వెటరన్, వేలియంటు, డార్‌కడైటు అను ఆరు అంగుళముల వెడల్పు ఫిరంగుల యుద్ధనావలును ఉన్నవి.

జపానుపై దెబ్బ తీయుటకు దివ్యమైన అవకాశము.

ఇటాలియనుల పెద్ద యుద్ధనావలు మిత్రమండలికి చిక్కినవి. టర్బెట్‌డ్, జర్మనులకు గల మరి రెండు త్రాయిజర్లు, ఈ మూడింటిని యూరోపు ఉత్తర సముద్రములో అరికట్టుటకు తగినంత త్రాయిజరుదళమును ఉంచి మిగత నౌకాదళమును యావత్తు బ్రిటిషువారు అమెరికనులు జపానువారిపై దండయాత్రలకుగాను పంపవచ్చును. జపాను నౌకాదళనాశనమే, జపాను నాశనమునకు సులభ మగు మార్గము.

దక్షిణ యూరోపుపై సాగించు యుద్ధములకుగాను మిత్రమండలి తన త్రాయిజరు యుద్ధనావలను ఉపయోగించిన చాలును.

ఉత్తర ఇటలీలో రోమెల్ అధ్యక్షం

రక్షణపర్వాట్లు చూస్తున్నారు

బెర్లిను, సెప్టెంబరు 11:— ఉత్తర ఇటలీలో రక్షణ ఏర్పాటన్నీ రోమెల్ అధ్యక్షతన జరుగుతున్నాయని జర్మనువార్తాసంఘం చెప్పింది. శత్రువు ఎప్పుడైతే ఎదుర్కొంటాడో అప్పుడు పెద్ద గాలివానలాగా జర్మను సేనలు ముసురుకుంటాయని రోమెల్‌తో ఉండి, ఆయనతో తిరిగి జర్మను రక్షణపంక్తులను చూచిన జర్మను విలేఖరులు చెబుతున్నారు రక్షణ పంక్తులు మొక్కపోవని గూడా చెప్పారు.

జర్మన్, ఇటాలియన్ సేనలకు సంఘర్షణ

కెయిరో, సెప్టెంబరు 11.— రాయిటర్సు ప్రత్యేకవిలేఖరి ఇల్లా వ్రాస్తున్నారు:—యుగోస్లేవియా రేవుపట్నమగు కొటాల్ చుట్టును ఇటాలియన్, జర్మన్ సేనలకు భీషణమగు సంఘర్షణ జరుగుచున్నది. ఇటాలియన్లతరఫున యుగోస్లావ్ దేశభక్తులు చేరిరి. మాంటెనిగ్రోపర్వతాలను చేరుకున్న ఇటాలియన్ సేనల నింకను జర్మన్లు నిరస్త్రము చేయలేకపోయిరి. సెర్బియాలో గనుక ప్రతిఘటన తలెత్తితే జర్మనులు తమ వశమందున్న 50 వేల శత్రువులను చిత్రవధ చేసెదమని బెదరించుచున్నారట.

సయూంలోని ఇటాలియన్లు

లండను, సెప్టెంబరు 11:— సయూంలోని ఇటాలియను ప్రజలను సయూంపోలీసు అరెస్టుచేసింది. బాంకాక్‌లోని ఇటలీరాయబారకార్యాలయాన్నీ, ఉద్యోగులనివాసాలలోనుకాపలాకాస్తున్నారు.

ఇటలీ దక్షిణంలో మిత్రసేనల పురోగమనము

ఉత్తర ఇటలీలో కొన్ని పట్నాలు జర్మనుల స్వాధీనం

సాలెర్నో అమెరికనుసేన లాక్రమించినవి

లండను, సెప్టెంబరు 11:— దక్షిణఇటలీలోను ఇటలీ మధ్యభాగంలోను మిత్రసేనలతో పోరుచున్న జర్మను సేనాని కెస్సెల్రింగుగారు. ఉత్తర ఇటలీలో జర్మనుసేనాని రామెలుగారు.

దక్షిణఇటలీ రెండుపాదములవలె చీలియున్నది. ఒకపాదము కాలాబ్రియా, ఇంకొకపాదము అప్పూలియా కలాబ్రియాను కొలది గంటలలోనే మార్తిగా తాత్కాలికముగా మార్కమించుకొనగలము అని మిత్రపైనిక ప్రముఖులు చెప్పుచున్నారు. అప్పూలియాలో టారంటో నౌకాశ్రయమును ఆక్రమించిన బ్రిటిషు సేనలు మూడు త్రోవల ముందుకు పోవుచున్నవి- తూర్పుగా బ్రిండిసీనంకకు, ఉత్తరంగా బారీ వంకకు, పడమరగా కలాబ్రియాలోని బ్రిటిషు సేనను కలసికొనుటకు.

కలాబ్రియా

కలాబ్రియాలో తూర్పు పడమరకోస్తాల రెండింటివెంబడి బ్రిటిషు సేన పురోగమించుచున్నది.

ఈ రెండు కోస్తాలబ్రిటిషు సేనలును కలసికొనిన తరు తిరోగమనమున కొటంక మేర్పడునను భయముతో జర్మనులు వీలైనంత త్వరగానే వెనకకు తగ్గుచున్నారు. తూర్పుకోస్తాలో అమటో నదినుండి పడమట కోస్తాలో మారినాడి బడలాటో వరకు బ్రిటిషుసేన ఆక్రమించుకొన్నట్లు చివరకు వచ్చిన వార్తలలోకెక్కలదు. జర్మనులు జెల్లిపోకుండా పట్టుదలతో నిలువబడి పోరుసాహసము కనబరచుటలేదు కాని వెడలిపోకముందు చేజిక్కినదంతయు వీలైనంతవరకు నాశనముచేయుటకు మాత్రము చాలాజాగ్రత్తతీసికొనుచున్నారు.

ఇటలీ మధ్యభాగమున సాలెర్నో అమెరికనువశం

ఇటలీ మధ్యభాగమున నేపిల్సునుండి ముందుకు నెట్టుకొనిపోవు అమెరికనుల కింతవరకు అపజయము తటస్థముకాలేదు. పైగా నేపిల్సుకు తూర్పున సాలెర్నో రేవు వారికి చిక్కినది. ఈప్రాంతమున తిరుగుడాడి గాలించిన జర్మనులను ఫిరంగులు బలికొనెను. అమెరికనుల ముందునడకకు నిరోధ మేర్పడలేదు. నేపిల్సులో వారు దిగగానే శత్రుసేనలు వారిని క్రమ్ముకొనెను. అప్పుడు మిత్రనౌకాదళము ఆదుకొని విజయము చేకూర్చెను. అచ్చట శత్రుసైనిక సంహారమొనరించి ధైర్యముగా అమెరికను బలములు ముందుకు సాగినవి.

నేపిల్సు ప్రాంతమున అమెరికనుల ఐదవ సైన్యముయొక్క బలప్రతాపముల ముందు జర్మనుల తిరుగుదాడులు విఫలమైన సంగతి మిత్రమండలిప్రకటన చాలా ముఖ్యముగా ఎరిగించుచున్నది.

ఉత్తర ఇటలీ జర్మను ఆక్రమణ

ఉత్తర ఇటలీలో జర్మనులు స్విజర్లాండు సరిహద్దు దగ్గరనున్న డోమో డోసల్లాను, మైలానునగరమును, పావియా, పయనెంజా పార్మో, పాగ్మోలెగ్గియో, క్రెమోనా, బ్రెస్కియా, బెర్గామో, స్పీజియాజినోవా, బొలొనా లెరొనా, క్రెసెనా పట్టణములను తమ అధీన మొనరించుకొని తమ సేనలను పంచినట్లు ఇటాలియను రేడియో ఎరుకపరచెను. ట్రియెస్టీలో గూడ జర్మనులు తమ పతాకను ప్రతిష్ఠించిరి. ఈ స్థలముల ఆక్రమణమువల్ల దక్షిణ ఇటలీనుండి ఇటలీ మధ్యభాగమునుండి ఉత్తరముగా మిత్రబలములు త్రోసికొనిరాకుండ తలుపు గడియ వేసిన ట్లగునని పెంటరు అభిప్రాయము.

జర్మనీనుండి ఇటలీకి ప్రవేశ మొసగు ద్వారమును బ్రెన్నరకనుమద్ద ఇటాలియనులు ధైర్యముగా పోరుచున్నారుగాని జర్మనుల కెక్కువబల ముండుటవల్ల వారి తుదకు లోబరచుకొనవచ్చును.

ఉత్తరాధ్రికోలో పోరి పలాయనము సాగించిన రామెలుసేనాని ఉత్తర ఇటలీలో జర్మనులకు సేనాధిపత్యము వహించియున్నాడు. ఉత్తరాధ్రికోయుద్ధ మైనతర్వాత అతని పేరు బయటకు వచ్చినది ఇప్పుడే.

మధ్యధరాకోస్తాలో జర్మను సేన

ఫ్రాన్సులో టూలాననుండి ఉత్తర ఇటలీలోని స్పీజియావరకు మధ్యధరాకోస్తాయావత్తు తమ సేనలతో నిండియున్నదనియు ఇటలీలో అన్నిచోట్లను ముఖ్యస్థావరములు తమ పిడికిలిలో ఉన్నవనియు జర్మను రేడియో గొప్ప చెప్పుకొనెను.

ఉత్తర ఇటలీలో ట్యూరినులో జర్మనులతో ఇటాలియనులు పోరాడిన విధము చిరస్మరణీయము. యుగోస్లేవియాలోని బెల్గ్రేడు పలె ట్యూరినునుగూడ నేలమట్ట మొనరించి గాని జర్మనులు ప్రవేశించుటకు వీలుపడలేదు మైలానులో 4 కంపెనీల జర్మను సేనను తుడిచివేసి 8. ఇటాలియను పౌరజనము 7 విమానాలను క్రిందకు పడగొట్టెను.

ఇటలీ మధ్యభాగంలో రోంనగరము సులభంగా జర్మనులకు పట్టుపడలేదనియు ఫిరంగిగుండ్లు పరంపరలను వారుపయోగించవలసి వచ్చెననియు ఇటాలియను సేనను కట్టడి చెదరగొట్టవలసి వచ్చెననియు ఇప్పుడు వచ్చినవార్తల మూలంగా తెలియుచున్నది.

ఇటలీతో యుద్ధ విరామపు ఒడంబడిక

షరతుల ప్రకటన

లండన్, సెప్టెంబరు 12:— సెప్టెంబరు 8-వ తేదీ ఇటలీతో మిత్రమండలి చేసికొన్న యుద్ధవిరామపు ఒడంబడికలో ఈక్రింది షరతులు కలవు:—

1. ఇటాలియను సేనలు వెంటనే యుద్ధము చాలించవలెను.
2. మిత్రమండలితో యుద్ధము సాగించుటకుపయోగపడునవేయీ జర్మనుల చేతిలో పడకుండ ఇటాలియనులు చర్య కైకొనవలెను.
3. తమకు ఖైదీలుగానున్న మిత్రసైనికులను మిత్రసర్వసేనానికి ఒప్పచెప్పవలెను; జర్మనీకి పంపరాదు.
4. ఇటాలియను నౌకాదళమును విమానదళమును మిత్రసర్వసేనానిచెప్పిన చోట్లకు కొనిపోయి చేర్చవలెను.
5. ఇటాలియను వర్తకనావలను కూడ మిత్రసర్వసేనాని కోరవచ్చును.
6. కార్సికాదీవిని ఇతర ఇటాలియను దీవులను ఇటలీదేశమును యుద్ధకార్యములకుగాను మిత్రమండలి తన యిచ్ఛవచ్చినట్లుపయోగించుకొనును.
7. ఇటాలియను నౌకాశ్రయములను విమానాశ్రయములను మిత్రబలములు వాడుకొనును.
8. ఇటలీ బయటనున్న ఇటాలియను సేనలు ఇటలీకి తిరిగి రావలెను.
9. యుద్ధవిరామపు ఒడంబడిక నమలు పరచుటకు ఇటలీ యావచ్ఛక్తి వినియోగించవలెను.
10. ఇటాలియను సేనను నిరాయుధ మొనరించుటకు మిత్రసర్వసేనాని కధికార ముండును.
11. మిత్రమండలి అనుమతించకముందు ఈ ఒడంబడికపత్రమును ఇటలీ బయటపెట్టకూడదు.

సాలమువాలో శత్రుసేన వెనుకంజ

లండను, సెప్టెంబరు 12:— నైరృతిపసిఫిక్ మిత్రకార్యాలయప్రకటన:—సాలమువానుండి శత్రుసేన వెనుకంజ వేసింది. అనేకమంది శత్రువులు హతులైరి. చాలా పరంజామానుకూడ వదలి జపాను సేనలు ఉపసంహరించుకొనుచున్నవి.

మిత్రనౌకాదళం ఆల్బేనియాపోడు

మార్గము మార్చుకొన్నది

స్టాకహోం, సెప్టెంబరు 11:— మిత్రమండలినౌకాదళమును, మిత్రసైనికులు గల నావలును ఆల్బేనియా మీద పోవుచున్నట్లు నిన్న సమాచారము తెలిసెను. కాని ఆ నావలిప్పుడు తమ మార్గమునుమార్చుకొని దక్షిణ ఇటలీలో బ్రెండిసీద్వ సేనను దింపుచున్న వని రాయిటరుప్రత్యేకవిలేఖరి ద్వారా యెరుగనైనది.

జపానుకు నైరృతిని భూకంపం

1,400 జన నష్టం

న్యూయార్కు, సెప్టెంబరు 11:— గతరాత్రి జపాను నైరృతిభాగాన పెద్ద భూకంపం వచ్చింది. టోబారెబ్బానికి చాలా నష్టం కలిగింది. 1,400 మంది చనిపోయారు లేదా గాయపడ్డారు అని టోక్యో రేడియో చెప్పింది.

ఆల్బేనియా స్వాతంత్ర్య ప్రకటన

బెర్లిన్, సెప్టెంబరు 11:— ఆల్బేనియా, మాంటెనిగ్రో దేశాలు స్వాతంత్ర్యాన్ని ప్రకటించినవని జర్మను రేడియో చెబుతోంది.

మద్రాసు ఒక యుద్ధ నావను కొంటున్నది.
మీరు యిప్పుగలిగినంత డబ్బే నిల్వగా పరిగణించవద్దు.
భారతదేశ నౌకాదళానికి మీ బాధ్యత యెంతవుందో ఆలోచించండి.
డిఫెన్సు బాండ్లు కొని ఇంకొక నౌకను సిద్ధం చేయండి.

R.
రేషనింగు
మీరు రూపములోనున్న మేలు.
పెండ్లిండ్లు, పండుగ పబ్బములందు
మీ ఖర్చులను
రేషనింగు తగ్గించును.

అరేబియన్ నైట్సు కథలు

[కీ॥ శే॥ బసవరాజు వేంకట అప్పారావు]

పూర్వము శశాసనవంశస్థుడైన రాజొకడుండెను. ఆతడు ఇండియా, చైనాదేశములను పరిపాలింపుచు, భుజబలసంపన్నుడైన పేర్గాంచి యుండెను. ఆతనికి పరాక్రమసంపన్నులగు యిరువురుపుత్రులు గలరు. వారిలో పెద్దవానికి షెహర్యారు అనియు, చిన్నవానికి షాజిమాను అనియు పేరు. తండ్రి పరలోకగతుడైన పిమ్మట జ్యేష్ఠపుత్రుడు రాజ్యభారమును వహించి, ప్రజలను కన్నతండ్రివలె పాలించుచు, ప్రజల ప్రేమగౌరవములకు పాత్రుడాయెను. ద్వితీయుడు తాతార దేశమునందలి సామర్కండు రాజ్యమున కధిపతి యయ్యెను. వీరిరువురును యిరువది వత్సరములకాలము న్యాయైకదృష్టితో తమ తమ దేశముల నేలుచుండిరి. అంతట, షెహర్యారునకు తన సోదరుని చూడవలెననెడి బుద్ధి కలిగి, తన మంత్రిని ఆతని దోడ్కొని రాబంపెను. మంత్రి కతిపయ దినములలో షాజిమాను రాజ్యమునుజేరి, అన్నగారి సందేశమును వినయపూర్వకముగ విన్నవించెను. చిరకాల వియోగముచే షాజిమాను తన అన్నను కన్నుల కఱవు తీర చూడవలెనని ఆత్రుతబడుచున్నవాడు గావున, అంగులకు అంగీకరించి, ప్రయాణమునకు వలయు సేర్పాటులను గావింప తన వారల కాజ్ఞాపించెను. పిమ్మట తాను వచ్చువరకు రాజ్యమును తన మంత్రి కప్పగించి, ఒకనాటిరాత్రి సపరివారముగా బయలుదేరి, మరునాటి ఉదయమున ప్రయాణము సాగింపవలెననెడి యుద్దేశముతో ఊరిబయట విశ్రమించెను. ఒకరాత్రివేళ తానే దియోనురచిపోయినట్లు మనసునకు స్ఫురింపగా, తక్షణమే యెవరికి దెలియకుండగనే తన అంతఃపురమున కేగెను. అంతే నచ్చట తన కేళీగృహమున తన రాణియొక బానిసవానితో క్రీడించుచున్నట్లు గాంచి, కొంతసేపు తన కన్నులను నమ్మజాలక, కొంతవడిఆశ్చర్యనిమగ్నుడై, పిమ్మట తెలివిదెచ్చుకొని, "నేనింకను నగరమును దాటిపోక పూర్వమే యిది యిట్టి దుర్వృత్తి నవలంబించినప్పుడు, నేను వెడలిపోయిన పిమ్మట దీనివర్తన యెంత లజ్జాకరముగ నుండునో" అని తనలో దానను కొని, గుండెరాయి చేసుకొని, తన కరవాలముతో వారి దురదృష్టవంతుల ప్రాణములను హరించి, మరల రహస్యముగా తన శిబిరమునకు వచ్చి చేరెను. ఈవిషయము వాతఁ డెవ్వరికిని దెలుపలేదు. పిమ్మట సత్వరముగా బయలుదేరుఁ డని తన పరివారమునకు తుర్తరవొసంగి, కొలది దినములలో తన జ్యేష్ఠ సోదరుని రాజ్యమునకు వచ్చి చేరెను. షహర్యారు తనప్రియసోదరుని వీక్షింపఁగన్నులుకాయలు కాచియున్నందున, ఆతని రాకకు ఆనందనిమగ్నమానసుఁడై, పట్టణమంతయు సకలరింపించి సంతోషవాద్యధ్వనులతో నెదురేగి, సగౌరవముగా తోడ్కొనివచ్చెను. గృహమున షాజిమానునకు ముదము గూర్చు సకల విధముల ప్రయత్నించెను. కాని షాజిమానుఁడు పూర్వమువలె లేడు. సంతోషమాతని వీడిపోయినది; సర్వకాల సర్వావస్థలయందు తనభార్యయుశ్చరితమే ఆతని మానసమును వేధించుచుండెను. ఆతని శరీరము క్రమముగా కృశించుచుండెను. తమ్ముని యందింతటి విపరీతపు మార్పునుగాంచి, స్వీయరాజ్యమును, ఇష్టజనులను వీడి వచ్చుటచేనాతఁడు బెంగగొనియుండవచ్చునని తలఁచి, షెహర్యారేమియు ప్రశ్నింపకమున్నపుండెను. కాని క్రమముగా షాజిమాను స్థితి భయావహ మగుచుండుటచే, షెహర్యారికి నూరకుండజాలక, తమ్ముని జేరి అంగులకు గారణమేమని అడిగెను. తానొక మనోవ్యాధిచే పీడితుఁడ నగుచుంటినని చెప్పి తప్పించుకొన జూచెనేగాని షాజిమాను నిజకారణమును వెల్లడింపఁడాయె. మృగయావినోదమువల నతన తమ్ముని శరీరము చక్కబడునని తలఁచి, షెహర్యారు వేటకుబోవ నిశ్చయించెను. కాని షాజిమాను పీఠికుమ్మలో కాలిడ నొల్లకుండుటచే షెహర్యారొంటరిగనే సమీపారణ్యమునకు వెడలిపోయెను. అప్పుడు షాజిమాను నొంటరిగ నొకగదియందు నిద్రలేక, దీర్ఘాలోచనము చేయుచు మూర్ఛుండియుండెను. ఈగది కొక గవాక్షము కలదు. అంగుండి రాజధానములోని ఉద్యానవనము చూపఱుకు గన్పట్టుచుండు నొనర్చుచుండును. ఈతడి నైఘంటికే తనదృష్టినిబఱపి యుండెను. అంతి నొంతసేపట కితోటవైపునకు అంతఃపుర ద్వారమును తెఱచుకొని అసమానలావణ్యవతు లిరువదిమంది, ఆంతమంది బానిసలతో నచ్చటి సరోవరసమీపమునకు వచ్చి కేళీవిలాసములతో కాలము గడపజొచ్చిరి. వారిలో అప్రతిమానసౌందర్యవతి యగు తన అన్న భార్యకూడ నుండుటఁగాంచి "నా అన్నకంటె నేనే యొక్కఁడ దృష్టవంతుఁడ" నని సంతుష్టి కెందెను. అనిమిషునుండియు నతఁడు యెప్పటివలె ఆహారపానీయములను గొనుచు, సంతోషముగా కాలము గడుపుచు, అచిరకాలమునకే సంపూర్ణారోగ్యమునందగలిగెను. తరువాత షెహర్యారు చేటలైన పిమ్మట తన నగరమునకు దిరిగి వచ్చి, తనసోదరుఁడు సంతోషవదనముతో నుఁట కౌశ్చర్యమంది ఆతనితో నిట్లనియె: "తమ్ముడా! ఇదివరకు నీవు రక్తహీనవదనుఁడ వై రోగకృశీకుడవగుటలె గన్పట్టితివి. ఇప్పుడు పరిపూర్ణారోగ్యము జెంది నా కెతయు ఆనందము గూర్చుచుంటివి. ఇంతత్వరలో నింటికేగుదాము గాననగుటకు గారణమును విన సమాహాల మగుచున్నది" "నా వ్యాధికి గల కారణమును తెలిపెదను. కాని నా ప్ర

[రెండవ పేజీ చూడుఁడు]

[అరేబియన్ నైట్సుకథలను నివి తమ గుణగణములచేత విశ్వప్రఖ్యాతి నార్జించుకున్నవి వీటిని తెనుగులకు చక్కగా నందిచ్చు పూనికను కైలాస వాసులు శ్రీదేశోద్ధారకులు శ్రీ బసవరాజు అప్పారాయ కవీంద్రునిచే పరివర్తనము చేయించిరి. అప్పారావుగారి కవితాప్రతిభయు, నైదుప్యమును క్రొత్తగా లెక్కించుకోవలసినది కానేకాదు. మరీ పల్చనా కాని యుదాత్తధోరణిని అప్పారావుగారు తెనిగించియున్నారు. సార్వ ఉగీనమైన సాహిత్యమును తెనుగుసోదరుల కందిచ్చుటలో నైన యాలస్యమును మన్నింపవేడుచున్నాము- సంపాదకులు]

అత్మగౌరవం

డాక్టరు రాఘవేంద్రరావుగారు, నిరుపమాన మగు దేశభక్తి ప్రకటించుచుండుట చేతను, యుద్ధమునకు ప్రత్యక్షముగా సంబంధించి యున్నట్టియు, సైనిక సమీకరణకు సంబంధించిన భాగము తప్ప తక్కిన దేశరక్షణభాధ్యత నంతటిని సంపూర్ణముగా భారతీయులకు సంక్రమింపజేయ వలె నని చెప్పుచుచేతను సర్ స్టాఫర్డ్ క్రిప్సుగారికి కోపముగూడ వచ్చినట్లు కనబడుచున్నది. డా. రాఘవేంద్రరావుగారి వైఖరికి సర్ స్టాఫర్డ్ క్రిప్సుగారును ఇండియాప్రభుత్వ దేశరక్షణ శాఖసభ్యుడును నిశ్చేష్టులై యుండు నిమిషము లాలోకరిముఖము లాలోకరు చూచుకొనుచు కూర్చుండిరి ఆఖరుకు తాను నురియొకరితో మాట్లాడవలె ననియు, డా. రాఘవేంద్రరావుగారు వెళ్లిపోవచ్చునని యు సర్ స్టాఫర్డ్ క్రిప్సుగారు చెప్పిరి. వెంటనే డా. రాఘవేంద్రరావుగారు లేచి, తనంతట తాను క్రిప్సుగారితో మాట్లాడుటకు రా లేదని చెప్పెను. సర్ స్టాఫర్డుగారు మాట్లాడకూరుండిరి.

—భో. పట్టాభిసీతారామయ్య.

తిరుపతి జైనక్షేత్రమా?

నదులు - గాథలు ★ శ్రీ దిగవల్లి వేంకటశివరావు

హిందూదేశచరిత్రలో జైనబౌద్ధమతాలు వైదికమతాన్ని తోసిరా జరడము, జైనబౌద్ధమతాలను మళ్లీ వైదికమతం ఆణగద్రొక్కడము, వైదికమతంలోనే శైవవైష్ణవాలు ఒకదానితో ఒకటి పోరాడడమూ, ఇంకా శాఖోపశాఖలు బయలుదేరడము కనపడుతూనే వున్నదికదా! ఈ మార్పులనుబట్టి జైన ఆలయాలు, బౌద్ధఆరామాలు, విష్ణు శివక్షేత్రాలుగా మారడంకూడా జరిగింది. దాక్షారామంగర్భగుడిలో బౌద్ధస్తూపంయొక్క గుర్తులు స్పష్టంగా కనబడుతున్నాయంటారు. భీమేశ్వరుడు జైనదేవుడిలాగ పైకి పెరిగిపోతూ వుంటే నెత్తిమీద నీల కొట్టారనేగాథ ఒకటి వుంది. అందువల్ల బౌద్ధజైన ఆలయం భీమేశ్వరాలయంగా మారినట్లు తోస్తుంది. అలాగే, అమరావతికూడా బౌద్ధజైనక్షేత్రమై యుండి తరవాత శివక్షేత్రంగా మారింది. పంచారామాలన్నీ ఇలాగ మారినవే నంటారు- పరిశోధకులు. ఆరామం అనేది బౌద్ధుల ఆరామమై యుండడంలో ఆశ్చర్యం లేదు. ఈవిషయం బాగా చర్చించతగినది. మన పురాణాలలో జైనబౌద్ధశైవవైష్ణవగాథలు విడదీయలేనంతగా కలిసిపోయినాయి జైనుల తీర్థంకరులలో ఋషభుడు ఆదితీర్థంకరుడు. భాగవతంలో విష్ణ్వంశలో జన్మించిన ఋషభచక్రవర్తిగాథ ఒకటి యున్నది. భాగవతంలో పేర్కొనబడిన పాషండమతం జైనమో బౌద్ధమో అయి వుంటుం దనడానికి సందేహంలేదు. జైనఋషభునికిని భాగవతఋషభునికిని సంబంధమున్నట్లు తోస్తుంది. జైనులకు కేవలజ్ఞానులందరూ పూజ్యులే. శైవవీరవైష్ణవులలాగ వారు విష్ణువును అల్పంగా చూడరు. వైష్ణవులు, జైనులు, ఋషభునియందు విష్ణువు అంశను తీర్థంకరలక్షణములను గమనించియుంటారు. వైష్ణవులు పేర్కొనే ఏకవింశతి అవతారాలలో ఋషభునిది ఒకటి. ఈ యూహాకు తిరుపతి క్షేత్రంయొక్క స్థలపురాణము, ఆచారాలు ఉపబలంగా వున్నాయి.

తిరుపతి వేంకటాచలానికి కృతయుగంలో ఋషభాచలం అని పేరుండే దని శ్రీనివాసకల్యాణంలో చెప్పబడియున్నది. ఋషభనారాయణుని ఆరాధించినట్లు జైనవైష్ణవ కథాంశములలో భేదాలు కనపడుతూవున్నా వేంకటాచలంకింద బలరామక్షేత్రం వుండడము, అందులో బలరామకృష్ణులు వుండడము, పద్మావతీదేవి వుండడము, కొండపైన క్షేత్రపాలకుడైన శ్రీఋషభనారాహాస్వామి యుండడము, అందులో శ్రీనివాసస్వామి తరవాత వాసము చేయడము, క్రమేణా వృషభాచలము అంజనాద్రి మొదలైనవి కావడము, చేతికన్నీ ముక్కులు చెల్లించే భక్తులు, కాషాయాంబరములు ధరించి కొండ నెక్కడము, కేశఖండనము చేసుకోవడము, కొండపైన తీర్థప్రసాదములు జాతిభేదములు లేకుండా అందరూ ఆరగిస్తూవుండడమూ మహంతులు ధర్మకర్తలుగా వుండడము, వారి సమాధిని పొందడము, జైనతీర్థక్షేత్రసంప్రదాయమును తెల్పుతూ వైష్ణవదైవ సంబంధములనుకూడా తెల్పుతున్నవి.

జైష్ణవదైవముయొక్క ఏకవింశత్యవతారపురుషులలో ఒకడైన కపిలమహామునియొక్క తీర్థముకూడా అక్కడనే కొండకింద వున్నది. వృషభాసురుని జంపి త్రిమన్నారాయణుడు అక్కడ జలశాయన్నిపురాణకర్తలవల్ల ఆర్థులను జైన వైష్ణవకలహాలలో జైష్ణవక్షేత్రంగా మారిన దని ఊహించవచ్చును.

నిజానికి జైనులకూ శైవులకూ మూలసిద్ధాంతాలలో భేదం లేదు. అహింసనే పరమధర్మంగా గ్రహించి వేదప్రమాణాలను నిరసించినందున జైనము పాషండమత మనిపించుకున్నది. కాని జైనులు ద్వైతాద్వైతులలాగ త్రిమూర్తులనూ పూజిస్తారు. వైష్ణవ వైరంవల్ల శైవము జైనమును తొన్నిరసించినది.

శ్రీనివాసమూర్తి శివనారాయణవిష్ణులలిగివున్నాడని భక్తులలోకోక్తి. తిరుపతిలో శైవసంబంధమైన అర్చనలు కొన్ని జరుగుతున్నాయని అందరికీ తెలుసును. శైవులకును ఋషభుడున్నాడు. ఈవృషభునికి గణపతిస్థానం విధించబడింది. ఇతనిని గురువుగా గైకొన్నవారు వీరశైవులు. వీరశైవులు శైవులలాగ శివనారాయణుల సామ్యాన్ని అభేదాన్ని అంగీకరించరు; సహించరు. వీరశైవులు వేంకటాద్రికి యాత్రకు పోవడం ఇరువల్లనే. ఇప్పుడు యీ వేంకటాచలం కేవలం వైష్ణవక్షేత్రంగా వుండి వైష్ణవుల వల్ల భూవైకుంఠంగా పరిగణింపబడుతూవుంది. ఈ విషయాన్ని సరించి శ్రీ కుసుమనూరి నరసింగరావుగారు ప్రజోత్పత్తి సం॥ వైశాఖమాస భారతిలో కన్నడిగులు తెలుగులు అనే వ్యాసంలో వ్రాశారు.

★ పీష్వా అమృతరావు

1823-1826 మధ్య హిందూదేశంలో సంచారంచేసిన బిషప్ హెబ్రుగారు తమ జర్నల్ లో ఒకటవ సంపుటంలో 374-375 పుటలలో ఇలాగ వ్రాశారు:

"అమృతరావు తన జీవితంలో కొద్ది కాలంమాత్రం మహారాష్ట్ర రాజ్యములకు నాయకుడైన పీష్వాగా వుండినాడు. అటు తరువాత ఇంగ్లీషువారివల్ల పింఛను పొందుతున్నాడు. ఆయనకు చాలా పెద్ద ఆస్తి వున్నది. కాశీలో దానధర్మాలు చేసేటందుకు పేరుపొందినవారిలో ఇతడు ముఖ్యుడని చెప్పవచ్చును. ఆయన నామనక్షత్రమువాడు అనగా ఆయన తన కులదైవమును పూజించేరోజున ప్రతిసంవత్సరమూ ఆతడు కాశీలోని బ్రాహ్మణులందరికి ఒక్కొక్కరికి ఒక శేరుబియ్యము, ఒక రూపాయచొప్పున దక్షిణ, యిస్తూ వుంటాడు. ఆనాడు సూర్యోదయము మొదలు సూర్యాస్తమయసమయమువరకూ యాచించిన కంటి గ్రుడ్డివా ళ్లందరికీకూడా ధర్మం చేస్తాడు.

ఆయనకు కాశీనగరానికి కొంచెముదూరములో నాలుగుద్వారములుగల ఒకతోట వున్నది. ఆయాడు ద్వారాలు మూడు తెరగకుల యాచకులలోపం తెరిచివుంచేవారు. నాలుగవద్వారం పీష్వాయున్నూ, ఆయన నాకర్షుడూ వచ్చిపోవడానికి తెరిచివుంచేవారు. ఆయనవల్ల ధర్మం పుచ్చుకున్నవాళ్లందరూ మళ్లీ వచ్చి యాచించకుండా చేయడానికని అక్కడికి వచ్చినవారందరూ ఆదివసమా ఆతోటలోనే వుండాలని నిర్బంధించేవారు. అయితే తోటలో మంచినీళ్లు, తాగడానికి మంచితీర్థము, అర్చించడానికి దేవుళ్లూ వున్నందువల్లను, సాయంకాలందాకా హిందువులు మళ్లీమళ్లీ రేపూ తినరు గనకనూ సులభంగా పొద్దుపోయేది అనుకుంటాలో అతడు ఇలాగ ఖర్చుపెట్టిన సొమ్ము గూడ్ భావేలైనా వుండేదని అంటారు. ప్రతిసాలున అతడింతకు రెండు మూడు లక్షల సొమ్ము దానధర్మాలకింద ఖర్చుపెడుతూవుంటా డని విన్నాను. నేను కాశీడిగ్రీకాలేజీలో బసచేసిన రెండవనాటిరాత్రి అనగా 6-9-1824 వ తేదీన ఈయన స్వర్గస్థుడైనాడు.

ఈ అమృతరావు చాలా మంచివాడనీ, దయార్ద్రహృదయుడనీన్నీ తా నెరిగి సంతతరకూ మంచి సనాతనధర్మపరుడ నీన్నీ కేవలమూ కీర్తికోసం గాక ధర్మచింతవల్లనే ఇలాగ దానధర్మాలు చేస్తా డనీన్నీ తూర్పు ఇండియా కంపెనీవారి కొలువులో పనిచేసి ఫిరంగి పుచ్చుకుని 56 సంవత్సరాలవుతుంది యీ దేశంలోనే కాపురంవుంటూ, సీక్రోల్ లో నా కాతిథ్యం యిచ్చిన బ్రూస్కోర్ గారు నాకు చెప్పినాడు అని హెబరుగారు వ్రాశారు.

1830.31 లో కాశీయాత్రకు వెళ్లిన ఏనుగు వీరాస్వామయ్యగారు తమ కాశీయాత్రా చరిత్రలో ఈ అమృతరావుగారి పుణ్యక్షేత్రంలో ప్రతిరోజున 1500 మందికి అన్నం పెడతా డనీన్నీ సాలుకు ఇరవై ముప్పైవేల రూపాయలు వచ్చే జాగీరులను గయాశీలకు ఇచ్చాడనీన్నీ గత సంవత్సరంలో గయలో విష్ణుపాదముచుట్టూ కట్టబడిన తొట్టిని నిండేటట్టు 160000 రూపాయలు పోసి గయావాసులకు పంచిపెట్టినా డనీన్నీ అప్పటికీ ప్రజలు చెప్పుకుంటూవున్న ఈయన ధర్మాలన్నింటిని వర్ణించారు.

గృహవైద్యం

ఆయుర్వేద వైద్యుడు

చిన్నబిడ్డ గుణము

చిన్నబిడ్డ గుణ మనేది ప్రత్యేక వ్యాధి కాదు. వ్యాధులో గుణముగ గాని లేక ఉపద్రవముగ గాని సంభవించును. ఫిట్సిబిల్లలకు యెక్కువగ వచ్చును. వయస్సు వచ్చినవారిలో అరుగు. పన్నెండు సంవత్సరముల తరువాత రాదు.

పొంగు పన్ని పాత జ్వరము యింకను యుతర తీవ్ర వ్యాధులు సంభవించునపుడు ప్రథమమున వచ్చును. మెదకు వ్యాధులలో వచ్చును.

కాని సామాన్యముగ బలహీనముగ నుండు పిల్లలకు, అతిసారమువల్ల బాధపడు పిల్లలకు వచ్చును. క్రిము లున్నను వచ్చును.

ఇది తెరలుగ వచ్చును. మొదటబిడ్డ పోరమూపు మూచును. తిలజెనకకు వంచుకొనును. చేతులు కాళ్లు నిగడతన్ని పట్టును. ముఖము పాండువర్ణముగ. మారును. వెడిమలు నీలవర్ణముగనుండును. అంకెళ్లు బిగియుటగూడ కలుగును. చేతివ్రేళ్లు అరచేతిలోకి ముడుచుకొనిపోయి బిగపట్టివుండును. కాలివ్రేళ్లు అరేమాయిరి అరి కాళ్ల వైపు పొడుచుకొని యుండును.

తరుపరి కాళ్లుచేతులు లాగుట, బిడ్డమెలికలు తిరుగుట సంభవించును. ఈ గుణములలో కొన్ని లోపించ వచ్చును. ఒకపుడు నీలికగ వచ్చి తగ్గిపోవును, ఒకపుడు కళ్లు నీలవేసి చూచుటగాని, ఛాతీ బిగపట్టినట్లుండగాని తగ్గిపోవును. తెర సాధారణముగ కొన్ని నిమిషములుండును. తిరిగి వచ్చుచుండును. ఈగుణము వచ్చినపుడు ఛాతీ బిగపట్టినపుడు ఊపిరి ఆడదు. ఒకపుడు ఊపిరి ఆగిపోవును.

గుణమును గుర్తించుట సులభమే. కాని అసలుకారణమునుగూడ నిరూపణచేయవలెను.

తెరవచ్చినపుడు చికిత్సచేయవలెను. తిరిగి రాకుండ కాపాడవలెను. బిడ్డను కంఠము వరకు వేడినీటిలో కూర్చుండబెట్టవలెను. విరేచనము కానియడలగాని, జీర్ణముకాని పదార్థము అంత్రములలో నిలిచినట్లు గాని తెలిసినయెడల విరేచనౌషధము నిచ్చుటగాని వస్తిక్రియచేయుటగాని అవుసరము. వస్తికర్మచేయుటకు పరికరములు లేనియెడల ఎటికినవ్రేలు లావున, అర అంగుళము పొడవున సుండ్రముగ చేసి మునుపుచేసిన సబ్బుముక్కను అవసరముండువరకు వినియోగించవలెను. విరేచనమునకు, తెరవచ్చినపుడు నీరుల్లిపాయలు మిలి బిడ్డముక్కులలో వూదుట వాడుకలో వున్నది. జల్లేడు ఆకుపచ్చ ఒకటి రెండు రెట్లు ముక్కులలో వేయుచున్నను. కాని బహుజాగ్రతగ వేయవలెను.

తెర తగ్గిపోయినతరువాత తిరిగి రాకుండుటకుగాను సదాపాకరసము 15 యెక్కలు ½ గ్రె. గోరోజనము లోపలికి యివ్వవలెను. 2, 3 సం॥ బిడ్డకు 10 బొట్లు రసము, 1 గ్రెను గోరోజనము యివ్వవలెను. వయస్సు ముదిరిన మోతాదు హెచ్చించవలెను. గంట కొకపరియాయము కొప్పున గాని తీవ్రతను బట్టి త్వరగ గాని యివ్వవచ్చును.

తెరలు ఆగిన తరువాత అసలు వ్యాధికి చికిత్సచేయవలెను.

ప్రసిద్ధమైన హీరా టానిక్

వ్యర్థమైపోవు మీ ప్రాయమున్ను బ మున్ను పెరుగుటకు ఈ ఔషధం అమూల్యమైనమూలికలచే శాస్త్రోక్తముగ తయారుచేయబడినది

దీని సేవనచేత అతి శీఘ్రముగ నరముల దౌర్బల్యము గుణమగును. అట్లు ఒక్కవారములోగ అభివృద్ధి తెలియ యుండిన యెడల ఔషధమును వాపస్ చేసి పూర్తి డబ్బు తీసికొనగలదు.

మూత్రములో చక్కెర యుండుట, పురుషత్వము లేక యుండుట, వీర్యహీనత, స్వప్నస్కలనము మరియు అనేకవిధములైన మూత్రరోగమునకు సంబంధమైన రోగములు, ఆయాసము, ఆకలి లేక యుండుట, కడుపునొప్పి, మలబంధమున, ఇన్ ఫ్లుయెంజా, మరియు ఋతుసంబంధమైన లక్షణ, ఇదియూ గాక మూత్రము సరిగా పోకయుండుట, గుట్టుదోషము, నరాలైన కాలములలో గాక యుండుట, నడుమునొప్పి, బహిష్టు హెచ్చుతక్కువలు, మరియు ఇతర గట్టు సంధబంధమైన కాయిలా, ప్రసవకాలములలో తొందరలు, వీటికి ఈ ఔషధముతో పూర్తి గుణము కనపించును.

మలేరియా జ్వరము, న్యుమోనియా, టైఫాయిడ్ మరియు మేహజాడ్యములలో వచ్చు నరముల బలహీనమునకు ఇది ఉత్తమమైన ఔషధము.

ఏమియు రోగము లేక యుండెడి వారలకు సహితము ఈ ఔషధము ఒక్కొక్క వెల పడిదిని నీరించినచో బిడ్డయు వృద్ధిజెందును.

40 మాత్రలు "హీరాటానిక్" సీసా 1-కి రు. 3 4.0

పోస్టుఖర్చు రు. 0-10-0 (రూపాయి డబ్బు ఒకేసారి ఆర్డరుచేసినచో పోస్టేజీ లేదు.)

గంభీర్ కెమికల్ & ఫార్మాస్యూటికల్ వర్క్స్,

బెంగళూరు సిటి.

ఉపమాలు

శ్రద్ధవహించాలిసిన అంశం

ఆంధ్రులు తమ చరిత్రవివయమై శ్రద్ధవహించవలసిన అంశం ఇంకొకటి ఉన్నది. మనదేశంలో ప్రాచ్యవిజ్ఞాన పరిశోధనలను ప్రోత్సహించి పెంపొందించడం ఆశయంగల AllIndia Oriental Conference అనే పండితపరిషత్తు ఒకటి ఉన్నది. దీని సమావేశాలకు అన్నిప్రాంతాల పండితులు వస్తారు. గత పదిపండ్రెండు సంవత్సరాలలోను చూస్తే దీని సమావేశాలకు పోయిన ఆంధ్రపండితుల సంఖ్య 4, 5 కంటె లేదు. కొన్ని సమావేశములకు ఒక్కరే పోవడంకూడా తటస్థమయింది. అధికసంఖ్యాకులగ మనవారు ఈసమావేశములకు పోయి తమ పాండిత్యాన్ని వ్యక్తపరచి ఈఅఖిలభారతసంస్థలో మనజాతికి ఒక గౌరవనీయమైన స్థానమును సంపాదింపవలసియున్నది.

—మారేమండ రామారావు.

* * *

మాటలతో పనిలేదు

అర్థంలేని మాటలతో భారతీయసానుభూతి లభించదు. చర్చిలుగారి ప్రాగల్భ్యంగాని, ఎమెరీగారి రోకటిపాటలుగాని ఏమీ సాధించలేవు. బ్రిటన్ ఇండియాలమైత్రి మనవలె నంటే, నెపోలియన్ చెప్పినట్లు, "మాటలతో పనిలేదు-క్రియచేసి చూపండి"

—కె. ఎం. మున్షీ.

* * *

చైనా ఘోష

మేము భరించినకష్టం శత్రుదాడి ఒక్కటే కాదు. మా మిత్రులు మా శత్రువులకు సహకారం చేస్తుంటే మేం నిర్ఘాంతపడ్డాం; బాధపడ్డాం. జపాను ఏపదార్థాలవల్ల పుష్టిపొంది ఆ బలాన్ని మా ప్రాణాలూ, కొంపలూ ధ్వంసం చెయ్యటానికి ఉపయోగిస్తున్నదో, అవే పదార్థాలు విరామం లేకుండా నౌకలలో మా మిత్రులైన అమెరికనులు జపానుకు పంపుతుంటే మా కర్థం కాలేదు.

—మాడం చంగ్ కై షేక్.

* * *

రామభజనలు

ఆంధ్రదేశమునందు ద్రవిడదేశమునందు లేనియొకవిశేషము గనుపించుచున్నది. శ్రీరామభక్తి దేశమునందు మూలమూలలను వ్యాపించియున్నది. శ్రీరామభజనలు, రామమందిరములు గ్రామములకు జీవకళలుగ నున్నవి. ప్రజలు కులవిచ్ఛేదకము బ్రాహ్మణ బ్రాహ్మణేతరులు కలిసి దీపారాధనము జేసి రామభజనను జేయుచు గ్రామసంకీర్తనమును జేయుట పరిపాటిగ నున్నది. ముఖ్యముగ గ్రామోపద్రవసమయములందు బ్రజలు రామభక్తి పరవశులై భజనలను జేయునపుడు చూచిన వారల కాంధ్రదేశమునందు శ్రీరామభక్తి వ్యాప్తిని గాంచినవిధము విశదము గాగలదు.

కా. నాగేశ్వరరావు.

కొత్త ప్రచురణలు

అభ్యుదయ గీతాలు

[శ్రీమతి పట్టికొండ విశాలాక్షిగారు, ఖర, పదగీతాలు]

మధూదయము
అభ్యుదయకవి
అరుణోదయము

[శ్రీ పట్టికొండ రంగయ్యగారు, ఖరీదు, చివరిది రూపాయి, పై రెండూ చెరో అర్ధరూపాయా. పైనాలుగు పుస్తకాలూ తెనాలిలోని వెంకట్రామ అండ్ కోకు రాస్తే దొరుకుతవి.]

ప్రతికళకూ రసం, ఆనందం పరమావధులు. సాహిత్యం పరమప్రయోజనం రససిద్ధికాని, మరేయితరమూకాదు. ప్రయోజనాన్ని ఉద్దేశించి నేడుమాత్రమే కావ్యాలు వ్రాయడంలేదు. వెనకా రాశారు. ముందురాస్తాము. నేడు మనం కొత్తగా జాగృతిలోపడి పేలం చెత్రిగా ప్రచారం చేస్తున్నాము. అంతే.

రసస్ఫుటమైన రచయిత కొత్తవనం తెత్తే మజామజాగావుండి అది ఫాషన్ అవుతుంది అంతేగాని, వొకరు తయారుచేసిన ఫాషన్లను శ్రద్ధగా అనుకరిస్తే-రససిద్ధి కలుగుతుందనుకోడంకల్లవూహ. రంగకవిగారు 'నవీనాంధ్రసాహిత్య'ములో వొచ్చిన అన్నిఫాషన్లకూ తమ రచనల లొంగనిచ్చారు. అంతే. కృష్ణశాస్త్రి, దీక్షితులు, విశ్వనాథ, నవశంకరశాస్త్రి ప్రభృతుల అన్నిరచనా ధోరణులనూ తాయా అవలంబించారుగాని, ఆతిధోరణుల్లో పైవారు ఏలంతస్తులో ఉన్నారో, ఆదర్శఫలకైనా తాయా, తమ కవితావధి వగలిగోట్టు మాచుకో లేకపోయారు ఆతొలి పంక్తిలోని రచయితల యెడల అత్యధికగౌరవంగూడా దీనికి హేతువు కావొచ్చు. ఏవైనా రంగయ్యగారి కవితలు యింకు ప్రజలనగాని అటు రచయితలనుగాని ఉద్రేకితులు చేయడిగా యింకా తయారు కాలేదన్నది నిస్సందేహం.

శ్రీమతి విశాలాక్షిగారి కవితకు యింకా పక్వప్రాయమల్లే వుంది. ఆనాటి మొల్లదగ్గర నుంచీ యీనాటిదాకా మనలో కవయిత్రులు చాలాతక్కువ. శ్రీమతి విశాలాక్షిగారి గాథమైన సాధనచేసి పేరు తెస్తారని తెనుగులు సంతోషించదగ్గ కవయిత్రి కావాలని ఆశిస్తున్నాము.

జే రుక్మిణీనాథ్

* * *

గ్రంథస్వీకారం

వైనాలో నూతనతేజోద్యమం.

[రచన: జనరలిస్మో నిగూంగ్ కై షేక్ ఖరీదు నాలుగణాలు పలుచోటగు, సంస్కృతి గ్రంథమాలి, వరంగల్ బిల్డింగ్స్, పేరంబూరుపోస్టు, మద్రాసుకు రాయాలి.]



ఆంధ్రుల ఆర్థిక జీవనం

వ్యవసాయం

శ్రీ బి. ఎల్. ఎన్. శాస్త్రి

మనరాష్ట్రంలో నిజమైన ఆర్థికకృషి చేసేవారు 100 కి 40 మంది. ఇందులో 26 గురు వ్యవసాయంమీద ఆధారపడి ఉన్నారు. మనముఖ్యవృత్తి వ్యవసాయం. మన ఆర్థికజీవనంలో లోపాలు ఉన్నవి అంటే, మనముఖ్యవృత్తి అయిన వ్యవసాయంలో కష్టనష్టాలు ఉన్నవి అన్నమాట. మనవ్యవసాయపద్ధతులకు తెలితేర రాష్ట్రాలలోని పద్ధతులకు ఏమీ భేదం లేకపోయినప్పటికీ, మన వ్యవసాయమునకు ఒక పెద్దలోపం ఉన్నది. నీటి ఆధారంగల భూములు మొత్తంమీద మనకు తక్కువ. తూర్పు, పశ్చిమగోదావరిజిల్లాలు, కృష్ణ, గుంటవరకు గుంటూరు, మినహాయించుటే, ఏటికాలువ ఆధారంగల జిల్లాలు మనకు లేవు. రాష్ట్రపు వ్యవసాయం అంతా, ఋతుపవనాలపై ఆధారపడి ఉన్నది. చెరువులు ఆధారంగల భూములు చాలా ఉన్నవి, గాని ఇవి కూడా వర్షములపై ఆధారపడి ఉంటవి. చాలవరకు ఈ చెరువులు, గ్రామస్థుల మొత్తపు హక్కుగానో, భూస్వాముల నిరంకుశపు అధికారంలోనో ఉన్నవేగాని, ప్రభుత్వం మరువులు పెట్టి తవ్వించిన పెద్ద చెరువులు చాలతక్కువ. ఎల్లప్పుడూ ఉండే ఈ నీటికరువును ఎదుర్కొటానికి మార్గాలు ఉన్నవి. కాని ఇవి సవ్యంగా సాగటానికి ప్రభుత్వపు ఆదరణ అత్యావసరము. ఎంతచిన్ననదికి అయినా వర్షాకాలములో వరదలు వస్తవి. ఆనీటిని మనం అరికట్టుటే, ఇప్పుడు కాలువలద్వారా సాగు అవుతూ ఉన్న భూముల కంటె ఎక్కువ భూములు సస్యవంతమవుతవి.

ఆర్థిక ఆందోళన

అయితే ఈనీరు ఎట్లా అరికట్టగలం అన్నది సమస్య. గంజాం జిల్లాలో గుమ్మసూరుడివిజనులో ఒకచిన్న ఏటిప్రవాహమును నిరోధించి ఒకరిజర్వాయరు కట్టేశారు. చిన్ననదులకు అనకట్టకట్టుట లాభదాయకం కాదు. సంవత్సరంలో పదిమాసాలు, ఇటువంటివనరులలో నీరు ఉండదు గనుక. ఇటువంటి పద్ధతి అవలంబించితే మనరాష్ట్రంలో ఉన్న చిన్ననదులు, పెద్దలుయొక్క నీరు వృథాపోనీయకుండా వ్యవసాయానికి ఉపయోగపడేటట్లు చెయ్యగలం. ఇంక పెద్దప్రాజెక్టులు సాధ్యమైనచో ప్రదేశాలకూడా ఉన్నవి. ప్రస్తుతం ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఆందోళన విరమించి, ఆర్థికవిషయాలనిమిత్తం ఆందోళన జరపాలి. ఆర్థికంగా మనం స్వతంత్రులమైతే, రాజకీయంగా ప్రత్యేకత తనంతటతానే వస్తుంది. ప్రత్యేకరాష్ట్రం మన ఆశయం అయినప్పటికీ, దానిని పొంది, దాని మాధుర్యం అనుభవించటానికి ఇది మొదటిపోపానం - సులభమైన మార్గం. పెద్దప్రాజెక్టులను ప్రభుత్వం తీసుకోవలెనని, డబ్బు అవసరమైనచో ప్రజలు ఋణమిచ్చెదరని, వీటి అత్యావశ్యకతనుగురించి ప్రభుత్వానికి నచ్చజెప్పి ఆందోళన జరపాలి. మన రాష్ట్రంలో జమీందారులు ఉన్నారు. పెట్టుబడిదారులు ఇతరరాష్ట్రాల పరిశ్రమలను ప్రోత్సహించుచూఉన్నవారూ ఉన్నారు, యుద్ధమూలకంగా అమితలాభాలు పొంది, ఆసామ్ము సరిఅయిన పెట్టుబడిలో ఉంచుటకు తహతహపడుతూఉన్నవారు ఉన్నారు. ఇరిగేషను రాష్ట్రప్రభుత్వపు హక్కు అయినప్పటికి, ప్రత్యేక సదుపాయములు చేసుకోటానికి హక్కుఉన్నది. అందుచేత ప్రభుత్వపు అనుమతిపై, సహకారపద్ధతిపైగాని, లిమిటెడు కంపెనీవిధానంపైగాని మనమే చిన్ననగులనీటిని రిజర్వాయరులందు నిలువచేసుకొనేవిధానం అవలంబించాలి. మనకు చాలినంత పెట్టుబడిఉన్నది, కూలీలు ఉన్నారు, ఇంజినీర్లుకూడా మనవారు ఉన్నారు. పైదేశపు పరికరాలు మనకు అట్టే అవసరంలేదు. ఇటువంటివిధానం అవలంబించాలంటే, రాష్ట్రప్రముఖులు అందరూ కలసి విపులమైనప్రణాళిక తయారుచేసి, తదనుగుణంగా కార్యక్రమం సాగించాలి.

ఇంక వ్యవసాయంలోని లోపాలను గమనించుదాం. మనదేశం మొత్తంమీద సాగుచెయ్యటానికి అనుకూలమైన భూమి 4330 లక్షల ఎకరాలు ఉన్నది. కాని ఇందులో ప్రస్తుతం సాగు అవుతూఉన్న భూమి 2850 లక్షలకంటె అధికంగా ఉండదు అంటే మనం సాగుచెయ్యటానికి వీలుగా ఉన్నభూమిలో 100 కి 42 వంతులు సాగుఅవకుండా ఉన్నదన్నమాట. ఈ నివృత్తి మన రాష్ట్రానికికూడా వర్తించుతుంది. ప్రతిసంవత్సరం సాగు అవుతూఉన్న భూములలోకూడ కొంతభాగములో విత్తులు చల్లటంలేదు. అయిదుసంవత్సరాలకైనా ఒకమాటు సాగు చేస్తూఉన్న భూమిని కొరుగుగా వదిలివేస్తారు. దీనిమూలకంగా పంటశక్తి అభివృద్ధిచెయ్యవచ్చు. అయినప్పటికీ పంటశక్తి అభివృద్ధిచేసే ఎరువులు విరివిగా ఉపయోగించి, వివిధమైన పంటలు పండించుతూ అన్ని భూములూ సాగుచేస్తూ ఉంటే రాష్ట్రానికి లాభదాయకం. రాష్ట్రం మొత్తంమీద సాగుకాకుండా ఉన్న 40% భూములలో అర్ధభాగం అయినా సాగు చెయ్యటానికి ప్రభుత్వం అవకాశం ఇచ్చిందంటే, మనరాష్ట్ర వ్యవసాయరాబడి 100 కి 25 అధికం అవుతుంది.

అయ్యో రామ!

మనభూముల పంటశక్తి తెలితేర దేశాలతో సరిపోల్చుతే మన ఉత్పత్తి ఎంతతక్కువగా ఉన్నదో తెలుస్తుంది. మనరాష్ట్రంలో ఏటికాలువలు ఆధారంగల భూములు ఒక ఎకరానికి 1840 పౌనుల ధాన్యం పండుతుంది. జపానులో 3280 పౌనులు పండించుతున్నారు. జావాలో చక్కెర ఎకరానికి 40 టన్నులు. కాని మనరాష్ట్రంలోనూ, దేశంలోనూ 10 టన్నులకంటె ఎక్కువ పండదు. ఇట్లా పైదేశాలతో పరిపోల్చుతూ లెక్కలు వేస్తే, ముఖ్యపంటలన్నింటిలోనూ, మన ఉత్పత్తి చాలతక్కువ అనితెలుస్తుంది. ఇటువంటి పరిస్థితులకు ముఖ్యమైన కారణాల వలన రైతుకి లాభదాయకమైన వ్యవసాయం చెయ్యటానికి చాలినంత భూమిలేకపోవటం, మరువులు చాలకపోయి ఋణగ్రస్తు డవటం, సరిఅయిన ఎరువులు అందుబాటులో లేకపోవటం, అంతర్జాతీయ బజారులో పోటీకి ఎదుర్కోలేకపోవటం మొదలయినవి. హిందూ మహమ్మదీయవారసత్వపుప్రకారం, తండ్రిభూమి కొడుకులు అందరూ సమానంగా పంచుకోవాలి. ఒక తండ్రిభూములు మూడుతరాలవారు పంచుకోటం అయేక, ఒక్కొక్కరికి వచ్చేది అడుగుబద్దలతో కొలవాలి! ఆవచ్చినది కాస్తా పది ప్రదేశాలలో ఉంటే, గట్లు పాయ్యటానికి సగం పోతే, ఇంక మిగిలే చీలికలలో లాభదాయకమైన వ్యవసాయం చెయ్యనుంటే ఎట్లా పొసగుతుంది?

అంతర్జాతీయబజారులో మన వ్యవసాయ సామగ్రికి చేలామణి ఉండాలంటే, మన వ్యవసాయదారుడికి విస్తీర్ణమైనభూమి, కావలసినంత పెట్టుబడి, తదుపరి ప్రభుత్వపు రక్షణ ఉండాలి. ప్రస్తుతం ఇట్లాంటివి ఏమీ లేవు.

లాభదాయకమైన వ్యవసాయం చేసుకోటానికి అనుసరించవలసిన మార్గాలనుగురించి అఖరువ్యాసంలో చర్చించుదాం.

ఆహారసమస్య

ఇండియాప్రభుత్వంనిర్లక్ష్యంచేసింది

మిలిటరీకోసరం ఎక్కువకూడ బ్యాటారు

శ్రీ కె. సి. నియోగిగారి నిశిత విమర్శ (మాడరన్ రివ్యూ)

ఆహారధాన్యముల విషయంలో భారతదేశం చాలాకాలంగా స్వయంసంపన్నంగా లేదు. లోటును పూర్తిచేసుకోడానికి ధాన్యాన్ని బర్మానుంచి దిగుమతి చేసుకుంటూవుంది. 1920 లో తయారైన లెక్కలననుసరించి భారతీయులకు 500 లక్షల టన్నుల ఆహారధాన్యం కావాలని తేలింది. ఇదిగాక మరో 150 లక్షల టన్నులఆహారధాన్యం విత్తనాలకు పశువులపోషణకూ కావాలనీ తేల్చారు. 1917-18 సం॥లో 680 లక్షల టన్నుల ధాన్యం వుత్పత్తి అయ్యేది. 1918-19 సం॥ ఈ మొత్తం 425 లక్షల టన్నులకు తగ్గింది. గడచిన 20 సం॥రాలలోనూ ఈ వుత్పత్తి మొత్తము గమనింపతగినంతగా ఏమీ మార్పులేదు. అధికారులు తయారుచేసే లెక్కల ప్రకారం నేడు ప్రజావసరాలకు 505-610 లక్షల టన్నుల మధ్య కావాల్సివుంటుందనీ, విత్తనాలవగైరా అవసరాలకు 450 లక్షల టన్నులు కావాలనీ తేలింది. భారతదేశపు వుత్పత్తి 500 లక్షల టన్నులు మాత్రమే. కనుక మనకు 50, 140 లక్షల టన్నుల మధ్య ఆహారధాన్యములలోటు ఏర్పడింది.

ఆహారధాన్యములలో ప్రధానమైన గోధుమలు, వరిధాన్యము లెక్కలను గమనించితే 1920-21, 1924-25 సంవత్సరాల మధ్య 990 లక్షల టన్నులు వుత్పత్తి అయింది. అంటే సంవత్సరానికి 355 లక్షల టన్నుల చొప్పున వుత్పత్తి అవుతూ వుందన్నమాట. తరువాత 1930-31 ప్రాంతాల సాగులోవున్న భూమివిస్తీర్ణం 1040 లక్షల యెకరాల వరకూ పెరిగింది. కాని ధాన్యం వుత్పత్తి మాత్రం 360 లక్షల టన్నులను మించలేదు. 1936 సరికి మరో 30 లక్షల యెకరాలు అదనంగా సాగు అవుతూవుంది. గాని, ధాన్యోత్పత్తిమొత్తంమాత్రం 360 లక్షల టన్నులుమాత్రమే వుంది.

జనాభాలెక్కలను గమనించితే 1921-31 మధ్య నూటికి 10.6 వంతునా, 1931-41 మధ్య నూటికి 15 వంతునా పెరిగినట్టు కనిపిస్తుంది. ఆకాలంలో ఆహారధాన్యోత్పత్తిపెరుగుదల నూటికి 2.38 వంతునా నూటికి 1 వంతునా మాత్రమే వుంది. అలాగే సాగులోకి వచ్చిన భూమి విస్తీర్ణం నూటికి 52 వంతున 1921-31 మధ్యనూ నూటికి 2.9 వంతున 1931-41 మధ్యనూ పెరిగినట్లున్నూ లెక్కలవల్ల తేలుతుంది. ఇతర ఆహారధాన్యముల వుత్పత్తిలో గమనింపతగ్గ మార్పు ఏమీ లేదు. ప్రధానమైన ఈ రెండు ఆహారధాన్యాల వుత్పత్తి ఎకరానికి లెక్కచూస్తే 1910 మొదలు నేటివరకూ ఏమీ ఎక్కువకాలేదని స్పష్టంగా తెలుస్తూవుంది. 1920 లెక్కలను అనుసరించి మనకు కనిపించినట్లూ అలా వుండిపోవటమేగాక జనాభా పెరిగినకొద్దీ లోటూ ఎక్కువైం దనకతప్పదు. ఎంచేతనంటే వుత్పత్తిలో పెరుగుదలే ఏమీ కన్పించడంలేదు.

భారతదేశంలో ఎక్కువగా వుత్పత్తి అయ్యే ఆహారధాన్యం వరి. మొత్తం ఆహారధాన్యాలు సాగుకిందవున్న భూమిలో నూటికి 26 వంతులు వరిపండుకిందనే వుంది. అయినాకూడా ఇతర దేశాలనుండి చాలా ఎక్కువగా బియ్యాన్ని దిగుమతి చేసుకోవలసి వస్తూనే వుంది.

సంవత్సరానికి 15 లక్షల టన్నులబియ్యం భారతదేశం దిగుమతి చేసుకోడంలో అసాధారణం ఏమన్నీ లేదు. 1934-35 సంవత్సరంలో భారతదేశపు మొత్తం దిగుమతులు 25 లక్షల టన్నులు. రైస్‌మార్కెటింగ్ కమిటీ నివేదిక ననుసరించి మన దిగుమతులు 14 కోట్లు విలువకలిగి వున్నాయనీ, ఎగుమతులు 2 కోట్లు 75 లక్షలు విలువకలిగి మాత్రమే వున్నామని తెలుస్తూవుంది. 1937-38 లో బర్మా బియ్యం 1,267 వేల టన్నులు దిగుమతి అయ్యేవి. 1938-39 లో 1,475 వేల టన్నులవరకూ దిగుమతి పెంచింది. ఒక్క బెంగాల్‌కుమాత్రం బర్మానుంచి రెండు లక్షల టన్నుల బియ్యం దిగుమతి అవుతూవుందని ప్రభుత్వ ప్రకటనలు తెలుపుతూ వున్నయ్.

బెంగాల్, బీహార్, ఒరిస్సా, అస్సాం రాష్ట్రాలలో వరిసాగుకింద వున్న భూమివిస్తీర్ణంలో పోటీపడుతూవుంటుంది జనం కిందవున్న భూమి. 1940-41 సంవత్సరంలో ఈనాలుగు రాష్ట్రాలలోనూ 5669,000 యకరాలభూమి జనంసాగుకింద వున్నది. కాని 941-42 లో ఈవిస్తీర్ణం 3,120,000 వరకూ తగ్గింది. ఇలా తగ్గినభూమిలో కొంత వరి సాగుకిందకు వచ్చింది. ప్రభుత్వం జనం వుత్పత్తిని తగ్గించుమన్నందున భూమివిస్తీర్ణం తగ్గింది. కాని జనం బరులు వరిని పండించే విషయంలో బెంగాల్ ప్రభుత్వం సర్వస్వతంత్రంగా పనిచేయగల స్థితిలో లేదు. ఇండియా ప్రభుత్వం వుత్తరువుల ననుసరించి బెంగాల్ ప్రభుత్వం నడుచుకోవలసి వచ్చింది. 1941 డిసెంబర్‌లో బెంగాల్ ప్రభుత్వం జనం కిందవున్న భూమివిస్తీర్ణాన్ని ఇంకా తగ్గించాలని ప్రయత్నించితే ఇండియాప్రభుత్వం అందుకు సమ్మతించలేదని బెంగాల్ అసెంబ్లీలో 1942, మార్చి 10-వ తేదీన బెంగాల్ ప్రధాని ఒక ప్రశ్న కిచ్చిన సమాధానంవల్ల తెలుస్తోంది. మొత్తంభూమి అంతట్లోనూ జనం పండిస్తా, అంతటినీ అమెరికా ప్రభుత్వం కొంటుందని ఇండియావాణిజ్యసభ్యుడు బెంగాల్ ప్రధానికి హామీ ఇచ్చినారు. తరువాత జపానుయుద్ధం ప్రారంభమైంది. పరిస్థితులు మారిపోయినయ్. వెంటనే ఈవిషయమై చర్చించుటకు బెంగాల్ ప్రధాని ఢిల్లీకి వెళ్లినారు. జూట్‌కు డిమాండు ఏమీ తగ్గకని మళ్లా ఇండియా ప్రభుత్వ వాణిజ్య సభ్యులు చెప్పినారు. చివరకు 1942 మార్చిలో రంగూన్ పడిపోయింది. అప్పటికే జరగవలసిం దంతా జరిగిపోయింది. ఇక పరిస్థితులను మార్చడం [illegible] వుత్పత్తి చాలా ప్రమాదస్థితిలో వున్నా, జనంకింద వున్న భూమివిస్తీర్ణం పగం కంటే తగ్గడానికి వీలులేదని ఇండియా వాణిజ్యసభ్యులు వాదించుచూ వచ్చారు. ఈలోగా ఇండియాప్రభుత్వపు ఒక శాఖ ఆధికాహారోత్పత్తి అని ఆందోళన చేస్తూ వుంటే మరోశాఖ "ఎక్కువజనం ఉత్పత్తి చేయండి" అని ఉద్ఘోషిస్తూ వచ్చింది. ఇంతా చేస్తే ఉత్పత్తి అయిన జనం అంతా అమెరికా అందుకోలేదు.

మాకాయుష్యం మాకారోగ్యం

ఇండియా యుద్ధానికి సన్నద్ధ మౌతూ వుంటే ఆహారరంగం ఎలా నిర్మింపబడుతూ వుందీ పై విషయాలవల్ల తెలుస్తుంది. మామూలు పరిస్థితుల్లో వుండే లోటుసైనా సర్దుబాటుచేసి, యుద్ధంవల్ల పరిస్థితులు విషమించుకుం దనైనా ఆలోచించి ముందు జాగ్రత్త పడలేదు మన ప్రభుత్వం. సైనికోపసరములకు ఎక్కువ కావాలసివస్తుందని గానీ ముందు కొనియుంచుటవల్ల కొంతే తరుగుదల వస్తుందని గానీ, విదేశాలనుంచి ఎక్కువమంది సైనికులు వస్తారు గనుక వారికిన్ని ఆహారపదార్థాలు నేకరించవలసి వుంటుందని గానీ, ప్రభుత్వంవారు లోచించనే లేదు. బ్రిటిషుసైనికులకూ, విదేశాలనుండి వచ్చిన శత్రుభేదీలకూ ఆహారపదార్థాలు యెక్కువగా కావలసివున్నయ్. వారిజీవిత ప్రమాణంకూడా యెక్కువ. ఇది అందరూ యెరిగినదే. ఇవిగాక బర్మానుండి తదితర ప్రాంతాలనుండి వచ్చిన కౌంతిశీకులు యెందరో వున్నారు. ఇవన్నీ మూలిగే నక్కమీద తాటికాయ పడ్డట్టు అయింది యుద్ధారంభంనుంచీ సైనికోపసరాలకు ఎంత ఆహారధాన్యం కొనుగోలయిందో తెలుసుకోడానికి తగ్గ లెక్కలు లేవు. ఈలెక్కలను బయట పెట్టనంటుంది ప్రభుత్వం. పైగా ప్రభుత్వం విదేశాలలోవున్న భారతీయ సైన్యాన్ని మేపవలసివుంటున్నది. కాని ఇండియాలో వున్న భారతీయేతర సైనికుల ఆహారాన్ని గురించి ఆయా దేశాలు ఆలోచించడమే లేదు. తింటానికి పనికిరావని మిలిటరీ అధికారులు చెప్పడంవల్ల యెంతెంతో ఆహారపదార్థం దుర్ముగ్గుచేయబడుతూవుంది. ఈవార్తల్లో యథార్థం లేదని ప్రభుత్వం అప్పుడప్పుడు ప్రకటించుతూవుందిగాని, నమ్మకపోడానికి గల ఆధారాలు బహుతక్కువగా వున్నాయ్. ఒకసందర్భంలో చాలా గోధుమధాన్యం మిలిటరీకి పనికిరాదన్నందువల్ల, తక్కువధరకు మార్కెట్‌లో విక్రయించవచ్చునని అతని అధికారు, అనధికారవర్గాలూ చెప్పినప్పటికినీ, ధ్వంసం చేయబడింది. అలాంటిధాన్యాన్ని ధ్వంసం చేయడానికీ, ఎవరికీ వుపయోగం లేకుండా చేయడానికీ తప్ప మరోవిధంగా వినియోగించడానికి డిపార్టుమెంటు రూల్సు వొప్పుకోవు కాబోలు. ఇటీవల ఆరాశాఖారంగంలో ఎంత ఆహారపదార్థాన్ని మిత్రమండలి సైన్యం వదలివచ్చిందో బహుశః ఎన్నటికీ తెలియదు. యుద్ధంలో మామూలుగా, సాధారణంగా జరుగుతూవుండేవే ఇవి. కాని ప్రభుత్వం తన సైనికోపసరములను గురించి ఆలోచించినప్పుడు, ఈవిషయాలను గమనించలేదని మనం నమ్మటం కిష్టం.

1943 ఆగస్టు 28 వ తేదీన వెలువడిన ప్రభుత్వప్రకటనలో ఇండియా రక్షణసేనకు సంవత్సరానికి 5 లక్షల టన్నుల గోధుమ, 1 లక్ష 44 వేల టన్నుల బియ్యం కావాలని ప్రకటించింది.

ఆగస్టు 9 వ తేదీన భారత శాసనసభలో ఆహారశాఖసభ్యుడు సర్ అజీజుల్ హక్ గారు 1943 జనవరినుంచి జులైవరకూ డిఫెన్సు సర్వీసెస్‌కోసరం కొన్న గోధుమలు, బియ్యం చేరి 279,000 టన్నులు మాత్రమే అనీ ఇవి ఆర్మీలోని 20 లక్షల మందికి సరిపోవు నని చెప్పినారు. ఏటేటా డిఫెన్సు సర్వీసెస్‌కు కొన్న మొత్తం ఇంతా అని ఎవ్వరూ చెప్పలేదు. ఏటేటా డిఫెన్సు సర్వీసులకోసరం ఆహారధాన్యం కొనబడి స్టోరు చేయబడుతున్నదని చెప్పుటకు నాకు దాఖలాలున్నాయి. ప్రభుత్వ ప్రకటనగానీ, హక్‌గారి వుపన్యాసం గాని నా వాస్తవిక విషయాన్ని తెలుపుట లేదు. రిజర్వులో ఎక్కువ స్టాకు లున్నందున ఇప్పుడు డిఫెన్సు సర్వీసులకై కొనబడు మొత్తం తగ్గిందని కూడా తెలుస్తోంది. కేవలం 20 లక్షల భారతీయసైనికులకే అయితే వున్నస్టాకులు [illegible] వస్తుంది. అయితే యిది మామూలు మనిషికి అవసరమని ప్రభుత్వం తలంచిన మొత్తంకంటే హెచ్చుటిన్నర రెట్లు వుంది. అయితే సైనికులకు ఈ ఆహారధాన్యం గాక యితరంగా సీరియల్సు కూడా కొన్ని ఇవ్వబడుతూవున్నాయి. ఈవిషయాన్ని మనం పరువరారు. [సశేషము]

చాంగ్‌కైషేక్ దంపతులు

కొడుకు కమ్యూనిస్టు, మాస్కోనుంచి తండ్రిని విమర్శిస్తున్నాడు

వినివుండని వింతకథలు

చాంగ్‌కైషేక్ మీలింగ్‌సూంగ్ వివాహం జరిగినప్పటి చిత్రం

నేడు ప్రపంచవిఖ్యాత దంపతులలో చాంగ్‌కైషేక్ దంపతులు ముఖ్యులు. వీరు ఉభయులూ చేరి చైనాస్వరూపాన్నే మార్చి వేసినారు. వీరి కలయిక చాల విచిత్రపరిస్థితులలో జరిగినది.

చాంగ్‌కైషేక్ ఒక వుప్పువర్తకుని కుమారుడు. తండ్రి ఇతని బాల్యంలోనే చనిపోయినాడు. తల్లి ఇతనికి 15 వ ఏట మిస్ మాజ్ నిచ్చి పెండ్లిచేసి సైనిక విద్యాభ్యాసంకొరకు టోకియోకు పంపించింది. చియాంగ్‌కైషేక్ టోకియోలో దిగేసరికి చైనా విప్లవోద్యమము మంచి తీవ్రదశలో వున్నది. చైనా విప్లవకారు లెందరో టోకియోలో నివసించుచుండిరి.

జపాన్‌లో విద్యను పూర్తిచేసుకొని చైనాకు తిరిగిరాగానే డాక్టర్ సన్‌యట్ సెన్ ముఠాలో చేరిపోయినారు. లెనిన్‌కు స్టాలిన్ ఎంత సన్నిహితంగా వుండేవాడో సన్‌యట్ సెన్‌కు చాంగ్‌కైషేక్ అంత సన్నిహితంగా వుండేవాడు.

1921 వ సంవత్సరంలో ఇతనితల్లి చనిపోయినది. అప్పటికే ఇతను ధనవంతుడైనాడు. మొదటిభార్యను వదలిపెట్టినాడు. నెలకు ఆమెకు 3,000 చైనా డాలరులను ఇస్తూవుంటాడు ఈమెవలన ఇతని కొక మగశిశువు కలిగెను. అతను పెరిగి పెద్దవాడైనాడు తీవ్రవాద రాజకీయవేత్త అయినాడు. మాస్కోజెళ్లి కమ్యూనిస్టు అయి తండ్రి రాజకీయాలను ఘాటుగా విమర్శించుతూవచ్చాడు.

1924 లో మాస్కోనుంచి చైనాకు ఒక ప్రచారకుడు, ఒక సైనికసలహాదారుడునూ వచ్చినారు. డాక్టర్ సన్‌యట్ సెన్ తుదిదినములలో వీరు సన్‌యట్ సెన్ శిష్యులలో కమ్యూనిస్టుప్రచారమును సాగించి తమ ప్రక్కకు తిప్పకొనినారు. వీరి మిలిటరీ శిక్షణవల్ల గొప్ప జనరల్‌గా తయారైనాడు చాంగ్‌కైషేక్. రష్యన్ నేతానీ, ప్రచారకుల సహాయంతో చాంగ్‌కైషేక్ దక్షిణమధ్య చైనాలను జయించినాడు. చైత్రయాత్ర ముగియగానే అతను కమ్యూనిస్టు వ్యతిరేకుడై పాంఘైలోని పెద్దపెద్ద వ్యాపారస్థులతో సైన్యము సేర్పరచుకొని 5000 కమ్యూనిస్టులను హత్యచేయించినారు. లోలోడిన్, గాలిన్‌గార్లు తమ ప్రాణాలతో సోవియట్‌యూనియన్‌కు పారిపోయారు.

చాంగ్‌కైషేక్ సర్వాధికారి అయినాడు. కాని న్యూమిన్‌టాంగ్‌లోని కొందరు రాజకీయవేత్తలు ఇతన్ని ఫాసిస్టు అని నిందించారు. వెంటనే అతను తనపదవులన్నింటికీ రాజీనామా ఇచ్చి జపాన్ వెళ్లినాడు. అక్కడ సూంగ్ మీలింగ్‌ను కలుసుకొని ఆమెను పరిణయమాడుటకు ప్రయత్నముచేసెను. కాని ఆమె సోదరుడగు టి. వి. సూంగ్, బహుభార్యలు గలవారు సూంగ్ పిల్లను పెండ్లాడుటకు అనర్హు లని చెప్పెను.

మీలింగ్‌సూంగ్ తండ్రి క్రైస్తవుడు. బైబిల్‌ను చైనాభాషలో అచ్చువేయించి, అమ్మి ఎంతో డబ్బు సంపాదించినాడు. మొదటి కుమార్తె డాక్టర్ సన్‌యట్ సెన్‌ను పెండ్లాడినది. అంతకు పూర్వమే సన్‌యట్ సెన్‌కున్నూ వివాహమైనది. ఈ విషయాలన్నింటినీ గమనించిన సూంగ్‌తల్లి చాంగ్‌కైషేక్‌తో "నీవు క్రైస్తవమతములో చేరిన పక్షమున అందమైన మా అమ్మాయిని నీకు ఇచ్చి పెండ్లిచేయగలం" అని చెప్పింది. భార్యకోసరంతను తనమతాన్ని మార్చుకొని నని చెప్పినాడు. కాని తరువాత క్రైస్తవ మతంగురించి పరిశోధనచేసిన హృదయంతో విషయాన్ని ఆలోచిస్తానని చెప్పగా వివాహం నిశ్చయింపబడింది. వీరి పెండ్లిచేయడానికి సరియైన క్రైస్తవపాస్టర్ ఎవ్వరూ వొప్పుకోనందున, ఒక వై. యం. సి. ఏ. కార్యదర్శి ఆపని చేసినాడు. ఈవిధంగా సూంగ్‌మీలింగ్ చాంగ్‌కైషేక్‌కు రెండవ భార్య అయింది. అప్పట్నుంచీ జనరల్ చాంగ్‌కైషేక్ జీవితములోనే గాక, చైనా జీవితంలోనే పెద్దమార్పు వచ్చింది. వీరుభయులూ చేరి నూతనజీవితోద్యమం అంటూ ఒక వుద్యమాన్ని ప్రారంభించినారు. తుదకు జనరల్ చాంగ్ కూడా క్రైస్తవుడైనాడు.

ఆయుర్వేదవైద్యులకు

మంచి సదుపాయములు

22సం॥ అనుభవం. అందుచే మాఔషధాలు అత్యద్భుతముగా పనిచేయుచున్నవి. వైద్యులకు, పెద్ద ఆర్డర్లు యిచ్చువారికి మంచి కమీషన్ యివ్వబడును.

సిందూరములు, లేహ్యాలు, అసవారిష్టములు భస్మములు, దొరకును.

చరకాశ్రమము, 5, అగ్రహారం, గుంటూరు

జిల్లాలు తప్ప రాయలసీమ & నెల్లూరు జిల్లాలకు సోల్ ఏజంట్లు:

నేషనల్ మెడికల్ హాల్, కర్నూలు.

6000 కేసులు నయము చేయబడినవి

TONSINOL CURES Enlarged Tonsils WITHOUT---- OPERATION

AVAILABLE AT ALL LEADING CHEMISTS

TONSINOL LABORATORY

53, GOVINDAPPA NAICK ST. MADRAS

టాన్‌సినాల్

(రిజిష్టర్డ్)

గొంతుకలో పెరుగు మాంసకండలను ఆపరేషన్ లేకయే శాశ్వతముగా మాన్పును. అన్ని మందుల షాపుల్లో దొరుకును.

టాన్‌సినాల్ లేబరేటరీ

53, గోవిందప్ప నాయకన్ వీధి,

మద్రాసు.

వైద్యరత్న.

పండిత.డి.గోపాలాచార్యులవారి.

జీవామృతము

కండపుష్టికి, వీర్యవృద్ధికి, జవసత్వములకు ప్రసిద్ధిగాంచిన వాజీకరరసాయనము.

ఆయుర్వేదౌషధాలయము :: మద్రాసు.

జీమున

యూకాయిలం

పుండ్లు, కోతలు, కాల్వులు, గజ్జి, కర్పాస్, దద్దు, మూలవ్యాధి, నొప్పులు, వాపులు, రక్తగడ్డలు, మొదలగు సమస్తచర్మవ్యాధులను మాన్పును. జమున అన్నిచోట్ల దొరుకును.

పెద్ద డబ్బి 12 అణా చిన్న డబ్బి 2½ అణా

ఏకైక కెమికల్ వర్క్సు, గుంతకల్.

మద్రాసు ఏజంట్లు:—సెంపర్సు : అలబాస్ ట్రేడ్ యేజన్సీస్, త్యాగరాయనగరు, మద్రాసు.

మదనకామేశ్వరలేహ్యం

MADAN KAMESWAR LEHYAM P.C.A.& CO. PERIDEPI

మేహము, విరిగ్, శుక్రనిర్బలత్వ, శుక్లదష్టమ, అలసట, రేమును హరించి మిక్కిలి వీర్యవృద్ధిని, బలమును, ధాతుపుష్టిని కలిగించును. 2 డబ్బీలు చాలును. 20 తులముల డబ్బి రు. 1/12. వి. పి. రు. 0-9-0. స్టాటలాగు ఉచితము.

పి. కె. ఏ. అండ్ కంపెని,

ఆయుర్వేదసమాజం, పెరిదేపి, (నెల్లూరుజిల్లా)

ప్రకటన

మా పేటెంటు ఔషధములు-సమస్త శాస్త్రీయ ఔషధములు, చరక సంహిత వగయిరా గ్రంథములు మావద్దను - మా ఏజంట్లు అందరివద్దను కూడా దొరుకును. కేట్లాగు ఉచితము. అడ్రసు:—

డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి అండ్ సన్సు,

రాజమండ్రి (M. S. M. Ry.)

తూర్పు గోదావరిజిల్లా.

గుణమేచెప్పగలదు

కుముద

స్త్రీల కుసుమ

ఋతుబద్ధము

ఋతుశూల

వ్యాధులకు కుముద

గర్భాశయరోగనివారిణి

ఈశ్వరపార్శ్వసీమద్రాసు

ధరలు పెరిగి, సప్లయి చేయడమే కష్టంగా యున్న యీ రోజుల్లో

జి ము నా

ఫ్యామిలీ సువాసన సబ్బు

వాడండి.

అది చౌకగాను, సులభంగాను దొరుకును. మీకుత్పత్తికరంగా నుండును.

BENGAL CHEMICAL

CALCUTTA : : BOMBAY.

ఏజెంట్లు:—ఎన్. దేశాయి గౌండర్ & కో., 41, బందర్ వీధి, మద్రాసు.

WANTED

WANTED 350 CANDIDATES FOR Training of Railway services as Guards Station Masters, Signallers, Ticket-Collectors etc. Free quarter. Railway fare paid. Scholarship Rs. 120/-. Apply with -/1/6 to Director, All-India Railway Commercial & Telegraph School, Daryagunj, Delhi.

జీవరసువాసన

కార్బిస్

పేరు మీకర

ఉపయోగించండి

దాదా అండ్ కో., పి. టి. మద్రాసు.

నేను ఉబ్బసపు రోగిగా వున్నానా?

నమ్మండి, నేనూ ఒకప్పుడు ఉబ్బసపు రోగినే. మిమ్మల్ని ఉబ్బసం వేధిస్తుంటే నిస్పృహచెందకండి. మీరు సరైన మందు తీసుకోనక పోవచ్చును.

"శ్వాస - హరి" ఉబ్బసానికి డాక్టర్లు ఆమోదించిన ఔషధం—అది అసలు మూలకారణం నిర్మూలించి దాని చిహ్నాలు కూడా లేకుండా చేయునట్టి పరిపూర్ణ చికిత్స. మొట్టమొదటి మోతాదు గొంతులో నునుపు పోగొట్టును. సుఖంగా నిద్రపట్టును. అన్నహితవుకలుగును. జీర్ణశక్తి కాపాడబడును. క్రమేణ మీరు పునరారోగ్యవంతులగుదురు. మీ ఊపిరితిత్తులకు బలంపట్టి ఉబ్బసం శాశ్వతంగా మటుమాయ మౌతుంది.

3 బా॥ సెలరు 3/-, 6 బా॥ రు 5-8/-, 12 బా॥ రు 10/-లు మంచి మెడిస్టులందరిదగ్గర దొరకును.

మద్రాసు స్టాకిస్టులు:—(1) ఆయుర్వేదాశ్రమ్ ఫార్మసీ, గోవిందప్పనాయుడువీధి., (2) శ్రీ కృష్ణప్రదర్శు, తంబు చెట్టి వీధి, మద్రాసు. (3) అప్పా అండ్ కో., సైదాపేటారు.

మాన్యుఫాక్చరర్లు:—

డాక్టర్ పురోహిత్ ఫార్మసీ, కొల్హాపూరు.

వామన్ గోపాల్ గారి



అయోడైజ్డు సరసపరిల్లా

రక్తమునుపరిశుభ్రపరచు దివ్యౌషధము

Dr. Gowtamarao Kesheo & Son., Thakurdwar BOMBAY 2.

నరములపటుత్వమునకు మెసాకాంపెనీవారి

భాస్వర తైలము

(పైపూతకు)

శరీరములో ఏభాగమునందున్న నొప్పులనైనను నివారించు దివ్యౌషధము. ధాతుపుష్టికి దీనిని పైపూతకువాడి, మర్దనచేసిన క్షీణించిన నరములకు పటుత్వము చేకూర్చును.

K. S. MEHTA & CO., Chemists & Druggists, 34, China Bazar, MADRAS

పటుత్వము, ధాతుపుష్టి శక్తి నొసంగుటలో 60 సం॥లనుండి జగద్విఖ్యాతి గాంచిన ఆతంకనిగ్రహమాత్రలు వాడుడు. 32 మాత్రల డబ్బీ ఖరీదు రు. 1/-

ఆతంకనిగ్రహ ఫార్మసీ, 26, బ్రాడ్వే, మద్రాసు.

ఏజంట్లు:—శ్రీనివాస మెడికల్ స్టోర్సు, సూర్యారావుపేట, బెజవాడ

తాతా జాలయ్య సెట్టి, జనరల్ మర్చెంటు, ఒంగోలు.

గర్భనిరోధము

"రహత్" మూడు దినములు వాడిన జీవితమున్నంతకాలము గర్భోత్పత్తి బాధనుండి విముక్తులను చేయును. గ్యారంటీ పత్రముతో సహా ఖరీదు 5-8-0. 10 షిల్లింగులు.

Dr. S. H. KHAN, 42, A. P. Church gate St Fort, Bombay. Phone 21343

సులభమార్గము దగ్గు, ఆయాసము నివారించుకొనుటకు



అన్నిచోట్ల దొరకును.

క్షీరసముద్రం ఫార్మసీ, రాజమండ్రి.

ఆకలిదప్పులకు పరిహారము

జీవాహారము నేనే. వాయిద్దరు వచ్చునా ఉపాత్రమును ఆరిపోగలదు, నాయందు విశ్వాసముంచువారు ఎప్పుడును బస్సిగోడము. ఇట ద్రష్టు యేసు బైబిలులో చెప్పిన యొక వాగ్వాక్యము. నాకువాక్కే మీ మదిరమగా నొక వేదభాగమును పంచుదును.

యెస్. ఫాక్స్, అనంతపురము.

ఆంధ్రపత్రిక

ఓరు లేయవి యొనరించిన, నరవర! యప్రియము తన మనంబున కగు దా, నొరులకు నవి సేయకునికి, పరాయణము పరమధర్మ పథముల కెల్లన్.

(మహాభారతము)

1943-వసం॥ సెప్టెంబరు నెల 12-వ తేదీ ఆదివారము

శిస్తు వసూలు పద్ధతి

రేపు రాజోయె పంటలసమయంలో, ప్రభుత్వానికి రావలసిన శిస్తు వసూలు ధనరూపకంగా కాకుండా ధాన్యరూపకంగా వసూలు జరుపడానికి, మద్రాసు ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నట్లు అడ్వయిజరు, శ్రీ శొంఠి రామమూర్తి పంతులుగారు పత్రికాప్రతినిధులతో ముచ్చటిస్తూ వెల్లడించారు. ఆధునిక చలామణీ పద్ధతి అమలునందున్న ఈ రోజులలో శిస్తువసూలు ధనరూపకంగా కాకుండా వస్తురూపకంగా రైతుల వద్దనుండి వసూలుచేసేపద్ధతి అతివిచిత్రంగా కనుపడకమానదు. ఎందువల్ల నో కాని శ్రీ పంతులుగారుచేసిన సూచన, దేశంలో ఆకర్షించవలసినంత దృష్టిని ఆకర్షించలేదు. ఒక ఆంధ్ర చేంబరు ఆఫ్ కామర్సువారు తప్ప ఈ విషయాన్ని ఏ వర్తకసంస్థగాని, ప్రజాసంస్థగాని గమనించి తమ అభిప్రాయములను సూచించినట్లు లేదు.

రాష్ట్ర ప్రభుత్వంవారు అసలీ పద్ధతిని అవలంబించటానికి కారణం ముఖ్యంగా ఆహారవస్తువుల లోపము వల్ల ఏర్పడిన సమస్యలను పరిష్కరించడానికే గాని, పరిమితినిదాటిన చలామణీపద్ధతిని నిరోధించటానికి కాదని ఊహించవలసియున్నది. నేడు ఆహారపదార్థాల వెలలు అన్ని పదార్థాల వెలలతో బాటు అమితంగా పెరిగిపోయినవి. అందుకని వ్యవసాయదారుడు పెరగకుండా నిలిచి ఉన్న తమ శిస్తును కొద్దిధాన్యం అమ్మకంచేసి కట్టి మునుపటికన్న ఎక్కువధాన్యం మిగుల్చుకొనగలుగుచున్నాడనీ, అలా మిగిల్చిన సరకులో ఎక్కువలాభం పొందవచ్చుననే ఉద్దేశంతో వాటిని నిలువచేసి సరకు విడుదలకి, ప్రచారానికి అడ్డుతగులుతున్నాడనీ, అందువల్ల దాన్ని తొలగించడానికీ, అంతేకాకుండా, ప్రత్యేక- వ్యాపారస్తుల చేతిలో ఈసరకు పడకుండా చేసిన, వారుకూడానిలువచేసేఅవకాశంతగ్గి వస్తువిడుదలకు, ఇతర ప్రజాసముదాయానికి శీఘ్రంగా అందడానికి వీలుంటుందనీ ప్రభుత్వంవారు అనుకొనియుండవచ్చు. రాష్ట్రంలో ముఖ్యపట్టణాలందూ, పంటలేనిప్రాంతాలందూ రేషనింగు ఏర్పాటుచేసి అచ్చటి ప్రజలకు ఆహారపదార్థాలు సప్లయిచేసేబాధ్యత ప్రభుత్వంవారు వహించారు కాబట్టి వ్యవసాయదారుడు ఉత్పత్తిచేసే ధాన్యాదులు, మధ్యవర్తకులచేతులలో బడి సప్లయిలకు భంగంకలగకుండా చూడడానికి ప్రభుత్వంవారు కిస్తీలను ధాన్యరూపకంగా వసూలుచేయాలని ఆలోచించడం సమంజసంగానే ఉన్నది.

ఈ పద్ధతివల్ల ప్రభుత్వంవారు సాధారణ వర్తకుల వ్యాపారంగాన్ని తొలగించి దానిని తమకి సంక్రమింపజేసికుని, కొందరి నిర్వాహకత్వానికి కారకులవుతారు. అయినప్పటికీ ఈ పరిస్థితులలో ఇది తప్పని సరి అవుతున్నది. యుద్ధసమయంలో, మామూలు పరిస్థితులలో పవిత్రమైనవని అనుకొనబడే [illegible] మాట్కులు అనేకం అంతరించక తప్పదు. ప్రజాసముదాయానికంతకూ ప్రాథమికావసరములను సంప్రాప్తంచేసేభారం ప్రభుత్వంమీద పెడుతున్నప్పుడు దాని నిర్వహణకు అవసరమైన శక్తిని, అధికారాన్నికూడా ప్రభుత్వపరం చేయడం అవసరం.

అయితే ప్రభుత్వంవారు కిస్తీ కిపుడు వసూలుచేసే ధాన్యాన్ని ఏ అంచనాన్నిబట్టి, ఏసూత్రాన్ని బట్టి వసూలు చేస్తారన్నది ఆలోచించవలిసియున్నది. ఎందుకంటే పూర్వం పన్నులు నిర్ణయంచేసినప్పుడు, ఉత్పత్తిఅయిన మొత్తంలో ఖర్చులక్రింద కొంత తగ్గించి, మిగిలినదానిలో ఇంతభాగం పన్నుక్రింద ప్రభుత్వానికి చెందవలెననీ, అలా చెందేభాగం యొక్క ఖరీదు అప్పటి ధరల ప్రకారం నిర్ణయించి, ఇన్ని రూపాయాలని శిస్తు నిర్ణయించారు. తరువాత కొంతకాలానికి పునఃపరిశీలనచేసి, ధరలుపెరిగాయని శిస్తును పెంచారు. దాన్నే 'రీసెటిల్ మెంటు' అని మామూలుగా అంటూన్నది. కాబట్టి ఇప్పుడు ప్రభుత్వంవారు తమ పూర్వపు దామాయిషా అంచనా సిద్ధాంతాన్ని పురస్కరించుకొని ధాన్యాన్ని వసూలుచేస్తారా, లేక ప్రస్తుత మార్కెటు రేటును బట్టి ఇది సరసమైన ధర అని నిర్ణయించి, ఆధర ప్రకారం తమ శిస్తుడబ్బులకు ఎంత ధాన్యంవస్తే అంత తీసికుంటారా అన్నది ఆలోచించవలసి యున్నది. ఆంధ్రా చేంబరు ఆఫ్ కామర్సు ప్రభుత్వమువారికి చేసిన సూచనలలో రెండవసిద్ధాంతాన్ని అమలు జరపి ధాన్యాన్ని వసూలుచేయాలన్నారు. ఈ పద్ధతే సవ్యమైనదీ, వ్యవసాయదారునికి, క్షేమకరమైనదీ, అంగీకారమైనదిగానూ ఉంటుందనడానికి సందేహంలేదు. అలా కనుక చేయకపోయినట్లయితే, ఈ దేశంలో ప్రధానమైన వ్యవసాయ పరిశ్రమయందు ప్రజలకు ఉత్సాహం హెచ్చకపోవడమే కాకుండా ఉన్నదికూడా సన్నగిల్లుతుంది. నేటి అసాధారణపరిస్థితుల వల్ల ధాన్యానికి హెచ్చుధరలు లభించి, వ్యవసాయం, భూమి అంటే ఆకర్షణ ఏర్పడినది కాని, పూర్వం మోస్తరే ధరలు ఏర్పడియుంటే వ్యవసాయం అంటే ఎవరికీ వ్యామోహం ఉండదు. భారత ప్రభుత్వంవారు ప్రచురించిన లెక్కలు గమనిస్తే గత పది ఏళ్లలోనూ, దేశం మొత్తంలో సాగుభూమి విస్తీర్ణం ఆ సంవత్సరానికి ఆ సంవత్సరానికి తగ్గుతూ వచ్చింది. 1930-31 లో సాగుచేయబడిన భూమి 154.0 మిలియనులఎకరాలు. 1937-40 కి 97.12 మిలియనుల ఎకరాలకి తగ్గిపోయినది. దీనికి కారణం వ్యవసాయం లాభదాయకంగాలేకపోవటమే తప్ప మరేమీ కాదు.

యుద్ధంవచ్చిన తరువాత ధాన్యపు ధరలు పెరగటంచేత భూమిపైవాంఛ పెరిగింది. ప్రభుత్వంవారుకూడా, పదార్థలోపంవల్ల ఏర్పడిన పరిస్థితులను తొలగించటానికి అధికాహార ఉత్పత్తి ఉద్యమం లేవతీశారు. ఈ రాష్ట్రంలో కొన్ని సదుపాయాలు చేశామని ప్రకటించారు. కాని ఈ సదుపాయాలు ఎంతవరకు అమలు జరుపబడినవో, అలా అమలు జరుపడంవల్ల ఎంతవరకు ఆహారపదార్థములఉత్పత్తి అధికమయినదో ప్రచురించలేదు. వ్యవసాయపరిశ్రమ లాభసాటిగా ఉండటానికే ప్రభుత్వంవారు ప్రయత్నించాలి. బజారులో అమ్మబడే ధరలో సరి అయిన దామాయిషా ఉత్పత్తిదారునికి చెందునట్లు చూడవలసి యున్నది. అలా చూస్తామని ఈమధ్య కేంద్ర ప్రభుత్వమువారూ రాష్ట్ర ప్రభుత్వమువారూ హామీ ఇచ్చి యుండిరి. [illegible] ఇప్పుడు ఇటాలియనుచర్యకూగల భేదం ఇది.

ఇటలీ-జర్మనీ ఘర్షణ కారణాలు

ఇక ఒడంబడికమరతులలో ప్రకటింపబడినంతవరకు జరిగిన దిది. ఇటలీ బేమరతుగా లొంగిపోవుటకు అంగీకరించింది. మిత్ర రాజ్యాలు దరిమిలాను విధించు మరతులను శిరసావహించెద నన్నది. ఈలోగా ప్రస్తుతం తన సైనిక, విమాన, నౌకాదళాలను మిత్రసేనలు అప్పగించుట కంగీకరించినది మిత్రసేనలు ఇటలీలో దిగి ఆక్రమించుటకు ఒప్పుకొనినది. ఇంకా మరికొన్ని మరతులు న్నవి. కాని వానిని ప్రకటించుట కింకను, తరుణము రాలేదని మిత్రనాయకులు దాచియుంచిరి.

ప్రకటింపబడినంతవర కీ మరతులలో గూడ ఫ్రెంచి-జర్మను ఒడంబడికకు యెట్టి పోలికయు లేదు. ఇదిగాక బడాగ్లియోమంత్రివర్గం ఇటాలియనుప్రజలకు 8 వ తేదీన యుద్ధవిరామమును ప్రకటిస్తూ-మిత్రసేనలను నిరోధింపవలదనీ, ఇంకెవరైన ఇటలీ నాక్రమించుచో ప్రతిఘటింపవలెననీ ఉత్తరువు గావించెను. అనగా, జర్మనుల నిరోధింపవలెనని దీని యర్థమని పేరుగ చెప్పనవకాశలేదు. ఇది మిత్రరాజ్యాలతో గావించుకొనిన ఒడంబడికయందు ఒక మరతుగ ఇటాలియనుప్రభుత్వ మేర్పరుచుకొనెనేమో తెలియదు. ఒడంబడికనాటికి ఇటలీరక్షణకు వచ్చిన జర్మనుసేనలు దక్షిణ ఇటలీలోను, ఇటలీమధ్యభాగమునను కొన్ని గలవు. మిత్రసేనలు ఇటలీపై దండయాత్ర సాగించి, ఇటలీలో దక్షిణమధ్యప్రాంతములను ఆక్రమించుకొనినను, ఇటలీ ఉత్తర భాగమును రక్షించుకొనితీరవలెనను నిశ్చయముతో జర్మను లచట చాల బలములను కేంద్రీకరించియున్నారు. బాల్కన్లలో యుగోస్లావియా, అల్బేనియా, గ్రీసులందు ఇటాలియనుసైనిక పటాలములే కాపలా కాయుచున్నవి. వానిస్థితి ఏమికావలెను? డొడకనీస్, కార్సికా మొదలగు దీవులలో ఇటాలియను సైనికాధికారులను జర్మను సైనికాధికారులను కలసి పనిచేయుచున్నారు. వారిస్థితి ఏమి కావలెను. ముందుగ దెలిసిన గదా, పీనిని సరించి జర్మనీ అవసరమగు ఏర్పాటుల గావించుకొనుటకు ప్రయత్నిస్తుంది. ఈ ఒడంబడిక విషయంలో-ఇది జర్మనీకి ఇటలీకి సంఘర్షణ కారణాన్నైనాయి. హిట్లరు 10 తేదీ రాత్రి గావించిన ఉపన్యాసంలో ఈ ఆక్షేపణలనే దెలిపాడు కాని ముందుగా ఈ విషయాలు తెలిపితే జర్మనీ అడ్డుతగులకుండా వుండే దనే నమ్మకం ఎక్కువ.

ఇటలీ ఆక్రమణకు మిత్రప్యూహం

మిత్రసైనికాధికారులు ఒడంబడికపై సంతకములు జరిగిననాడే, పెద్దసైన్యమును సిద్ధము చేసి నాకలమీద వెక్కించి, బయలుదేరదీసిరి. పీనిలోకొన్ని ఇటలీ ఉత్తర భాగమునను మధ్యప్రాంతదవలెని ర్ణయము. మరికొన్నిటి గమ్యస్థానము ఇంకను దెలియలేదు. బహుశా కోర్సికా, సార్డీనియా దీవుల నాక్రమించుటగాని వాని యుద్దేశమై యుండవచ్చును. లేక, ఇటాలియను లాక్రమించియున్న గ్రీసు, యుగోస్లావియా దేశములలో దింపుటకు వా రుద్దేశించియుండవచ్చును. అచట దిగినచో- ఇటాలియను ప్రభుత్వ మంగీకరించిన మరతుల క్రింద అచట ఇటాలియను సేనలు ప్రతిఘటింపరాదు. జర్మను లీ విషయము తెలిసికొని సిద్ధమై వచ్చుటకు కొంతకాలము పట్టును. ఈలోగా మిత్రసేనలా ప్రాంతముల నిరాఘాటముగ నాక్రమించుకొనవచ్చును. ఇది యిటలుండ మరికొన్ని మిత్రసేనలు ఈనెల 3-వ తేదీన- అనగా ఒడంబడికపై సంతకములు జరిగిననాడే- మిత్రసేనలు కొన్ని ఇటలీ దక్షిణాగ్రమున దిగుటకు ప్రారంభించినవి. వానిని ఇటాలియనుసేనలు ప్రతిఘటింపలేదు. జర్మను ఉత్తరమున కుపసంహరించుకొనుటకు ప్రారంభించిరి. వారటులచేయక దక్షిణమునకు వచ్చినచో చాల ప్రమాదమునకు గురియయ్యెడివారు. ఇటాలియను ఒడంబడికమరతుకప్రకారము ఇటలీ నాక్రమించుటకుమిత్రసేనలుఉత్తరభాగమునందెచటనైన దిగియున్నచో-దక్షిణమున పోరాడుచున్న జర్మనుసేనలు తప్పించుకొని వెనుకకుపోకుండ మార్గము నడ్డగించి బంధించివేసెడివారు. కాని జర్మనులు ఉత్తరమున బలవత్తరమగు సేనలకేంద్రీకరించుటచే అట్టి అవకాశం తప్పిపోయింది.

ఇటలీ ఆక్రమణకు జర్మను ప్రయత్నాలు

ఈ ఒడంబడికఫలితముగ మిత్రసేనలు నిరవరోధముగ ఇటలీనంతను ఆక్రమింపగల్గిన యెడల జర్మనీస్థితి కడునిమ్నమై యుండెడి దనుటకు సందియము లేదు. కాని నాజీనాయకులు బడాగ్లియోను ఇటలీరాజును విక్టర్ ఇమాన్యుయల్‌ను పూర్తిగ నమ్మక తమ రక్షణపన్నాహములనుగూడ ఏమరకుండ పూర్తిచేసుకొనుచుండిరి. ఇందుకుగాను ఉత్తరఇటలీలోను, మధ్యఇటలీలో రోము ప్రాంతమునను బలమగుసేనల దెచ్చియుంచిరి. దక్షిణమున నేపిల్సుప్రాంతమునగూడ కొంతసేన నుంచిరి. బడాగ్లియోయును, మిత్రరాజ్యములను 8 వ తేదీన యుద్ధవిరామపు ఒడంబడికను ప్రకటించినంతనే, జర్మనులు ఇటలీని ఆక్రమించుటకు ప్రారంభించిరి. అంతకుపూర్వము అయిదు రోజులక్రిందట ఇటలీలో దిగుటకు బయలుదేరిన మిత్రసేనలలో కొన్ని మాత్రము నేపిల్సు మొదలగు దక్షిణ రేవులలో దిగినవి. కాని ఉత్తరప్రాంతమున కుద్దేశింపబడిన సేనలు మాత్రము సకాలమున వాప్రదేశములకు చేరుకొనినట్లు లేదు. అందుచే జర్మనులు రోము నగర పరిసరముల నన్నిటిని ఆక్రమించుకొనిరి. బడాగ్లియో మంత్రి రోమును వీడి ఎచటికో పోయెను. కాని ఆతని మంత్రివర్గము జర్మనీపై యుద్ధము ప్రకటించుటకు నిశ్చయించెనని వార్తలు దెలుపుచున్నవి. అది నిజమగునో, దక్షిణప్రాంతముతో సహా, ఇటలీనంతను జర్మను లాక్రమించి, ఫాసిస్టు నాయకుల నాయకత్వమున వేరొక ప్రభుత్వమును నెలకొల్పి, దానిపేరుతో పరిపాలించుటకు ప్రయత్నింపవచ్చును. మిత్రనాయకుల స్వాధీనమున నున్న ఇటలీ జర్మనీకి చాల ప్రమాదకరము. వారట్లు ప్రయత్నిస్తే ఇటలీయే బీకరమగు రెండవ యుద్ధరంగముగ తయారవుతుంది.

హిట్లరు 10 వ తేదీరాత్రి జర్మనుప్రజల కుగావించిన ప్రసంగమున, ఇటలీచర్యవలన సైనికముగ జర్మనీస్థితి కెట్టి ప్రమాదమును వాటిల్లలేదని నుడివెను. జర్మనీకి కొత్తగ మరి 4 లక్షల సేన కుపనిగలదనుటతప్ప, సైనికముగ జర్మనీస్థితి ఏమియు మారలేదనువిషయము నిజమే. ఇంతవరకును యుగోస్లావియా, గ్రీసు, అల్బేనియా, ఫ్రాన్సులయందు కాపలాయున్న ఇటాలియనుసేనలను నిరాయుధమొనర్చి, కొత్తజర్మనుసేనల నచట కాపలాయుంచుకొనుమన్నారు. కనుక ఇటాలియనుసేనలు పోరాడుట లేదనువిషయమును ఇటలీదక్షిణ భాగము తమ వశమైన దనుట తప్ప మిత్రరాజ్యములకు సైనికముగ నేర్పడిన గొప్ప అనుకూల్యమెద్దియు లేదు. జర్మను లీక లెగించి, దక్షిణ ఇటలీ గూడని పునరాక్రమించుకొనుటకు ప్రయత్నించి సఫలులైనచో తిరిగి యథాపూర్వమగు పరిస్థితు లేర్పడును. కాని జర్మనునాయకులందుకు సాహసించుట అనుమానము. అయినను నైతికముగమాత్రము, జర్మనీ కిది పెద్ద దెబ్బ. ఏమాత్రము విజయాశయమున్నను ఇటలీ ఇటలీయార్పియుండదు. జర్మనీ నాశ్రయించుకొనిన ఇతరదేశములుగూడ క్రమముగ నిటులనే జర్మనీనివదలి మిత్రరాజ్యముల చేరుట కెట్లుండును.

యుద్ధానంతర సమస్యలు

హెన్రీవాలసు ప్రసంగం

చికాగో, సెప్టెంబరు 11:—

చికాగోస్టేడియంలో అమెరికా ఉపాధ్యక్షుడైన హెన్రీవాలస్ మాట్లాడుతూ ఇల్లా చెప్పారు:— ఒంటెత్తుతనం కూడదు. దీనికి వెనుక స్వార్థం మిక్కుటంగా ఉంది. ప్రపంచంలో సుస్థిరమైన శాంతిని స్థాపించటానికి అమెరికా శ్రద్ధవహించవలసిందే ఆర్థికప్రభాస్వామం నిలువదని మనం గమనించకపోవటంవల్లనే రెండవ యుద్ధం వచ్చింది. పెరల్‌హార్బరు సంఘటనకు పూర్వం తగిన సన్నాహాలు చేసుకోక జర్మనీకి వర్తకరహస్యాలు తెలియనిచ్చినవాళ్లమయ్యాం.

సామాన్యమానవునికి సంబంధించిన ఏడు విషయాలు ముఖ్యంగా గమనించదగినవి. బెర్లిన్, టోక్యోలలో మనసేనలు పోయినపుడే శాంతిమరతులు చెబుదాం. స్వార్థపరులకు, గుత్తదారులకు శాంతిసమావేశంలో స్థానం ఉండరాదు. శాంతిస్థాపనకు అంతర్జాతీయసహకారం అవసరం. అంతర్జాతీయసంస్థే ధరలు నిర్ణయించవలెను. వెనుకబడ్డజాతులకు విద్యగరపవలెను. పూర్తిఉత్పత్తికి, నిర్మాణకార్యక్రమానికి, స్వేచ్ఛ, యుత్సాహాలకు తోడ్పడాలి. డాన్యూబ్‌పై పవర్ ప్రాజెక్టులు, ఇండియాలో ఇర్రిగేషను ప్రాజెక్టులు- చైనాలో వరదలను ఆపుచేసే ఏర్పాట్లు జరిపించాలి. ప్రతిదేశం సౌభాగ్యవంతంగావటానికి అవకాశం ఇవ్వాలి.

రామిరెజ్ ప్రభుత్వానికి ప్రమాదమా?

న్యూయార్కు, సెప్టెంబరు 12:—

రామిరెజ్ అధ్యర్యాన అర్జంటైనాలో నెలకొన్న ప్రభుత్వాన్ని కూలద్రోయటానికి శనివారం రాత్రి అర్జంటైనాసేన యత్నించెనని ఒక అనిర్ధారితవార్త జెబుతోంది. జనరల్ రావస్ రామిరెజ్‌ను బర్తరఫ్‌చేశాడట. బోనస్ అయిర్సురేడియో అదంతా అబద్ధమనీ పైగా ప్రభుత్వానికి సేనమద్దతు చేసిందని చెప్పింది.

తమిళం అభివృద్ధికి లక్షవిరాళం

కొట్టాయం, సెప్టెం 11:—

తిరువాంకూరు విశ్వవిద్యాలయంలో తమిళ పరిశోధనకుగాను కె. ఎ. ఎ. ఎల్. ఆర్. ఎం. అలగప్పచెట్టిగారు తమ కుమార్తె వివాహ సందర్భాన విరాళం ఇచ్చారు. నేవాసదనానికి హాస్టలు కట్టించి ఇస్తామన్నారు.

మిలానో, ట్యూరిన్‌లలో గలభా

మిలానో, ట్యూరిన్‌లలో కమ్యూనిస్టులు చెలరేగి అల్లరులు జరుపుతున్నారని శనివారంరాత్రి జర్మనురేడియో చెప్పింది.

భారత స్వయంనిర్ణయం

బ్రిటిష్ లేబరు యూనియను కాంగ్రెసు తీర్మానం

లండను, సెప్టెంబరు 11:—

భారతదేశంలో ప్రతిష్టంభనను అంతమొందించాలెనని నేడు పోర్ట్సులో జరిగిన లేబర్ యూనియన్ కాంగ్రెసు గట్టితీర్మానం ఒకటి చేసింది. భారతీయులే తమ భవిష్యత్తును నిర్ణయించుకోవాలని ప్రభుత్వం చెప్పింది బాగానే ఉంటనీ భారతదేశంలో తిరిగి స్నేహభావాన్ని నెరపుకోవలెననీ తీర్మానించారు.

కార్యాచరణకు మూడువిధానాలు సూచించారు. రాజకీయఖైదీలను వదలాలి. జాతీయప్రభుత్వాన్ని భారతీయులు స్వేచ్ఛగా స్థాపించుకోవాలి. భారతదేశానికి సంపూర్ణమైన వలసరాజ్యంహోదా నివ్వాలి.

రవాణా వర్కర్ల తరఫున ఎ. జె. హీల్ గారు మాట్లాడుతూ ఇప్పటి ప్రతిష్టంభన ఆట్టేకాలం ఉండటానికి వీల్లే దన్నారు. భారతదేశంలో తిరిగి రాయబారాలు సాగించాలి బ్రిటిషుప్రభుత్వమే ముందు కదలాలి. కార్మికుల ఓట్లకై నూతన భారతప్రభుత్వం నెలకొల్పబడాలి. జాతీయప్రభుత్వం ఎట్లా ఉండాలో వారి ప్రతినిధులే నిర్వచించుకోగలరు. పి. బెల్చర్, పొగాకువర్కర్ల తరఫున ఒక సవరణ తెచ్చారు.

బెంగాలుక్షుధార్తుల సహాయ్యం

రెండువేల పిల్లలకు ఆహారపు ఏర్పాటు

పూనా, సెప్టెం 11:—

బెంగాలులో తిండిలేని సుమారు 2000 పిల్లలను మహారాష్ట్రమునకు దెచ్చి అక్కడవారికి ఉచితముగా భోజనము పెట్టుటకును సాధ్యమైతే బెంగాలులోకష్టపడేవారికైద్య సహాయ్య మొసగుటకును సకల్ అను పూనాలోని దినపత్రిక బెంగాలు సహాయ్య నిధి నొకదాని ప్రారంభించియున్నది. ఈ కార్యమునకై కనీసం 5 లక్షల రూపాయలు వసూలగునని పత్రిక ఆశిస్తున్నది. తిండి లేని పిల్లలు సుమారు 800 మంది గల మొదటి జట్టు బెంగాలునుండి మహారాష్ట్రమునకు త్వరలోనే రానున్నది.

రైల్వేవర్కర్లకు హెచ్చుజీతాలు

దర్బాన్, సెప్టెంబరు 11:—

దక్షిణాఫ్రికాలోని భారతరైల్వేవర్కర్లకు హెచ్చుజీతాలు కోరటానికి ఒక రాయబార వర్గం రవాణాపభ్యుణ్ణి సోమవారం చూస్తుంది. మామూలువర్కర్లకు నెలకు 10 స్టర్లింగు ఇప్పించవలెనని ఇప్పుడిచ్చే 58 మొదలు 87 షిల్లింగులు చాలవని వాళ్లమెర. ఇదిగాక గృహసౌకర్యాలు సాలీనాజీతంపై 21 రోజులు సెలవు కోరుతున్నారు.

ప్రార్థనాలయం మూసేసారు

ఇస్తాన్‌బుల్, సెప్టెంబరు 11:—

సెంట్‌పీటర్సు కెథీడ్రల్ మూడురోజులు జాగ్రతకోసం మూసివేశారని వేటికన్ రేడియో చెప్పింది. తిరిగి రేపు తెరుస్తారు. కొన్ని కారణాలవల్ల అక్కడకు జనాన్ని పోనివ్వడం లేదు. అంత గందరగోళం జరుగుతూన్నా పోప్ ముఖ్యులకు దర్శనం ఇస్తున్నాడు.

వర్తకనౌకపై టార్పెడో దెబ్బ

బెర్న్, సెప్టెంబరు 11:—

హిందూమహాసముద్రంలో ఒక వర్తక నౌకపై ముందు ఫిరంగిగుండు కాల్చి, తరువాత టార్పెడుదెబ్బ తినింది. ఆనౌక మునిగిపోయింది. ఆస్ట్రేలియన్ రేవుకు 19 గురు రక్షితులు చేరుకున్నారు.

మౌంట్‌బాటన్‌కు ఆపరేషను

లండను, సెప్టెంబరు 11:—

ఆగ్నేయ ఆసియా సేనాధిపతి మౌంట్‌బాటన్‌కు పోలో ఆటలో చేతికి దెబ్బతగలటంవల్ల శస్త్రచికిత్స జరిగింది. ఆయన కోలుకున్నారు. మళ్లీ యథాప్రకారంగా పని చూసుకుంటున్నారు.

ఇటలీ లొంగుబాటు

వాషింగ్టన్‌పోస్టువ్యాఖ్య

వాషింగ్టన్, సెప్టెంబరు 11:—

వాషింగ్టన్ పోస్టు ఇల్లావ్రాస్తోంది:—ఇటలీ లొంగుబాటు జర్మనీకి సైతికంగానూ సైనికంగానూ గూడా తేరుకోలేని దెబ్బ. దీనిఫలితాలు ముందు ముందు ఇంకా బాగా తెలిసిరాగలవు. ఇటలీలో దక్షిణానికి జర్మన్లు అంటే సప్లయిలు చేరవేసుకొనే రైలుమార్గాలన్నీ మిత్రమండలి బాంబులకు గురి అయ్యేదారిలోనే వున్నయ్. పైగా జినోవా, మిలాన్, ట్యూరిన్, రోంవంటి పట్నాల్లో విరోధవైఖరి గలిగిన ప్రజలను ఎదుర్కొని శాంతిభద్రతలను నిలబెట్టడం గూడా జర్మనులకు ఒకపని అయిపోయింది.

60 ఏండ్ల వ్యక్తులు

స్టాకుహోం, సెప్టెంబరు 11:—

1884-1893 సం॥లలో పుట్టినవారంతా అనగా అరవై ఏళ్లవాళ్లంతా యుద్ధంలో చేరటానికి రావాలనీ, మిలిటరీ అధికారులకు తెలుపుకోవాలని జర్మను ప్రభుత్వం శాసించింది.

★ ఊళ్లో ముచ్చట్లు ★

పొట్టపొడిచినా అక్షరంముక్క లేని వాళ్లు మనదేశంలో చాలానుంది ఉన్నారని వాళ్లతో ఆశీకపర్యాయములు మేళ్వరరావు వాదించాడు. అనుటయేదనేను అన్నాను, పొట్టనిండా అక్షరంముక్కలుం శే ఆకలితీరుతుందా? అన్నంపెడుకులతో గాని, కూరముక్కలతో గాని కడుపునిండుతుందా? జనానికి పొట్టనిండా అన్నంపెట్టిన తక్కువ, ఆ నిరక్షరకుక్షులకు రెండుఅక్షరం ముక్కలుకూడా కడుపులో చేస్తామంటే గ్రహిస్తారు. ఉస్పత్రివాసికోడుకు వాడిపెంట పచ్చి తూలినాలిచేసుకుంటే సేగాని, కూడు నుడ్డ లభించదాయె. పాలెవాడికి కవ్వంతత చేతికి అక్కరకు వచ్చే పిల్లగాని, పిల్లవాడు గాని ఇంట్లోఉంటే, తన చేతపనికి చేయూ తగా ఉంచుకుంటాడుగాని బళ్లోకి పంపి స్తాడా? బళ్లోకి వెళ్లి "సా లె వాడు ఏమిచేయును? బట్టలు నేయును" అనే పాఠం నాచుకపుస్తకంలో చదివి నట్లిస్తే బాగానంటాడా? కడుపులో విద్యఉండాలి. అంటే నీనూదిరిగా కవిత్వం చెప్పవలెనం టావా? జేతపనిమాత్రం విద్య కాదం టావా? నీవు పద్యాలు అల్లుతానంటావు. వాళ్లు బట్టలు నేస్తామంటారు. పద్యాలు అల్లడానికి వ్యాకరణ సూత్రాలు, కావ్య లక్షణసూత్రాలు నీవు ఉపయోగిస్తావు. పాలెవాడు రాట్నంమీద తీసిన పత్తికూలు సూత్రాలతో బట్టలు నేస్తాడు. మన నూలు మనం తయారుచేసి, మనబట్ట మనం నేస్తే స్వారాజ్యం, స్వారాజ్యం కూడా వస్తుం దన్నాడు మహాత్ముడు. అన్నంవస్త్రం, బిక్షం, ఆయుష్కరంకూడా, దానివల్ల లభిస్తాయన్నాడు. ఇదే దేశానికి చాలా ముఖ్యమైన జేతపరిక్రమ. కాని, పద్యాలు అల్లడం అనేటటువంటి జేతపరిక్రమ, దేశం లోఎక్కువైనా తక్కువైనా ఆడిగేప్రభువు లేడు. బట్టలజేత పరిక్రమను కంట్రోలు చెయ్యడానికి గవర్నమెంటు శ్రద్ధవహించి పూనుకొన్నారు. కాని, కవులు తయారు చేసే పద్యాల ఉత్పత్తిని కేళంలో కంట్రోలు చెయ్యవలసిన ఆవశ్యకత ప్రభుత్వమువారికి లేదు. నీవు ఎంత కొప్పు నీళ్ళకువచ్చినా నీకడుపులో ఎంత విద్యఉన్నా, నీకడుపు లో అందరికన్నా ఎక్కువ అక్షరాలేఉన్న స్పటికీ, యీకాలంలో అక్షర లక్ష లిచ్చి పోషించే ప్రభువులు మాత్రంలేరు. దీనార టంకాల తీర్థమడించే దక్షిణాధీకులు లేరు. నీ కవిత్వంలో ఉన్న వాస్తవం గ్రహించి నీ ఖండకావ్యాలన్నీ అఖండంగా కొను క్కొని పోయేవాళ్లు మన దేశంలో ఎక్కు డగా వృద్ధి కావాలని నీకు కోరికగా ఉంది. జనానికి అటువంటి పెద్రివ్యామోహం కలిగితే నీకు వ్యాపారం బాగా సాగుతుంది. కాని, జనాని కేది జీవనాధారమా? పద్యా లంతే పట్టుబట్టలా? నవరసభరితమైన కవిత్వం అంటే, కాఫీహోటలు పిండివంటలా? మీ కావ్య కన్యకలు దేశంలో లేనియెడల బ్రహ్మ చారులకు ఇల్లిల్లు కావా? నిక్షేపమైన చేతిపనులు తేర్చుకుంటే, నిరక్షరకుక్షులైనా ప్రమాదంలేదు. "ధనమూర్జితంలెడి మార్గ మెంచి మది చింతనవీడు కామేశ్వరా!" అన్నాను.

కామేశ్వరరావు యీ మధ్య ఒకటి రెండు ఖండ కావ్యాలు వ్రాశాడు. ఇంటికి ఎవడు వచ్చినా "మాకావ్య కన్యకను చూ డావా" అని సంభాషణ ప్రారంభిస్తాడు. ఇంతకూ ఆయన కడుపులో ఏగురువుగారో ఏనాడో ఇన్ని బీజాక్షరాలు వేసి, బీజావా పం చెయ్యవలెనట్లనే, ఇతని గర్భంఫలించి నేటికి ఆయన పేరుమీదుగా యీ కావ్యసం తానం కలిగింది. కాని, ఇతడు పేర్చుకొన్న కవిత్వంలన్ని ఎప్పుడూ యీవిధంగా అవి పిల్లలే పుట్టుతున్నారుగాని, సంపాదించి పెట్టగల మొగసంతానం కలగడంలేదు. కాని, యీ కావ్యకన్యకలను ఎవరికైనా యిచ్చి కన్యాదానం చేస్తే కన్యాపుణ్యం

తూకములో 14 పౌనులు హెచ్చియున్నాను.

"మహాశక్తిదాత"యొక్క అద్భుతశక్తి

కాంగ్రెసుయొక్క సిఫార్సులు

"బాధపీడితులైనవారి కందరికి దీనిని సిఫార్సు చేయవలసినదిగా పాఠకులను కోరుచున్నాను." —కాంగ్రెస్, దిల్లీ.

సరా:—యీక్రింది వ్యాసమునుగురించిగాని లేక దానిలో ప్రకటించిన యోగ్యతాపత్రములయొక్క సత్యాసత్యములగురించి గాని యేవిధమైన సందేహమున్నయెడల వారు సహజపోస్టుమూలని మా ప్రధానకార్యస్థానమునకు విచ్చేసి అన్ని విషయములలోను సందేహానివృత్తి దేనుకొనవలెను. (పబ్లిషర్)

కొలకికొలనుక్రిందట పండిట్ బాబూర్ దత్ శర్మ వైద్యభూషణునకు, భవాల్ పూర్ నవాబుయొక్క మామగారగు ఖలీఫాహుయత్ మొహమ్మద్ ఖాన్ గారికిని జరిగిన సంభాషణను "దేశ ఉపకారక్," యిటీవల ప్రకటించింది. ఒక సుపరిగొల్లవాడు కృష్ణాతీరాండల యందు వసించు మహాత్మ రత్నగిరి తనకు ప్రసాదించిన ఔషధమును పొరబాటున ఒకేసారి పుచ్చుకొననియు, దానిఫలితంగా అతడు మూడు వివాహములను చేసుకొననియు ఖాన్ గారు శర్మతో చెప్పినట. శర్మతో ఆ మహాత్ముని దర్శించినదరు ఔషధముయొక్క ప్రక్రియను తెల్పుకొనగల్గెను. పేరుకూడ యీ ఔషధమును ఆ ప్రక్రియ ప్రకారమే తయారుచేసి, నిరాశచెందిన పలుకొలది వ్యాధిగ్రస్థులకు వాడితిమి.

దానిని వాడినవారు తమకు రెండుదినములలోనే సత్తువ, ఆరోగ్యము చేకూరినదని తెలియపర్చిరి. ఇంద్రియనష్టము, నపుంసకత్వము, నాలిపోవుట, ఆకలి లేకపోవుట, ఉబ్బసము,దగ్గు, కంటిపార, రొమ్ముపడిశము, లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులు, అతిమూత్రము వగైరాలన్నూ, స్త్రీల ల్యుకోరియా వ్యాధికిన్ని రామబాణంవలె పనిచేయును.

పి. ఆర్. కే. యస్. వి. ఎం. బి. యస్. యి., సూపరింటెండెంటు, పెరియార్ డాం జాక్విల్లా (మద్రాసు) మహా శక్తిదాత వాడుటవల్ల నాటుమందులలో తనకుగల అపనమ్మకము పోయినదని సూకము 12 పౌ॥లు హెచ్చునియు తెలిపిరి. రంగూన్ లోని కే. కే. దత్తగారికి చిరకాలముగానున్న మూలవ్యాధిపోయెను. భోపాల్, రాబక్సు, బాలాకండ్, యీ ఔషధము మరణించుచున్న యెడలని ప్రాణమును కాపాడెనని తెలిపిరి. బరేలి యందలి ఆర్. యస్. గారికి అతిమూత్రవ్యాధి నిమ్మళించెను. ఆక్రికాలోని ఆర్. యస్. నందన్ గారు ప్రపంచమున దీనితో సమానమైన ఔషధములేదని వ్రాసిరి.

పైవారుగాక, కాశ్మీర్ యొక్క గవర్నరు, కే. బి. సి. షాన్. కుసిమహమ్మద్, రాజాబహదూర్ ఆఫ్ కాలింపూరి స్టేట్, కొమరలగువారు మహాశక్తిదాతను వేనోళ్ళపొగడి యున్నారు. దాని ప్రక్రియమాత్రముతో ఇండియాగవర్నమెంటువద్ద రిజిస్టరుకాబడియున్నది.

తయారుచేయు విధము:— 20 తు॥ స్వచ్ఛమైన ఉక్కుపొడి, 1 తు. స్వచ్ఛమైన తెల్ల నాణ్యి, 1½ మామ భీమసేని కర్పూరము ఘృతకుమారి రసంలో కల్పినూరి 5 శేర్ల పిడకలతో పుటము వెయ్యవలెను. దానిని ఒక తులం హరతాళవర్కి, 1½ మామ భీమసేని కర్పూరముతోకల్పి నూరి మరల పైవలెనే పుటము చేయవలెను. మూడవసారి ఒకతులని శుద్ధిచేసిన పాదరసము, 1½ భీమసేని కర్పూరము మామచేర్చి నూరి నాల్గవసారి ఒక తులి స్వచ్ఛమైన గంధకామ్లసారం, 1½ కర్పూర్ భీమసేని మామచేర్చి పుటము వేయవలెను. మరల పైనాల్గువిధములు తిరిగి నాల్గేసిసార్లు చేయవలెను. అనగా మందును మొత్తము 16 సార్లు పుటము పెట్టవలెను. దానిని ఎండబెట్టి, సరికిసరి "ఇంద్రబాధు" చేర్చి, ఒక ఇనుప పెనమునీద కాల్చి, "ఇంద్రబాధు" మసిని తీసివేసి, మందును మెత్తనూరి, తర్వాత ఒకకుండలో పెట్టి భూమిలో లోతుగా పాతిపెట్టి నాల్గుమాసము లుంచిన పెనుక తీసి ఉదయం ½ రతి, సాయంత్రం ½ రతి చొప్పున ఔషధమును రోగమునకు తగిన రీతిగా 40 దినములు సేవింపవలెను. ఇతర వివరములు తెలిసికోనగోరువారు రు 0-1-3 పోస్టు బిళ్లలు పంపుడు. 80 మోతాదులు (40 రోజులకు) రు 5-14-0 (ప్యాకింగు పోస్టేజిచేర్చి). విదేశములందు తెప్పించుకొనువారు అర్డరుతోపాటు 12 షిల్లింగులు మనియార్డరు ద్వారాగాని, లేక పోస్టలో అర్డరు ద్వారాగాని పంపవలెను.

The Manager,
Shyam Chakra Karyalaya (Regd).
No. 407, Cawnpore (U. P.)

H. O. Shahjahanpur.

Our Agents:—
1. Mr. Raghubir Singh, Sri Guru Nanak Aushadhalaya, Dashasmed Ghat, Benares City.
2. Pt. Nathu Ram Sharma, Maharishi Ayurvedic Karyalaya, Khari Pooli, Delhi.

మా ఔషధము పోలిక యితర నకలు మందులకు మోసపోకుడు.

జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

వారఫలాలు

దైవజ్ఞులు శ్రీ రాచమాడుల ఆంజనేయులు

నెవెంబరు 13-తేదీ మొ॥ 19-తేదీ వరకు

[లగ్నరాశులకు నక్షత్రాన్ని, చంద్ర (గోచార) లగ్నములు సమచరించి గ్రహించునది, దశాభుక్తుల సమచరించి ఫలితములు చూచునది ఇవి పరమ ప్రమాణములని నెంచదగినవి.]

ఈవారంలో ఆరోగ్య, ఆర్థికపరిస్థితులు సమారుగా వుంటవి. వృత్తివ్యాపారాలు నిర్విఘ్నంగా సాగుతవి. ఫలితంమాత్రం 16 నుండి కొంచెం తగ్గుతుంది. ముఖ్యచరిపాట్రాలు 16 నుండి కొంత లాభకరం. ప్రయాణం తలపెట్టవద్దు. ముఖ్యబంధువులతో సద్భావాలు కలుగుతవి. స్త్రీలకు తల పెట్టవద్దు. పాతలెక్కలు ముగించుటకే పోతారు. 13,14 ప్రయత్నంవల్ల లాభం.

వృషభం

(కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు)

ప్రస్తుతం శుభ, శని స్థితివల్ల మీరు ఏ కార్యం తలపెట్ట ప్రయత్నించినా, నెరవేరకయుండడానికి, ఆపుదలకూ అన్నివిధాలా ఆటంకాలు కలుగుతవి.

ఈవారంలో గృహవృద్ధిప్రయత్నాలు సాగవు. ఆరోగ్య, ఆర్థికపరిస్థితులు యథాప్రకారం. ఉద్యోగపరిస్థితులు కొంత లాభకరం. ప్రయాణం తప్పనిసరియైతే కాని వద్దు. స్త్రీప్రయోజనకరం కొంతలాభకరం. 15,16 శుభవార్త, సంతోషం.

కర్కాటకం

(పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేష)

ఈవారంలో మీవృత్తి వ్యాపారాల్లో నౌకరీ ఉద్యోగాల్లో 16 నుండి అభివృద్ధి కలుగుతుంది. అనవసర సందేహాలకూ, చలాలకూ లోబడక కలిగే అవకాశాన్ని వినియోగించుకోండి. డబ్బు చలామణికి కొంత చిక్కుకలుగుతుంది కాని సర్దుకో కలుగుతారు. ప్రయాణం సాగదు. స్త్రీప్రయోజనకరం తల పెట్టవద్దు. 18 19 శుభవార్త. ఉత్తరాలవల్ల లాభం.

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదం)

ఈవారంలో 10 నుండి మీవృత్తివ్యాపారాలు ఈవారంలో ముఖ్య కార్యక్రమానికీ, వృత్తివ్యాపారాలకూ 15 నుండి అటంకం, కొలనిలంబం కలుగుతూయుంటుంది. పట్టుదలతో సాగిస్తేనే కాని నెరవేరవు. డబ్బు సహాయంచేస్తానన్నవారు వెనక్కు తగ్గుతారు. సామాజికకార్యాలకు ఆటంకం కలుగుతుంది. ప్రయాణం 16 తర్వాత సాగదు. పరిశోధనాప్రయత్నం అనుకుంటుంది. విలాసవిహారాలకు డబ్బు ఖర్చుచేస్తారు.

కన్య

(ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు)

ఈవారంలో లగ్నంలో లగ్నాధిపతి వక్రం వ్యయాధిపతి ప్రవేశంవల్ల ప్రయత్నాలు, పరిష్కారాలూ అనుకూలం అయ్యేటట్లే కన్పిస్తూ వెనక్కు జరుగుతూయుం టవి. సహాయం చేస్తానన్నవారు సమయానికి రాలేకపోతారు. ప్రయాణం 16, 17 లాభకరం. ఉద్యోగం, సామాజికకార్యాలు, ఉత్సాహంతో నడుపుతారు. సమయస్ఫూర్తి తగ్గుతుంది.

తుల

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈవారంలో 16 నుండి వ్యయంలో రవి ప్రవేశంవల్ల తలపని తలంపుగా ఖర్చులు పైపడతవి. ముఖ్యపరిష్కారాలూ, స్త్రీప్రయోజనమన్తాత్కాలికంగా అవసరమవుతుంది. వృత్తివ్యాపారాలూ, ఉద్యోగం ఉత్సాహంతో నడవవు. స్త్రీప్రయత్నాలు లేకుండా తల పెట్టవద్దు. కుటుంబస్థితి మేలుగా వుంటుంది. 18,19 ప్రతికూలతతో రాశి, శుభవార్త.

వృశ్చికం

(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ.)

గతవారంలో కన్నా ఈవారంలో పరిస్థితులు కొంత ప్రోత్సాహకరంగా కన్పించవచ్చును. అయినా త్వరపడి పెద్ద ప్రయత్నాలుకాని ముఖ్యపరిష్కారాలు కాని తలపెట్టడం మంచిదికాదు. ఆరోగ్యం సామాన్యంగా వుంటుంది. కుటుంబంలో, మిత్రులతో అభిప్రాయభేదాలు కలుగుతవి. సమాజంలో మానంగా గడపడం మేలు. ప్రయాణం నిలుస్తుంది. 17, 18 శుభవార్త. 13 తృప్తి, సౌఖ్యం.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా)

ఈవారంలో 16, 17 లో మీపరిస్థితులను గమనించడంవల్ల ముందుముందు మీరు మీవృత్తివ్యాపార, ఉద్యోగాల్లో ఏలావడు శుభవార్త.

రేడియో సమీక్ష

ప్రత్యేకం ఆంధ్ర గాయకుల సభీమునిం చక పోతే మానిరి. రేడియోవారు తా మాహ్వానించిన ఆంధ్రవిద్వాంసులకు అన్యాయం జరుగుకుండా చూడవచ్చు గా. కాన్నీ నెల్ల క్రితం ఆంధ్రవిద్వాంసులకు గంటా, గంటంపావు కచేరీ కార్యక్రమాలు, ఒకటి రెండు ఏర్పాటు చేశారు. రేడియో వారి దృక్పథం కొంతవరకు మారిందేమో నన్న ఆశ కలిగింది అప్పట్లో.

కాని, అంతలోనే రేడియో అధికారుల మనస్తత్వంలో మార్పు వచ్చేశింది. తిరుచినాపల్లినుంచి 'రికార్డు' చెయ్యబడినీ, మద్రాసులో చే ప్రదర్శించబడనీ, ఒకటోతరగతి విద్వాంసుల కచేరీలే గాకుండా, ఇంతకు పూర్వం అప్రకర్షులుగా వున్న అరవగాయకులచేత కూడా గంటసేపు పాడిస్తున్నారు రేడియో. మంచిపద్ధతే. ఎప్పుడూ పెద్దవాళ్లకూ, పేరున్నవాళ్లకు మాత్రమే పెద్ద కార్యక్రమాలిచ్చేట్టుంటే, అంతకో మెట్టు కింద నుండే వాళ్లు పైకొచ్చే దెన్నటికి? ఐతే, ఈ అవకాశాలు ఒక్క ఆంధ్రేశరులకేనా? ఈ క్షేత్రంలో చేరగల ఆంధ్రగాయకులు కొందరు గాకపోతే కొందరైనా వుండరూ? అలాంటివారిని రేడియో అధికారవర్గం పుచ్చుకోవచ్చును.

ఆదినుంచీ ఈలోపం జరుగుతూనే వుంది.

మరొక్క సూచనకూడా. తెలుగువారి కచేరీలను జంత్రగాత్రాలు అన్నీ తెలుగువారి చేతనే కావుండా, గాత్రానికి ఒక తెలుగు విద్వాంసుణ్ణీ ఆహ్వానించినప్పుడు, పక్క వాద్యాలకు సుప్రసిద్ధులైన ఒక ఆంధ్ర విద్వాంసుణ్ణీ జతచేయవచ్చు. ఇందువల్ల ఆనేకప్రయోజనాలు ఒనగూడుతవి. ఉత్తమగాయకులు పక్కవున్నప్పుడు తమ ప్రావీణ్యం యావత్తూ ప్రదర్శించి శ్రోతలను పెల్పించాలనే వుత్సాహం, కుతూహలం, విజిగీష ప్రదర్శనలలో కలగటం సహజం. పాండిత్యప్రకర్షకోసం, యెక్కువగా పాటుపడతారు కూడాను. ఇంతేగాక, ఒక్కొక్కరి సంప్రదాయాలనూ, బాణీలను, పద్ధతులనూ రెండవవారు గ్రహించి, అలవరచుకోటానికి చక్కటి అవకాశం కలుగుతుంది. ఇందువల్ల కళ సాయిదాయకంగా అభివృద్ధి చెందుతుంది. దక్షిణదేశగాయకులకు పక్కవాద్యాలు వాయించగలవారు ఆంధ్రులలో లేకపోలేదు. అలాగే దాక్షిణాత్యుల పక్కవాద్యాలతో పాడగల గాత్రపాటకులు ఆంధ్రులలో ఎందరో వున్నారు. మద్రాసునగరంలో వున్న సంగీతసభలవారు దేవరూ ఇలాటిసమ్మేళనానికి పూనుకోటం లేదు. వ్యాపారదృష్టితో కచేరీలు ఏర్పాటుచేసే సంగీతసభలవారికి సాధ్యంకాని ఈపనిని కళాభ్యుదయాన్ని కాంక్షించే రేడియోవారైనా చేపట్టవచ్చునా? ఎంతటి విద్వత్తు కలవారైనా తెలుగువారి కచేరీలకు పక్కవాద్యాలు సరైనవి అమరటం లేదు. అనిమచ్చి ఈలోపం జరుగుతూనే వుంది. ఇంతవరకూ రేడియో వారిలోపాన్ని సవరించలేదు.

నిదర్శనంగా ఈమధ్యనే జరిగిన ఒక ప్రదర్శనాన్ని మాచించవచ్చు. ఈనెల చుట్టలనిర్యాణం గ్రహించకలుగుతాయి. ప్రయాణోద్యోగంలో అభివృద్ధికలుగుతుంది. భాగ్యరాజ్యాధిపతులకయితే భాగ్యంలో ఉద్యోగవృత్తులలో ఉత్తరోత్తరా లాభించకపోదు. ప్రయాణం వద్దు. 14, 15 శుభవార్త.

మకరం

(ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1,2 పాదాలు)

ఈవారంలో 16 నుండి కొంతలో శుభరవులు కొంచెం పట్టుదల, శ్రద్ధ వహిస్తే, ముఖ్యవృత్తులలో లాభం కలిగిస్తారు. భాగస్థులతోటి, వ్యాపార లేమీ పెట్టుకోకండి. చెరువుకు అటంకంకలుగును. ప్రయాణం నిలుస్తుంది. విద్యల ఆరోగ్యానికి ఆశ్రమపడవలసివస్తుంది. స్త్రీప్రయోజనం లాభకరం. 14 తలనొప్పి. 16 శుభవార్త.

కుంభం

(ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వభాద్ర 1, 2, 3, పాదాలు)

ఈవారంలో వృత్తివ్యాపారాల్లో అభివృద్ధికారణాలు అవకాశం కలుగుతవి, ఆరోగ్యం 18 నుండి కొంత తగ్గుతుంది. వ్యాపారంలో జాగ్రత్త అవసరం. కుటుంబంలో అభిప్రాయ భేదాలకు అవకాశం వుంది ప్రయాణం 13, 14 తప్ప సాగదు. నమ్మిన ఆప్తులే అపనిందకు కారకులౌతారు. ఆనవసరవ్యయం కలుగుతుంది కాని సరదాగా కాలం గడుస్తుంది.

మీనం

(పూర్వభాద్ర 4 పాదం, ఉత్తరభాద్ర, రేవతి)

ప్రస్తుతం మీలగ్నాధిపతికీ, కుటుంబాధిపతికీ మధ్య క్రూరగ్రహబలం మీతలంపులు నెరవేరనీయదు. వ్యాపారవృద్ధికి అవకాశాలు కలుగుతాయికాని అవకాశంవినియోగించుకోలేకపోతారు. ప్రయాణం 15 నుండి లాభకరం. పాతలెక్కలు చూచుకోడానికీ, స్థిరాస్తిపరిష్కారాలకూ వారాంతంలో బాగుంది. 18, 19 ప్రతికూలతతో రాశి, శుభవార్త.

పుస్తకం చూచి నివసించంగానే వుందిగాని, సంభాషణల్లో పహజత్వం ఏమాత్రం కనిపించలేదు. సంభాషణల్లో కొంచెం స్వనీ, వ్యంగం మొదలైన అలంకారవిశేషాలుండే ఇలాటివచనలను ప్రదర్శించేప్పుడు, రచయిత అభిప్రాయం గ్రహించి, పాత్రపోషణ చెయ్యగలవాళ్లను మాత్రమే అందుకునియోగించాలని రేడియోవారికి నాసలహా. (ఆనంద)

నోటీసు

తి. 17-10-1883 తేదీ నెం. 4039 రుగల ప్రభుత్వపు వుత్తరవులోని 7 వ విధి ననుసరించి జారీచేయబడినది.

శ్రీ పశ్చిమ గోదావరిజిల్లా బోర్డు వారికి చెందిన పశ్చిమ గోదావరిజిల్లా బాదంపూడి గ్రామంలోని రీ సర్వే నెం. 188/1 రులో యం. 8.67 సెంట్లు విస్తీర్ణముగల భూములు 1943 సం॥రం సెప్టెంబరునెల 15 వ తేదీ మధ్యాహ్నం 3 ఘంటలకు తాడేపల్లి గూడెం లోకలుఫండు సత్రంవద్ద శ్రీ పశ్చిమ గోదావరి జిల్లాబోర్డు ఇంజనీరు గారివలన బహిరంగముగా వేలము వేయబడునని యిందుమూలముగా తెలియచేయడమైనది.

సరా:—పాటలో పాల్గొనదలచినవారు పాట తేదీ మందుగాని పాట కాలమందుగాని శ్రీ పశ్చిమ గోదావరి జిల్లాబోర్డు యింజనీరు గారివలన మిగతా షరతులను తెలుసుకొన వచ్చును.

పశ్చిమ గోదావరి ఇంజనీరుఆఫీసు, ఏలూరు. 27-8-43

(సం) యన్. టి. జ్ఞానప్రకాశం,

రెడ్డి అండ్ కో, (రిజిస్టరు)వారి

కుష్టు - సుఖ - చర్మ బొల్లి -

ఔషధములు ఏల ప్రశస్తమైనవి? 22 సంవత్సరముల అనుభవముండుటచే, ఇట్టి దీర్ఘవ్యాధులకు పెట్టుబడిపెట్టి కనిపెట్టి, పేదవారిచేత లోనులను ఆరోగ్యవంతులుగా చేయుటచే.

వివరములకు:— రెడ్డి అండ్ కో, (రిజిస్టర్డు) గోపాలపురము, (పయా) కంబం, తూ॥గో॥

రూ. 3,000 గెల్వండి

గవర్నమెంటు రిజిస్టర్డు నెం॥ 1055 కాంపిటీషను F.

రూ 2,000 లు ప్రథమ బహుమతి, మద్రాసు ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు లిమిటెడ్‌లో వుంచిన మా సీల్డు సొల్యూషనుతో సరిగానుండు ఆలోకర్షక చతురమూలు పంపినవారికి. రూ 750 లు రెండవ బహుమతి, మొదటి వరుస రైటుగా పంపినవారికి, రు 250 లు మూడవబహుమతి, యొక్కవ యెంట్రీలు పంపినవారికి యివ్వబడును.

ఆఖరు పోస్టింగుతేది 24-9-43 ఫలితముల తేదీ 5-10-43

38

	12	

ఈ చతురమునలో 0 మొదలు 24 వరకుగల సంఖ్యలు వాడి అడ్డము, నిలువు, మూలగానూ వేసి కూడినచో 38 మొత్తము రావలెను. ఒక చతురములో ఒకసంఖ్య ఒక్కసారి మాత్రమే వాడవలెను. ప్రవేశ రుసుము మొదటి చతురమునకు రూ 0-8-0. ప్రతి 3 చతురమూలు రూ 1 మాత్రమే.

నిబంధనలు:—ఈ చతురమూలు తెల్ల కాగితముమీద వేసి పంపుకో వచ్చును. ప్రవేశ రుసుము మనియార్డరు ద్వారా గాని క్రాసు చేయని పోస్టల్ ఆర్డర్లద్వారాగాని పంపవలెను. చతురమూలతో మనియార్డరు రశీదును, ఫలితములకై చీటి అంటించిన మీఅడ్రసు వ్రాసిన ఒక కవరును జతపర్చవలెను. సొమ్ము పంపకుండా చతురమూలు పంపిన అచతురమూలు కేన్సిల్ చేయబడును. రు. 3,000 కంటె తక్కువ మొత్తము వచ్చిన, బహుమతుల మొత్తములు దాని ననుసరించి తగ్గింపబడును. ఈ కాంపిటీషనుకు సంబంధించినవాటికి మేనేజరుగారి తీర్పు అంతిమమైనదిగాను చట్టబద్ధమైనదిగా వుండునని తెలుసుకోవలెను. ఈ నిబంధనలను పూర్తిగా అనుసరించువారే యిందు పాల్గొనవలెను. ఇందుకు సంబంధించి పుత్తరప్రత్యుత్తరములు జరుపబడవు. మీపేరు, ఎడ్రెసు ఎంట్రీలోని అంకెలు ఇంగ్లీషులోనే వ్రాయుము. పోటీదార్లు కవరువెనుకవైపున తమ ఎడ్రెసు, పోటీ నంబరు, పంపిన ఎంట్రీలసంఖ్య తెలుపవలెను. చతురమూలు, మనియార్డర్లు ఈక్రింది అడ్రసుకుపంపవలెను.

కీ సొల్యూషన్ No. D.

7	15	8
11	10	9
12	5	13

ప్రభాత్ ట్రేడింగు కంపెనీ, (ఎ. పి.)
16, సుంకురామచెట్టివీధి,
తపాలాపెట్టె నం॥ 4, మదరాసు.

ఈ మంచి అవకాశాన్ని వినియోగించుకొనండి.

విడువని అవసరము!

గుడ్డ తునకలు

సరకు కొద్దిగా మాత్రమే ఉన్నది!

గుడ్డలకంట్రోలు, యుద్ధ ప్రస్తుత మార్కెట్టుపరిస్థితులను సమూలాలోచించుకొని, మా కంపెనీవారు యీమధ్యనే నుడ్డతునకల రేట్లను పూర్తిగా తగ్గించివారు. ఇట్లాంటి అవకాశం మళ్లీ లభించదు. అంతేగాక దిగువ తెలిపినవరలకు, యీ సరకులు మీ కెప్పుడూ దొరకవు. ఈవిషయం గమనించి లాభాన్ని పొందండి.

ఈ దిగువ సరకులుమాత్రమే నిల్వయున్నవి. ఆర్డర్లు వరుసవారీగా సరకు సరఫరా చేయబడును. మీవంతు వచ్చేసరికి సరకు అయిపోతే, మా పూచీ లేదు. అందుకనే, మీ ఆర్డరు వెంటనే పంపుకోవాలి.

ఎం. బి. స్పెషల్ మిక్సు 431:—నవీన ఫ్యాషను, డిజైను గల పెద్ద పెద్ద తుంపులు ఇందులో గలవు. మొరాకోస్, జార్జెట్, బోస్కీ, సటిన్, టఫేటా, సూపర్, జిల్-కిప్యాస్, పాప్లిను, పిన్‌టు, జాకర్, వాయిల్, లంగాక్లాత్, ముస్లిన్, చొక్కాగుడ్డ, జీన్, ట్వీల్ మొదలైన సిల్కు, నూలుగుడ్డలు కలవు. ఇవిగాక యీదులో చీరలకు, సూటులకు పనికివచ్చే తుంపులకూడ వున్నవి. తునకలు 2 నుంచి 15 గజాల పొడుగు వరకు వుండును. బెల 200 పౌ॥ రు. 1200/-, 100 పౌ॥ రు. 600/-, 50 పౌ॥ రు. 300/-, 20 పౌ॥ రూ. 122/-లు.

ఎం. బి. కాటన్ మిక్సు నెం. 432:—ఇందులో నూలుక ప్లీనుడ్డ లుండును. పాప్లిను, చిన్‌టు, జాఫర్, వాయిల్, ముస్లిన్, లాంగ్‌క్లాత్, చొక్కాగుడ్డ, కోటుగుడ్డ, క్రమక్, జీన్, ట్వీల్-షీటింగ్ వగైరాలు వుండును. ప్రతిముక్క హాండ్సమైనది అందమైన డిజైను కలది. పొడవు 2 నుంచి 20 గజాలవరకు వుండును. బెల 200 పౌ॥ రు. 600/-, 100 పౌ॥ రూ. 300/-, 50 పౌ॥ రూ. 152/-, 20 పౌ॥ రూ. 62/-.

స్పెషలు నూలు మిక్సు నెం. 444:— ఇందులో నూలు కలిసినవి కలవు, పాప్లిను, చిన్‌టు, జాఫర్, వాయిల్, ముస్లిన్, లాంగ్‌క్లాత్, చొక్కాగుడ్డ, కోటుగుడ్డ, క్రమక్, జీన్, ట్వీల్-షీటింగ్ వగైరాలు కలవు. ప్రతి తుంపు హాండ్సమైనది. మంచి డిజైను గలది. 2 నుంచి 20 గజాలవరకు పొడవుకలదు. బెల 200 పౌ॥ రూ. 686/-, 100 పౌ॥ రూ. 344/-, 50 పౌ॥ రూ. 173/-, 20 పౌ॥ రూ. 70/-.

సరా:—ప్రతిపర్చరులో కనీసము, వాల్లవసంతు ఖరీదును ముందుగా పంపవలెను. మిగతా మొత్తము వి.పి.పి. లేక బ్యాంకుద్వారా వసూలుచేసుకొనబడును. ఆర్డరు పంపుకునేముందు దిగువ అడ్రెసును బాగా గమనించి పంపుకొనుడు.

MAISHI BROS.,
Whole Sale Cut-Piece Merchants, 73, Mirza Street, Bombay No. 3

బెంగాల్ నాగపూరు రైల్వే కంపెనీ, లిమిటెడ్.

(ఇంగ్లాండులో స్థాపితము)

వర్తకులకు స్టేషన్లవద్ద వాగనులు సప్లయిచేయుట.

యెవరివల్ల యేవిధంగా కంట్రోలుచేయబడుచున్నది.

ప్రస్తుత పరిస్థితులలో వాగన్లు పంపకము ఏర్పాటుల విషయమున వ్యాపారస్థుల పండే హాలను నివృత్తిచేయు నుద్దేశ్యముతో వారికి తెలియజేయునదేమనగా ప్రతిస్టేషను యొక్క ఎనుమతిసాధ్యముల ననుసరించియు వివిధ అధికారబృందములు అప్పుడప్పుడు విధించే నిబంధనలు, నియమముల ననుసరించియు, పాక్షికముగా పరిశీలించి ముందుగా డిస్ట్రిక్టు ట్రాన్సపోర్టేషన్ ఆఫీసర్లు అలాటు మెంటుచేయనిదే వాగన్లను సప్లయి చేసే అధికారం స్టేషనుమాస్టర్లకు లేదు.

యుద్ధపరిస్థితులవలన ఇతరకాల ఎనుమతులు మితపరుపబడుటచేత యీ రైల్వేపై, యెక్కువ రవాణాలుచేసే బాధ్యత పడిందని ప్రజలు గ్రహించవలెను. అందుమూలాన, మిలిటరీ, సివిలుకు అవసరమైన ముఖ్యసరకుల ఎనుమతులు సక్రమంగా జరుగుటకు మాత్రమే వాగన్ల సప్లయి కంట్రోలు చేయవలసి వచ్చినది.

ఈనిమిత్తం, ముఖ్యమైన సరకుల ఎనుమతి దిగుమతులకు ఆధిక్యమిచ్చుటకుగాను, ప్రాముఖ్యాన్ననుసరించి, సరకులలో ఐదు గ్రూపులుగయున్న ఒక ప్రయారిటీ లిస్టును యీ రైల్వేవారు తయారుచేసియున్నారు. ఆసమయంలో ఆ మలులో నున్న నిబంధనల ననుసరించి లభ్యమైన వాగనులు యీ లిస్టువారీగా సప్లయి చేయబడును. ఈ లిస్టునకలు ఒకటి ప్రజలకు తెలియగలందులకు రైల్వే స్టేషన్లవద్ద నుండును.

స్టేషన్లవద్దచేయవలసిన మొదటిపని-ఇండెంటు -

సరకులను ఎనుమతిచేయగోరువారు వాగన్ల కొరకు దాఖలు చేసుకొన్న తమ దరఖాస్తులను, ఇండెంటు పుస్తకములో చేర్చించుకొనవలెను. సదరు పుస్తకము ప్రతి గూడ్సు బుకింగు స్టేషనులో ఉండును. ఒక్కొక దరఖాస్తుకు ఒక్కొక పేజీ వుపయోగించబడును. ఆ పేజీలకు మెషినుతో వరుస నెంబర్లు వేయబడియుండును. ప్రతి పద్దుకు ఒక రసీదు యివ్వబడును.

వరుస నెంబరు వారీగా యీ దరఖాస్తులు ఒక రిజిస్టరునందు, క్లుప్తముగా వ్రాయబడియుండును. అవి ప్రజలు పరిశీలించుకొనుటకు లభించును.

యేకస్టైనరయొక్క దరఖాస్తు అయినను తిరస్కరింపబడినచో, అతడు స్టేషను మాస్టరు తెలిపిన సంజాయిషీకి తృప్తిపడనియెడల, అందుకు సంబంధించిన డిస్ట్రిక్టు ట్రాన్సపోర్టేషన్ ఆఫీసరుగారికి వ్రాసి తెలుసుకొనవచ్చును.

అలాటుమెంటు (డిస్ట్రిక్టు అండ్ కంట్రోలు) ఆఫీసువల్ల

ప్రతిరోజు ఇండెంట్లు రావటంతోటే స్టేషనుమాస్టరు తన కవసరమైన వాటి జాబితాను టి. 570 ఫారంలో వ్రాసి డిస్ట్రిక్టు ట్రాన్సపోర్టేషన్ ఆఫీసరుగారికి దాఖలు చేసుకోవలెను. వారుదానిని జాగ్రత్తగా పరిశీలించి వాగన్లు అలాటు చేయుదురు. అలాటు మెంటులను కంట్రోలు టెలిఫోనుద్వారా స్టేషన్ మాస్టరుకు తెలుపబడును. మరియు స్టేషనుమాస్టరునకు వారాసు చేయబడే సదరు ఫారంయొక్క నకలు ప్రకక్షను టెలిఫోనులో చెప్పినదానిని వృద్ధపర్చుచు వ్రాసి పంపబడును.

స్టేషనుమాస్టర్లు ఈ అలాటు మెంటులను బట్టి వాగనులు సప్లయిచేయు చున్నారని తెలుసుకుంటానికి, తనిఖీచేయు ఉద్యోగులు అస్వస్థిప్పుడు పరీక్షించు చుందురు.

సరకులకు తెలియగలందులకుగాను, దరఖాస్తు రిజిస్టరులో నుంచి సరకుల పేర్లను, వారి అవసరాలను, ఆ క్రిందటి వారంలో వారికి సప్లయిచేసిన వాగనులు సంఖ్య, మొదలైనవి ఒక కౌగితంలో వ్రాసి, సదరు కాగితము ప్రతి సోమవారము ఉదయం గూడ్సు షెడ్డులో కట్టబడును.

హెడ్డాఫీసువల్ల కంట్రోలు.

డిస్ట్రిక్టు ట్రాన్సపోర్టేషను ఆఫీసువారు ఇండెంటు, అలాటుమెంటు, ఎగుమతి పరైరాల స్టేటుమెంటు, క్లుప్తముగా వ్రాసి హెడ్డాఫీసుకు పంపుదురు. హెడ్డాఫీసునందు వాటిని బాగుగా పరిశీలించి, అందులో యేదైన అక్రమ మున్నచో తగినంత వ్యక్తీకరించుదురు.

కొన్నిరకాల సరకులకు మాత్రము ఎనుమతులు మితపరుపబడినప్పుడు యితర గ్రూపుల సరకులను రవాణా చేయుటకు వాగనుల దరఖాస్తులను ట్రాన్సపోర్టేషను మానేజరుగారికి పంపుకొనవలెను. వారు ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి ఏసరకుల ఎగుమతికైన అభ్యంతరమున్నదో ఆ సరకుల యెగుమతికి ట్రాన్స్పోర్టేషను మేనేజరుగారిచే, ప్రత్యేక ఆర్డర్లు జారీ చేయబడిననే తప్ప వాగన్లు సప్లయి చేయబడవు.

అవసరమైనచో, కలకత్తా, రైల్వే పైగారిటీల రీజియనల్ కంట్రోలుగారితో సంప్రదింతురు.

కాబట్టి, పై అధికారులయొక్క యెవరెగని అజమాయిషీలవల్ల వాగన్లు సప్లయి చేయుటలో స్టేషనుమాస్టరునకు యెట్టి అధికారము లేదని తెల్లమగుచున్నది.

బొగ్గు

బొగ్గువాగన్ల పంపకము, కలకత్తా, కోల్ డిస్ట్రిబ్యూషను కంట్రోలరు వారిక్రింద నుండు అర్థసైదేమను వారిచే నిర్వహింపబడుచున్నది.

అరేబియన్ నైట్సు కథలు

(2వ వేజీ తరువాయి)

స్తుతసుఖస్థితికిమాత్రము కలతెరం గెరిగింపజాలవ"ని పాత్రిమాను ప్రత్యుత్తర మిచ్చెను. "మొదటివిషయముగూర్చి నిజ మెరుకపరుపుము" ని షెహర్యార్ రడుగ నాతడు తన భార్యకృతఘ్నతను, తాను గాంచిన కృత్యమును మున్నగు వివరములను పూర్వగ్రుచ్చినట్లు నిజసోదరునకు చెల్లడించెను. ఇక రెండవవిషయమును గూర్చి గూడ తెలుపవలయు నని షెహర్యారు పట్టుపట్టుటచే, నాతనిమాటను త్రోసివేయజాలక, తా నానాటిరాత్రి రాజధవళోద్యానవనమున చూచిన విషయముల నెల్ల తెలిపివైచెను. కాని యింతమాత్రమున షెహర్యారునకు నమ్మకము కలుగలేదు. "నే నీ కార్యములను నాకన్నులార గాంచవలెను. లేకున్న నాకు నమ్మకము కుదురదు" అని ఆతడు పలుకగ, "నీవు వేటకు బోవలయునను మిషపెట్టుని నగరము వెలుపలకు బోయి, యేరికిని దెలియకుండగ నీప్రదేశమునకు వచ్చినయెడల నీకు సర్వమును విశదము కాగలదు" అని పాత్రిమాను పలహారిని చెప్పెను. షెహర్యారందులకు తల్లియని రథగజతురగపదాతులతో నాకుణమునకే బయలుదేరి ఊరిబయట విడిసెను. ఆరాత్రి యెల్లరును గాఢనిద్రాపరవశులై యున్న సమయమున నాతడు తన్నెవ్వరానవాలు పట్టకుండుటకీతిని మారువేషము ధరించి, పాత్రిమానుగదిలో ప్రవేశించెను. అచ్చట తనసోదరుడు చెప్పినరీతిని తనరాణి యితరస్త్రీలతోడను, బానిసలతోడను వచ్చి చేయు అక్రమకార్యముల గాంచి విస్మితుడై, పాత్రిమానుతో "లే! లెమ్ము! మన సామ్రాజ్యసుఖముల వీడిపోవుదము. మన వంటి దురదృష్టవంతుని గాంయవరకును దేశసంచారమునందే కాలము గడపుదము. లేనియెడల మరణమే మనకు శరణ్యము గాక!" అని నుడివెను. ఈవిధముగ నన్నదమ్ములిరువురును కూడబలుపకపోయిన, ఆకటికచికటియందు దొడ్డిమార్గమున బడిపోయిరి. ఈవిధముగ వారు రాత్రిందివములు ప్రయాణము చేసి, తుదకొక సముద్రతీరమున నొక సెలయేటిప్రక్కనున్న సుందరోద్యానవనములో నొక వృక్షచ్ఛాయను విశ్రమించిరి. సాయంకాలమైనది. అంతట సముద్ర మల్లకల్లోలమాయెను. క్రమముగా దానిలోనుండి నల్లని పొగ ఆకసముపర్యంతము వ్యాపించెను. అది మెల్లమెల్లన తా మున్నపై పునకే వచ్చుచుండుటచే భయభ్రాంతులై, దానిని బాగుగ పరీక్షింతమని యూయున్నతివృక్షముపై కెక్కి, దట్టమగు శాఖలనడుమ తలదాచుకొనిరి. ఆధూమరూపమునన్న దొక గొప్ప రాక్షసి. మిక్కిలి దీర్ఘమగు శరీరమును, గొప్ప బాహువులను, పెద్ద చక్షుస్థలమును గలిగి తలపై నొక పెద్దపెట్టె పెట్టుకుని ఆచెట్టుక్రిందకు వచ్చి చేరెను. ఆపెట్టె అద్దరుతో చేయబడినది. దాని కేడు దిట్టమగు తాళములు వేయబడియుండెను. కొంత శరీరశ్రమ వహించుకొని, ఆరక్కసి పెట్టెతాళములను తెరచెను. అంతట నందులోనుండి కోమల శరీరయు, సౌందర్యతిలకము నగు యొక్క లలనామణి బయటకు వచ్చెను. ఆహా! అట్టి సుందరవదన యొకకవీశ్వరుని భూప్రపంచమునలో చినరీతి నుండెననుట కెంతమాత్రము సందియము లేదు.

రాక్షసి ఆమెను చూచినతోడనే ఆమెకో "ఓ! నాకీతిలకమా! నీ వివాహము నాటిరాత్రి నిన్ను నేను దొంగిలించితిని. నాకు కొంత నిద్రరింప నిచ్చి వొడముచున్నది" అని చెప్పుచు, ఆమెయొడిలో తల నుంచుకొని నిద్రింపసాగెను. ఆ సమయమున నామె యిటునటు తన దృష్టిని పరపుచు, తుదకు చెట్టుకొమ్మలలో దాగుకొనియున్న రాజుల గాంచి, క్రిందకు దిగి రావలసిన దని వారికి సైగచేసెను. కాని వారందులకియ కొనరైరి. "మీరు నా ఆజ్ఞానువర్తులై యుండనిచో నీరక్కసిని చేల్కొల్పి, మిమ్మలను నాశన మొనరించెదను." అని పంజ్ఞలమూలమునసే బెదరించెను. తమ కేమి కీడు మూడునో అను భయమున వారు క్రిందకు వచ్చిరి. వెంటనే ఆమె వారియెడల తనకుగల మోహాతిశయమును దెలిపి, తన కామితములు దీర్చవలె నని కోరెను. ఈమె మాటల కెదురాడినయెడల తమ ప్రాణములు నిలువజాలవని, వారామె యిచ్చినతేనును దీర్చి వెడలిపోవ జూచుచుండిరి. అంత నామె వారిని నిలిపి, తనచైకయందు దాచియుంచిన యొకయుంగరముల హారమును దీసి "ఇది యేమో మీకు తెలియునా" అని అడిగెను. వారు తెలియ దనిరి. "ఇందు 570 ఉంగరములు కలవు. ఈ రాక్షసి యింత భయంకరముగ నున్నను యీ యుంగరముల గలవా రెల్లరును నాతో సంబంధము గలిగియున్నారు. మీరుకూడ మీ మీయుంగరముల నటవెట్టుడు" అని ఆమె పలికెను. వారామెవాక్యానుసారముగ తమ యుంగరముల నామె కర్పించిన పిమ్మట వారితో నామె మరియు నిట్లనియె: "ఈ భూతము నా వివాహదినమున గొనిపోయి, నన్నొక పెట్టెలో నుంచి, దాని కేడుమంచితాళములు వైచి, భయంకరమగు నీసముద్రమధ్యమున బడవేసినది. కాని స్త్రీ యెట్టికార్యమునైన కొనపాగింపదలచుచో, నెట్టినిరోధములును నిష్ఫలములు లగు నని యెరుగరుకాబోలు! 'స్త్రీల నెన్నడును నమ్మనలదు. వారి మాటలు నీటిపైవ్రాతలు. వారికి ప్రేమ పూజ్యము' అని యొక కవివరుడు తెలిపిన వాక్యము లెంతయు సత్యము కదా!"

సుల్తాను లిరువురును యీ వాక్యములను వినవప్పటి కేమి చెప్పుటకును దోచక, "దైవమా! నీయందుదక్క యితరులయందు సత్శీలమను మాటయే లేదుగదా! స్త్రీల దుర్వర్తనమునుండే ప్రపంచము నుద్ధరింపుమని యిదె నీకు ప్రార్థన మొనరించుచున్నామ"ని పలికిరి. పిమ్మట నామె వారిని యిచ్ఛవచ్చినట్లు బోవ ననుజ్ఞ యొసంగెను. వారిరువురును వెనుదిరిగి వచ్చునప్పుడు షెహర్యారు రెండవవానితో నిట్లనియె: "ప్రియసోదరా! దైవవిలాస మెట్టిదో కాని యీ రాక్షసిజీవనము మనకంటె నెక్కుడు దుర్భరముగ నున్నది. ఈ రక్కసి యీ మెను గొనివచ్చి, పెట్టెలో పెట్టి భద్రముగ తాళములైచి, సముద్రమధ్యమున నుంచియు విధాతృనిర్మాణమును మాన్పజాలకపోయెనగదా! ఇట్టి చరిత్రమును మనమిదివరకు కనివిని యెరుగము. ఇది మన సంకటమును కొంతవరకు శమింపజేయుచున్నది. కావున మనము మనరాజ్యములకు మరుడ జని, ఒక నెట్టిస్త్రీనైనను భార్యగా స్వీకరింపకుండునట్లు శపథము చేయుదము. నేను చేయదలచుకొనినపనిని ముందు దెలిపెదను." ఈవిధముగ కృతనిశ్చయులై తమ శిబిరమున కేగి, పట్టణము బ్రవేశించిరి. షెహర్యారు తన మందిరమునకు బోయి, మంత్రికి కబురుపంపి, తనరాణిని తీక్షణమే చంపవలసిన దని ఆజ్ఞాపించెను. మంత్రిరాజు నాజ్ఞను శిరసావహించెను. పిమ్మట రాజు స్వయముగ బానిసలను, ఉంపుడుకత్తెలను, రాచభవనమునందలి స్త్రీలనందరనువరకిచేసి, తన ఆగ్రహావేశమున కింధనములుగ జేసెను. అంతట నాతడు ప్రతిదినము నొకకన్యకను పరిణయమై, మరునాటి యుదయమున నామె నంతము నొందించెద నని భీకరప్రతిజ్ఞపట్టెను. ఈరీతిగ దేశమందలి ప్రముఖుల పుత్రిక లందరు జీవముల గోల్పోవుచుండిరి. ఎట్లైనను కడుపారకన్న ఆడ్డుబిడ్డల గోల్పోయిన దురదృష్టవంతుల ఆలాపములే వివవచ్చుచుండెను; ప్రతి స్థలము నందును రాజును నిందించువారును, శపించువారును, యీదుర్దశను బాపుమని దైవమును ప్రార్థించువారునే గానవచ్చుచుండిరి. తుదకు వయసు వచ్చిన కుమార్తెల గలవారు నగరమును వీడి పారిపోయిరి. కొంతకాల మనంతరము రాజునకు తగిన కన్యకయే దుర్లభమాయెను. ఒకనాడు కన్యకకై అన్నిదిక్కులయందును వెదకి, నిష్ఫలమై మోరగుడై, రాజాగ్రహమునకు బాత్రుడను గావలసి వచ్చునేమో యను భయముతో మంత్రి గృహమునకు వచ్చి విచారగ్రస్తుడై పరుండియుండెను. ఈమంత్రికి షెహర్జారు, దున్యజారు అను నిరువురుపుత్రికలు కలరు. అందులో మొదటి కుమార్తె అనేకగ్రంథములను, కథలను, పూర్వపురాజుల చరిత్రములను, వేయేల సర్వశాస్త్రములను చదివియుండెను. తండ్రి చింతాక్రాంతుడై యుండుటగాంచి, ఆమె యాతని సమీపించి, "నాయనా! మీ రేదియో మనోవేదనతో గాసిజెందుచున్నట్లున్నది. మానవులకు సంతోషమువలెనే దుఃఖమును చిరకాలముండవుకదా!" అని పలికెను. మంత్రి స్థితిగతుల నెల్ల వివరముగా కూతున కెరుకపరచెను. అంత నామె మిసలుకుతూహలముతో "తండ్రీ! నన్ని సుల్తానునకు వివాహ మొనరింపుము. అప్పుడు నేను ముసల్మానకన్యల ప్రాణముల సంరక్షించెదను; లేనియెడల యితరుల వలె మరణించెదను" అని వినయపూర్వకముగ విన్నవించెను. "అమ్మా! నీవిట్టి పనిసుపనులకు బోయి ప్రాణముల బోగొట్టుకొనకుము." అని తండ్రి కుమార్తెను మందలించెను. కాని ఆమె తనపట్టును విడువనందున, తండ్రి కోపప్రదీప్తుడై "నీ విట్టితెలివితక్కువదాన వని యెరుంగనైతిని. సంగతిసందర్భముల దెలియక సర్వవిషయములలోను జోక్యము కలుగజేసికొనువారికి కీడుమూడునని యెరుంగవా? మరియు తన కార్యపుఫలితముల దెలియక వర్తించువారి కాపత్కాలమున నెవరును సహాయ మొనరింపరు. నిన్ను చూచినప్పుడు "ఎన్డు, గాడెన"కథ జ్ఞప్తికి వచ్చుచున్నది" అని పలికెను. ఆకథయేమని కుమార్తె యడుగ మంత్రి యీవిధముగ జెప్పదొడగె: [సశేషము]

కావలెను

అన్నిరకాల చేతిపని లేసులకు పనికి వచ్చు "కోహినూర్" లేసు దారమునకు, నర్సాపురం, పాలకొల్లు, భీమవరం, రాజమండ్రి, కాకినాడ, రామచంద్రాపురం, అమలాపురం, రాజోలుందు మా ప్రతినిధులుగా పనిచేయుటకు గౌరవముగలవారి నుండి దరఖాస్తులు కావలెను. వివరములకు: ఎస్. జి. రాజు అండ్ సన్, నర్సాపురం.

ఆటో దిల్ బహార్

(రిజిస్టర్డు)

మనోహరమైన యీ సెంటునే యెప్పుడూ వాడండి

మీ చేతిరుమాలు మీద కొన్నిచుక్కలు వేసుకుంటేనలభై ఎనిమిదిగంటల తర్వాతికూడా సువాసన స్వచ్ఛంగానే యుండును. చిన్న చిన్న సీసాలలో పట్టిన వివిధ రకముల పుష్పముల సారమిది.

పెరివాసన వుండదు. మధురంగా, సూక్ష్మంగా నుండును. యిప్పుడే ఒక సీసా కొనండి దాని పరిమళాన్ని మళ్లీ వదలేరు. రు 0-2-0 కళ్లలను పంపి శాంపిలును తెప్పించుకుని వాడి చూడండి. వివిధ పైజులలో అమ్మబడును. No. D

ఆంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ, బొంబాయి, 2.

కావలెను

గొప్పరకము సిగరెట్లు, బూట్ పాలిష్, సీరా, పెట్రోలు, & కిరోసిన్ బిళ్లలు, మంచిపూలు, గడియారాలు వగైరాలకు ప్రతిపట్టణములోను ఏజెంట్లు, సబ్ స్టాలు, అగ్గనైజర్లు ఇనస్పెక్టర్లు కావలెను వరతులు వగైరాలకు వ్రాసి తెలిసికొనుడు. F 1 (2-85)

FEDERAL INDUSTRIES,
P. B. 330, LAHORE.

నవయౌవనము

వీర్యమును స్తంభించుటకు రమనవిలాసిని యుక్తమైనఔషధము. కామశక్తిని వృద్ధిపరచి సంభోగ తృప్తినొందించును డబ్బా గు. 1.

మదనమంజరి ఫార్మసీ, 184 నైనాలబారు, మద్రాసు.
తెలుగు:—రవలక్ష్మి అండ్ కో.
కాకినాడ:—లక్ష్మీనారాయణ అండ్ కో, మెయిన్‌రోడ్డు.
పాలకొల్లు.—రాంజీ ట్రేడింగు కంపనీ.
కాకినాడ—సత్యా డాక్టరు పాకశాలవారు.
కడుపు.— సూర్యప్రకాశం అండ్ సన్సు.

భారతదేశ ప్రఖ్యాతసబ్బు

ఈయి రొవగు వత్ని అయిలెట్ సబ్బు నుపయోగించి, మీ స్వదేశముయొక్క స్వచ్ఛతనులలో చీకుబింతో లేకుండా ఆరోగ్యమును, సౌభాగ్యమును యుండండి. వనస్పతితైలముతో తయారుచేసిన దాని పాలవంటిరుసు ఆపాదమస్తకమంతటను వింపుగొనును. పనివిడిదల లేత చర్మములకుగూడా శక్తిని, సౌభాగ్యాన్ని, పరిశుభ్రతను, అందాన్ని చేకూర్చుటయందు టానిక్‌వలె పనిచేయును. వత్నిని ఉపయోగించుటవల్లను దానిలోని మృదువైన సుగంధ పరిమళము మరింత ఆనందం కలుగచేస్తుంది. ఈ పెద్ద సబ్బుయొక్క సువాసన అఖరుపారవరకు యుంటుంది. ప్రకటనలతో మాత్రమే కనపడు యితర సబ్బులసుగణములు వత్ని కీకు ప్రత్యక్షముగా నొసగును. ఇన్నివిధముల ప్రశస్తత వహించినప్పటికిని, దాని ఖరీదు హామూలుగంటే మిక్కువ ఖరీదుకాదు. కనక మీ శరీరముపై ఖరీదు లెందుకు? వత్నిని విడువకుండ వాడుడు. అది పాలు లేని తిటుబంగల స్వదేశీ సబ్బు.

Godrej Vatni

గోద్రెజ్ వత్ని (హార్డ్ రాండ్)

(మాతృభూమి యొక్క)

టాయిలెట్ సబ్బులు

గోద్రెజ్ సోప్సు లిమిటెడ్, కోయంబత్తూరు (3, థామస్ స్ట్రీట్)

వత్ని చిన్న ఆకారంలో కూడ దొరకును.

నం. 1 . నం. 2

'వత్ని' . కాండల్ లిండ్(నీం), ఫ్యామిలీ టర్కిష్ బాత్ షేవింగ్ స్టిక్ షేవింగ్ 'రౌండ్'

నూటికి నూరుపాళ్లు పరిశుద్ధమైన దనియు, ఇంపులు (కొవ్వు) చేరలేదనియు గ్యారంటీ యివ్వబడినది.

గోద్రెజ్ టాయిలెట్ సబ్బులయొక్క సరసమైన చిల్లరధరలు

నం. 1	ఒక బిళ్ల	రు. 0-9-0	టర్కిష్ బాత్	పెట్టె	రు. 2-8-0
నం. 2	,,	రు. 0-6-6	షేవింగ్ స్టిక్	1 స్టిక్	రు. 0-9-0
వత్ని	,,	రు. 0-5-0	షేవింగ్ రౌండు	1 రౌండు	రు. 0-5-0
ఫ్యామిలీ	3 బిళ్లలు	రు. 0-8-0			

కష్టమ్సు, అక్ట్రాయ్, వేర్ హౌస్ చార్జీలు పన్ను వసూలుచేయుటను పట్టణములలో వేలలు కొంచెము హెచ్చుగానుండు.

పశువులబాధలను తొలగింపుడు

నూతన పశువైద్యగ్రంథాలు

గ్రంథకర్తలు: డా॥ యేజెళ్ల శ్రీరాములుచౌదరిగారు, ఐ.సి.ఎ.ఆర్. లైవ్ స్టాకు కమిటీ మెంబర్ (ఢిల్లీ).

ప్రాథమిక పశు చికిత్స:—జ్వర, స్వభావ, లక్షణ, చికిత్సలతో, మంత్ర, యంత్ర, మూలికా చిట్కాయోగములతో ప్రకటింపబడినది. వెల రు. 2/-

నూరు పశువైద్యమూలికలు:—గ్రామ పశువైద్యులు మూలికా, స్వరూప, గుణ, మోతాదులు తెలియక బాధపడుచుందురుగాన ఈ గ్రంథములో తెలిపినరీతిగా నాడుము వెల రు. 1/-

పశువుల సుళ్లు:—పశువులజాతులు, లక్షణాలు, సళ్లు, ఇంక ముఖ్య విషయాలు గొప్పగా ప్రకటింపబడినవి. దీనిచే పశుపరీక్షయందురు. వెల రు. 1/-

గుఱ్ఱముల సుళ్లు:—గుఱ్ఱము లజాతులు, మంచిచెడ్డలు, వివిధరకముల సుళ్లు, లక్షణాలు చక్కగా వివరింపబడెను దీనిచే అశ్వపరీక్ష యందురు. వెల రు 1/-

ఈ గ్రంథాలన్ని తెప్పించుకొనువారికి పోస్టేజి లేదు.

"అభినవ సహదేవ పశువైద్య గ్రంథమాల" మేనేజర్
మాసుపేట - తెనాలి, గుంటూరుజిల్లా.



సున్నితమైన యిష్టముగల పిల్లల కాహారము

సున్నితమైన యిష్టముగల పిల్లల కాహారము. పిల్లలు ఆహారమును తీసికొన కుండుట ఎల్లప్పుడును పెంకితనమువలన గాదు. మిక్కిలి తరచుగా బలహీనతయు, అతిశ్రమయు దీనికి కారణములు. నూతనమై, రుచ్యమై, బలకరమై సులభముగా జీర్ణమగు ఆహారముయొక్క ప్రోత్సాహ మవసరము.

సున్నితమైన ఇష్టముగల పిల్లలు త్వరగా హార్లిక్సువలన బలమును పొందెదరు. దాని సువాసన వారికిష్టము; అది వారిని క్రమమైన ఆరోగ్యములో నుంచును. హార్లిక్సు ఎట్టిసమయ నేచ్ఛగల జీర్ణమునకైన హెచ్చైన పోషణ నీయగల రూపములోనున్న ఆహారము.

శీఘ్రముగా ఆశ్చర్యకరమగు మార్పును మీరుచూచెదరు. ఆకలి హెచ్చగును, మంచితనము తేర్గును. పలుచని శరీరము మెల్లగా బలియును. ఆరోగ్యముగ మారించిరంగు చెక్కిళ్లకువచ్చును త్వరగా పెరుగుటకును, కిష్టపడి ఆడుకొనుటకును కావలసిన శక్తినంతయు హార్లిక్సు పిల్లల కిచ్చును.

హార్లిక్సు ఆరోగ్యమును బలమును ఇచ్చును.

H. 4144



MICHELIN TYRE (INDIA) LTD.

Distributors for South India:—Messrs: PARRY & Co, Ltd, MADRAS.

No 11

వేంకటేశ్వరఆయుర్వేదనిలయం

చింతలూరు. ఆలమూరు.పోస్టు.తూ॥గోదావరి.

శాస్త్రీయమైన ఆయుర్వేదఔషధములు లభించును.

ఆంధ్రదేశమందు గల ముఖ్యపట్టణములలో 30 బ్రాంచి ఆఫీసులుగలవు. కేట్లాగు ఉచితము.

ఆపరేషన్

అపాయము, ఇతర జబ్బుల, తర్వాత మీ కేశములు తప్పక రాలిపోవును. తటాలున సంభవించిన అదురుభయము, నీరసింపజేయు దీర్ఘవ్యాధులు ప్రసవముకూడ తమవంతు కేశనష్టమును కలిగించియే తీరును. ఒక్కొక్కపుడు కేశముల పొడవు తగ్గిపోవుట పట్టె పడుటకూడ తటస్థించును.

ఇప్పుడు మీరు కేశవర్ధినితో కేశములు రాలుట ఆపుకొనగల్గినప్పుడు మీ తలచర్మమును కేశహీనమై విరూపముగా ఎందుకుంచెదరు ? జుట్టు రాలిపోవుట హానికరమైనది. మీ జబ్బుబారిజులలో కురులను కాపాడుకొనుటకు కేశవర్ధిని యుండగా మీరు పోగొట్టుకొన నవసరములేదు. అమితముగా వెంట్రుకలు రాలినచోటగూడ కేశవర్ధిని నష్టమును తగ్గించును.

కేశవర్ధిని

కురులనందముగా పెంచి బలపర్చును. నేడేమీకురులకు కేశవర్ధిని వాడుడు.

కేశవర్ధిని	అణాలు 0-12-0
కేశవర్ధిని షాంపూ	,, 0-12-0
కేశవర్ధిని క్రీం	రూ. 1- 0-0

ప్యాకింగు పోస్టేజి అధికము.

వర్తకులందరివద్దను దొరుకును లేక

సౌత్ యిండియా కెమికల్సు,

15కి, తిరువెంకటస్వామి రోడ్డు, ఆర్. యస్. పురము — కోయంబత్తూరు.

☞ గమనిక : —దీనినిపోలిన యితర యిమిటేషన్ నూనెలనుకొని మోసపోవద్దు. మీరు కొనుటకుముందు, దానిమీద, "కేశవర్ధిని" మరియు "సౌత్ యిండియా కెమికల్సు" అను పేర్లనుచూచి తీసికొనుడు.

జండు

బాలామృతం

బలహీనమైన బిడ్డలకు పుష్టియును, బలమును ఆరోగ్యమునిచ్చును.

ధర బుడ్డి 1 కి రూ. 0-12-0

క్యాటలాగుకావలసినవారు ఈక్రిందివారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును.

మదరాసురాజధాని ఏజంట్లు: —

దావోదర్ అండు కంపెనీ,

113 వైనప్పనాయకన్ వీధి, మదరాసు.

జండు కంపెనిఔషధములన్నియు, ఎల్లవోట్లయందు జండు ఏజెంట్లవద్దనే దొరుకును.

మా సింహము మార్కు

బూట్ పాలిష్ వాడుడు.



దగ్గు, పడిసెము, గొంతునొప్పి మున్నగు బాధలను నిర్మూలించి రొమ్మును, ఊపిరితిత్తులను కాపాడుటకు కావా ఆయిల్ దివ్యౌషధము

లక్ష్మీ బ్రాండ్

(అపరేటు)

శుద్ధ ఆముదం

అన్ని నొప్పులను శీఘ్రముగ పోగొట్టును

అమతచంద్ శోబాచంద్, P. T. Madras

కుష్టు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు గ్యారంటీ చికిత్స : క్యాటలాగు ఉచితము, జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

నా కవితానుభవాలు

శ్రీ దువ్వూరి రామిరెడ్డి

అన్నకు బ్రతుకుతో కలిగిన అనుభవ పరంపరలే కవితకు మూలద్రవ్యములు కావున, కవితగూడ వివిధములుగా నుండును. కవి కవితను కవితకవికిని వ్యాఖ్యానమున్న పక్షమునకు నిదర్శనముగా పలువురు కవీశ్వరుల కవితానుభవ సామగ్రిని పొందుపరుప నుద్దేశ్యముతో మేమీ 'నా కవితానుభవాలు' అనుదానిని ప్రారంభించినాము. మన ఆంధ్రకవీంద్రులు తమ తమ కవితానుభవములను పిలువంత తేటగ, సాధ్యమైనంతర్గుప్తముగ వ్రాసిపంప వేడికోలు.

—సంపాదకులు.

కవుల అనుభవాలు వినడానికి లోకం ఉవ్విళ్లూరుతుంటుంది. కవికి కావ్యానికి అవినాభావసంబంధం ఉంటుంది. కవి నవ్యత్వం భావప్రపంచం తన కావ్యాలలో ప్రతిఫలించడం సహజం. కవిజీవితం కావ్యాలకు, కావ్యాలు కవిజీవితానికి వ్యాఖ్యాన ప్రాయంగాకనిపిస్తాయి. అందువల్లనే కవికి కవితానుభవాలను తెలుసుకొని రెంటిని పరస్పరతులనచేసి ఆనందం అనుభవించడానికి రసికలోకం ఆశపడుతుంటుంది. ప్రొఫెసర్ జైన్ రెక్టరుగారు కాకతీయంగా నా కిటువంటి అవకాశం కలిగించడం సంతోషకరం.

నాకు ఒక కుగ్రామం నివాసం. ఇప్పటికరకు నాజీవితమంతా ఆగ్రామంలోనే గడచిపోయింది. ఆపరిసరాల ప్రభావంవల్లనో యేమో నాజీవితంలోను కవిత్వములోను గ్రామీణత్వం పరిస్ఫుటంగా అంకితమై ఉంటుంది. బాలవయసునుండి కవితాకన్యకు జరిగిన సంభావణములో ఒకప్పుడు నే నిట్లనుగ వ్రాసితిని.

గ్రామవాసిని యెరుగను కైతవంబు;
ప్రకృతితల్లి స్తన్యంబున బ్రబలినాడ
కొలనుల విహరించుచు బ్రొద్దుపుచ్చుచుందు
అట్టినాముద్దులపుడు నరయులేవె ?

తనకు దైనందినచర్యగా ఉన్న కవితాపూజను గురించి ఉత్కంఠను గురించి ఈవిధంగా అన్నాడు.

ప్రత్యూషస్సున నూత్నపత్రములు విచ్చి
నిమల హిమబిందువుల రాల్చు సుమవితతుల తోడ, బ్రమదాశ్రువులు వీడి పాడుచుందు గలికి, నీమనంబు పెడు గానములను.
పండెమబ్బుల చిరువేరు చాయదీసి
పండువెన్నెల పసరున బదనుచేసి
తడుసి, నీపట్టునుసుప నద్దకములైన
విభ్రమాలల్మంబులం జల్లి జెట్టివైతి.
పారిజాతసుమంబులు పవనహతిని
మృగులతృణముల రాలెడు నెడల నీదు
చరణ విన్యాసకోమలశబ్దమునుచు
అడుగుగుర్తుల సలుపుదు నరయుదుంగు.

నామిత్రులు కొందరు నా కావ్యాలు కొంతవరకు ఆత్మచరిత్రస్ఫోరకములుగా ఉంటవని అంటున్నారు. పూర్వం నేను వ్రాసేటప్పుడు అజ్ఞాతంగా నా కాభావం ఉండింది లేదో యిప్పుడు చెప్పలేనుగాని మిత్రుల వ్యాఖ్యానాలవల్ల యిప్పుడిప్పుడు నా కానమ్మకం గలుగుతున్నది. నాకు కవిత్వం యాదృచ్ఛికంగా లభించింది. అంటే Love at first sight అన్నమాట. ప్రథమ కవితాసందర్శనానికి దారితీసినవి ఈక్రింది పరిస్థితులని స్ఫురిస్తున్నది.

గూడులకు వచ్చు పక్షులకూజితములు
సంజకెంజాయ గారడిచక్కదనము
వరులవినవచ్చు కీటకావ్యక్తగీతి
కావువానిని సైతము కవి నొసర్చు.

నాకవితావధువు సంపన్నులయింటి ఆడుపడుచు. అందువల్ల నిరుపేదనైన నా పెట్టుబోతల్లోను చెప్పుచేతల్లోను అణగిమణగి ఉండదు. పిలిస్తే రాదు. వస్తే నిలవదు. తలవితలంపుగా వస్తుంది. పగలులో ఏమో మునిగిపోయినట్లు వెడలిపోతుంది. ఒక్కొక్కప్పుడు ఆలస్యంగా వచ్చిపోయినట్లు గూఢరాగరంజితపదాంకాలు దుఃఖకరమైన సాక్ష్యంగా నిలిచిఉంటవి.

పొలతి రానూవచ్చె పోవనుంబోయె
పచ్చిలత్తుకపూత పైదలియడుగు
ముద్రలు వాకిటి ముంగలం దవరె
పకియ మేలిమసుంసుసందడి నినుము
పవనకంపితపర్ణరవ మనుకొంటి
ప్రేయసిచేతిదీపికకాంతి గాంచి
యమల తారాశోభయని భ్రాంతిపడితి
యెంతముగ్ధుడనైతి, యెంతపొరపడితి!

భాగ్యవంతులయింటిబిడ్డను పెండ్లిచేసు. కొన్న బీదసంసారికి ఏఅనర్థ కలుగుతుందో నాకూ అదే అనర్థ పట్టింది. చూచారా నాకూ అవిడకు ఎంత తారతమ్య ముందో.

నీవు రాణివె యాయువు; నేను బిచ్చ
మెత్తు పిచ్చిబికారిని; ఇద్దరకును
తారతమ్యంబు కొండంత, తరుణియింత
పోల్పలేనైతి నిను నమ్మి మోసపోతి.

జలదపథంబునం దిరుగు చక్కని చుక్క నె యయ్యు నాపయిం గల్పణయమ్మునం బసిగిడ్డియ డిగ్గిపొలాన బచ్చకం చెలకన గూరుచుంటిని కృష్ణలబాలికయట్లు, గడ్డి బూదలిరులకొమ్మతో బ్రభ మదర్శన సుత్సవమయ్యెనోసుమీ!

అంటూ యెంతో పలవిస్తూ ఉండేవాణ్ణి. యెంత బీదవాణ్ణి అయినప్పటికి నేను మనిషినే కాబట్టి నాభార్య నాకు లొంగి ఉండవలెననే కోర్కె, నేను భర్తనగదా అన్న అహంకారం కొంచెం ఉంటుంది లేండి. "నీచేమన్నా నాకు తాళిగట్టి మంత్రపూతంగా నన్ను పెండ్లిచేసుకొన్నావా" అనేమాట ప్రత్యేకంగా ముఖాముఖి యెత్తి పొడవకున్నా-ఇంకా అంతే అహంభావ Ultra madern wife తత్వం పట్టపడవంగువల్ల కొంచెం చాటుమాటుగా హావభావాలచేత నా మనస్సును తెగిలేటట్టు స్ఫురింపజేస్తూ ఉంటుంది.

అయితే మనలోమాట చెబుకున్నాను. నేను మాత్రం అంత నిరుపరాధుణ్ణి గాదు లేండి-అవతల చెబుతాను. "కంఠాశ్లేషణయిని జనే కింపువర్ధ్యూరసంస్థే" అని ప్రియావియోగంవల్ల యక్షుడు దుఃఖిస్తున్నట్లు నేనూ దుఃఖించి,

రసపిపాసల నడచు నీరమ్యమూర్తి
మెరుపువలెనైన గనుపించి మరగిపొమ్ము
అని చాలా దీనంగా వేడుకొన్నాను. వేడికొండీ యింకా కొంత బిగింపు హెచ్చడమే గాని తగ్గడంలేదు. ఏనో కొంతకాలం కుదురుగా కాపురం చేశాము. సంతానం కూడా కలిగింది. కాలం గడిచిపోతున్నది యిప్పటికైనా కాస్త యింటిపట్టున ఉంటే సుఖంగా ఉంటుందని నాకోరిక. కాని నా కోరిక నివ్వ్రియోజనమైంది కానీ యిట్లా దీనిపని అని కసిదీర్చుకొందామని అనుకొన్నాను. చలంగారి కథలు నవలలు పట్టబట్టి చదివి వ్యభిచరించడం సంసారికి ఉత్తమమార్గమని సిద్ధాంతం చేసుకొని—అందులో మావివాహం Convenincne-Marriage కాబట్టి,అంతే చచ్చుదనం ఉండడం మరీ లోకువగా వుంటుందని అహంభావకులువద్ద కొంత అహంకారము ఎరవు తీసుకొని సాహసంసంపాదించి చిత్రలేఖను చేరదీసినాను.

చూచారా మానవస్వభావంలో ఉండే చిత్రం. నాయిల్లాలికి మనస్సులో ఈర్ష్య పుట్టింది. హృదయం మండించింది. నన్ను వేటాడడం వెన్నాడడం మొదలుపెట్టింది. నేను కొంచెం మూతిబిగింపు చూపించాను. మౌనం గరించాను.

చేటికైనను నాయున్కి నీప తలపు
నాచ్చె, అదికొంతభాగ్యంబు మెచ్చుకాంత
బహుశిసంతానవతియైన భార్యనలపు
సాటి గాదయ్యె క్రొందనులాటమునను.

బలే లోతుపాతులు గలమనిషి-నేను అడుగు దామనుకొన్న ప్రశ్న ముందుగా ఊహించి తానే అడిగింది.

ప్రేమసూత్రాలు త్రెంపెకిబిగిని సవలిబిచ్చకత్తియపోల్కి నీలిలుపు లేక
వచ్చి నిలిచితి ముంగిట, నిచ్చకొల
కైన తలయెత్తిచూడవు మానివైతె ?

అంటూ పూర్వప్రేమతోపింపజేస్తూ బొటబ్రేలు చేలరాస్తూ కన్నీరునింపింది. నాబిగిసడలింది. చిత్రలేఖకు నాకు కలిగిన సాంగత్యం అట్టే ఫలవంతం కాకపోయినప్పటికి కవితకు నామీద ఉన్న పూర్వప్రేమ యింకా మాసిపోలేదని ఋజువుచేసింది. బయటికి తెచ్చికోలుబిగింపు చూపినా లోలోపల నాహృదయం వెన్నవలె కరగిపోయింది. అన్నాను గదా: నిలునిల మోసఖీ, మనసు నీరయిపోయె; అనజ్ఞకారు. నీవలె నను జేరవచ్చె బహువర్ణసుశోభిత చిత్రలేఖ నేవల దనజాలనైతి ఎట్లాయెడ మోసముజేసె నిక్కముం దెలిసిన నీవును దెలిని తియ్యనిగౌగిట జేర్తు వింతకుఁ.

అని ఓదార్చినాను. ఇద్దరం పూర్వస్మృతిని తెచ్చుకొన్నాం. ఏమేమో సంభాషించాము. విరహాంతితిమైన మాసమాగమం ప్రణయచిక్కణంగా తోచింది.

తర్వాత పలితకేశం హుందాత్తుగా కనిపించి

పలువలు ప్రేముడింగదుము నిక్కడి కాగిళుల్ సుఖించి నిచ్చలు మధుర ధరామృతరసంబున మత్తిలి యానందంబు నిశ్చలమని యెంచి కామపరిచర్య యొనర్చుచు భావికాలచింతలు తలపెట్టబోని పశుతుల్యుని నిద్దురలేప వచ్చితిక్.

కాలకళ ప్రచారమొక ఖండని మేమము నాగబోదు భూపాలుని యాజ్ఞకుం, బరవాభక్తుల మొక్కుకు దిక్కులేని చండాలుని కంటి నీటికెరటాలకు; కాల మమూల్యమోయి యా కాలుడు రాకమున్నె నెదుకందపు జీవిత విస్మృతార్థముల్—

అని ఆపలితకేశం కొంచెం పరోపకార పాండిత్యం చూపించింది. పాపం వాకాంతముఖం పేఘాచ్ఛన్నం అయింది — మావాను—

అతివ పారపాట్లప్రహసనం బాడివాడు భరతవాక్యంబుగా చెట్టు పనిడిముద్దు.

అంటూ ఆకర్షకంగా ఒక్కముద్దు ముద్రించాను. కలకల నవ్వింది.

(హైదరాబాదు రేడియోవారి అనుమతిని)

బల్లారిజిల్లాలో అనేకసంవత్సరాలనుంచీ పనులు కొనుకుండా ఉండిపోయిన వ్యవసాయదారుల రుణాల మొత్తం రూ 13,31,680 లను మద్రాసుప్రభుత్వంవారు రద్దుచేశారు.

* * *

క్షామంవల్లా, తిండిలేకపోడంవల్లా, తిన్న తిండి చాలకపోడంవల్లా గంజాంజిల్లాలో ఒక్కడొక్కడ కొద్దిమంది రాలిపోతున్నట్లు వార్త.

కాళిదాసునిసూక్తివాక్తికాలు

శ్రీ వి. ఎస్.

"శుక్రహస్యస్య సుతాన్ కుశ ప్రియసఖీ
వృత్తిం పపత్నీజనే,
భర్తుర్విప్రకృతాపి రోషణతయా
మాస్మ ప్రతీపంగతః,
భూయిష్ఠం భవ దక్షిణా పరిజనే
భాగ్యేష్వనుత్సేకినీ,
యాంత్యేవం గృహిణీపదం యువతయో
వామా కులస్యాధయః"

ఇది ప్రఖ్యాతశ్లోకచతుష్టయంలోనిది. ఇందులో వక్రమూక్తికారుడు; అనేకం. వస్తుతః సూక్తిముక్తాఫలాలు చిన్నభిన్నములే. ముఖ్యంగా స్త్రీల కన్యుపయుక్తమైనవీ, బోధనాత్మకమైనవీ. "పెద్దలకు సేవచెయ్యి, పరులను చెలికత్తెలుగా చూడుకో, భర్త ఎప్పుడైనా విముఖుడైతే రోషం వహించి ఆయనకు ప్రతికూలంగా వర్తించవద్దు. పనిపాటలవారి యెడల దయగలిగి వుండు. భాగ్యమబ్బినప్పుడు గర్వించకు. ఈవిధంగా నడుచుకొంటే యువతులు మంచి గృహిణులనే పేరు పొందుతారు, అన్యథా వామా"లని దీని భావం. శకుంతలను దుష్యంతునివద్దకు పంపుతూ కణ్వుడామెకు బోధించిన ఉపదేశవాక్యాలు లివి. సాధారణగృహస్థులందరకూ కావలసినవీ, ఆచరించతగినవీ క్రొత్తగా అత్తింటికి బోయేవారికూతుళ్లు. దీనివల్ల కాళిదాసుని కాలమునాటి స్త్రీలకు హిందూసంఘంలో ఎటువంటిహోదా వున్నదీ రికార్డ మవుతుంది. విదేశీయాక్రమణలవాసనగాని వారి ప్రభావముగాని ఈదేశములో లేనికాలమది. అసలైన భారతీయుల సంఘమర్యాదలను వెలువరిస్తుంది. కళాకౌశల్యాలకు ప్రసిద్ధికెక్కి వుండేదనికూడా ఈనాటకముందలి కొన్ని సందర్భాలనుబట్టి మనం తెలుసుకోవచ్చు. అంతేకాక, ప్రాచీనకాలంలో కళలిచట బాగా అభివృద్ధిలో నున్నట్లు వాస్తవికంగా రూఢికావడమేగాక పురాతనకాలపు కట్టడాలను సైతమూ-ప్రస్తుతం పద్యరూపమై యున్నవాటిని-చూచుటచేత నిశ్చయపరచుకోవచ్చు. కళాకౌశల్యాలు అభివృద్ధిలో వుండవలసినంతే దేశము రాజకీయంగా, సాంఘికంగా కూడా ఉన్నతస్థితి నందియుండాలి. ప్రస్తుతకాలంలోలాగు రాజకీయపరిస్థితులు అవకతవకలుగా నున్నపుడూ, సంఘమర్యాదలు గజిబిజిగా నున్నప్పుడూ కళాకౌశల్యాలు అసలు పాటమంచవు, ఒకవేళ పుట్టినా పైకి రావు. కాబట్టి కాళిదాసువాటి సాంఘికస్థితి ఉన్నతదశలో వుందనీ, అందులకు ముఖ్యకారణము, ఇచటి బహుసంఖ్యాకస్త్రీలు గృహిణీపదముల నందియుండినవారనీ ఊహించుకోవచ్చు. వర్తమానకాలపు మన సాంఘికస్థితి ఎట్లా వున్నదీ మన కిపుడు ప్రత్యక్షమే. పెద్దపెద్దశాలలు మొదలుకొని గ్రామాలవరకూ తుదకు కుటుంబాలలోకూడా పార్టీలూ, సమాజ్యాలూ, సైనన్యాలూ, క్లబ్బులలూ, కలహాలూ. సమస్తశక్తినూ సౌఖ్యసంపదలతో దేశీయాచారపు చేయడానికి కవలంబించవలసిన యుక్తిమార్గము జూపగల గంభీరార్థము ఈ శ్లోకములో ఇమిడియున్నది.

"అర్థోహి కన్యా పరకీయ ఏవ తా
మద్య సంప్రేష్య పరిగ్రహీతుః,
జాతో మమాయం విశదః ప్రకామం,
ప్రత్యర్పితన్యాస ఇవాంతరాత్మా"

శకుంతల ముని శిష్యులతో డ్వాటుతో హస్తినాపురానికి బయల్దేరి తరువాత "నాయనా! శకుంతలలేని ఈ ఆశ్రమం పాడుపడినలా నున్నది. నూకింగులో ప్రవేశించడానికి బుద్ధి పుట్టడంలేదు" అని అనసూయాప్రియంవద లిద్దరూ దుఃఖిస్తూ వుండగా కణ్వుడు వారిద్దరినీ ఓదారుస్తూ "కన్య ఇతరులధనమే!! దానినిప్పుడు పరిగ్రహీతవద్దకుపంపి దాపుడుధనం దానిస్వామికి చెల్లించుటచేత కలిగేటంత మహానందం కలిగింది నా అంతరాత్మకు" అని అంటాడు. వస్తుతా ఈధనం నాది, నాదగ్గర పెట్టుకుని కాచుంటూ నవడానికి వీలులేదు. ఎప్పుడూ వకప్పుడు అవసరం వచ్చి మార్చవలసి వకరినుండి వకరికి నూరుతూ వుంటుంది. సామాన్య ద్రవ్యవిషయంలోనే ఈనియమమైనప్పుడు ఇక దాపుడుధనం గూర్చి చెప్పవలసిందేమిటి ? ఎంతమాత్రం దగ్గిరవుంచుకోతగినది గాదు. కన్యనూ ఎవరికో వకరికి అర్పించి పంపించి తీరాలి. అన్యథా లోకులు పలుగాకులు. ఉత్తమవిద్యావంతులలోనైనా నా పరిశీలనాటికి ౧౦ మంది, ఇతరులను నిందించడానికి దిగినంత చొరవగా ధూషించడానికి దిగరు. అందులో స్త్రీలంటే బండిచక్రాలకు నల్లేరుమాదిరి, వారి మీద చిలిపిచిలిపి నిందల మోపడానికి. కాబట్టే—

"భర్తగల స్త్రీ సతిఅయినప్పటికీ ఎక్కువ కాలం పుట్టింట్లో వుండేయెడల లోకులు లేనిపోని పేర్లు పెడుతూవుంటారు. కావున ఇష్టమైనా, అయిష్టమైనా ప్రమదలు వారి వారిభర్తలదగ్గరే ఉండడం శ్రేయ" మని ఈనాటకముందే మరోచోట ప్రతిపాదింపబడియున్నది.

రు 500 లు బహుమతి

సిద్ధశక్తికవచ

దీనిని వాడటంవల్ల మీరు ప్రేమించు భార్యగాని, భర్తగాని మీకు వశ్యులగుదురు. వర్తకం, సౌఖ్యం, పనికులు, ఆరోగ్యం, అభివృద్ధి, మంచి ఉద్యోగం, ప్రేమ వ్యవహారాల్లో జయం. రాజాస్థానమున మర్యాద, పేరు ప్రతిష్టలు; అనుకున్నట్లు వివాహం అయి భవిష్యత్తుకు ఒక అందగా వుండును. పిల్లలు కావా లనుకొనువారు రెండు కవచాలను ధరించాలి. ఒకటి పురుషుడు రెండవది స్త్రీ. వెల. రాగికేసు రూ 1-15-0. వెండికేసు రూ 2-12-0.

అసత్యమని ఋజువు చేయుచో రూ. 500/- లు బహుమతి. అది నిరుపయోగమనుచో వెల వాపసు చేయబడును. 11 (2-124)

SHRI ANAND SWAMI,
Post Box 61 (A. P. M.LAHORE)

a Quick remedy for FILARIA

ARSENO-TYPHOID has been successfully used since 1928 in FILARIAL FEVER, ELEPHANTOID LEG, HAND and every form of FILARIA

ARSENO-TYPHOID

Particulars Free From
CALCUTTA CLINICAL RESEARCH
6, CHOWRINGHEE ROAD, CALCUTTA.

మేము తయారుచేయునవి—

డక్ బ్యాక్ వాటర్‌ప్రూఫులు

(రబ్బరుతోను, రబ్బరు లేకుండాను తయారుచేయబడినవి)

- ఆస్పత్రి పరికరములు

రబ్బరుగుడ్డ (ఆస్పత్రి పక్కగుడ్డలు), మంచుగడ్డ సంచులు, వేడినీళ్ల సంచులు, గాలి తలగడలు, గాలి రింగులు, గాలి కుషన్లు, సర్జికల్ చేతిగ్లౌవులు వగైరాలు.

- ప్రయాణవస్తువులు

హోల్డాలు, కిట్-సంచులు. ఆహారాలు పెట్టుకునే సంచులు వగైరాలు.

Bengal Waterproof Works (1940) Ltd.

బెంగాల్ వాటర్‌ప్రూఫ్ వర్క్సు (1940) లిమిటెడ్.

ఫ్యాక్టరీ, హెడ్డాఫీసు:-పనిహాటి, 24-పరగణాలు (బెంగాల్.)
కలకత్తా షోరూములు:-12, చౌరంఘీ, 86 కాలేజవీధి,
బొంబాయి బ్రాంచీలు:-377, హారన్ బీ రోడ్డు (ఫోర్టు) బొంబాయి.

ఎంత సంతోషంగా ఉన్నాడు!

యౌవనదశలో మంచి ఆరోగ్యంగా వున్నవారు ఎంత సౌఖ్యంగా వుంటారు! అశ్రద్ధ, దురలవాటులవలనచే, చాలామంది ఆరోగ్యం చెడిపోతుంది. జీవశక్తి నశిస్తుంది.

శుక్రసంజీవన్ ధాతుపుష్టికి అపూర్వమైన ఆయుర్వేదౌషధము. అతిమధురముగా పనిచేయు ఔషధమాత్రమిది. మందురూపకంగా యిది నరాలను బాగుచేసి, బలపట్టించును. ఇంద్రియనష్టమును ఆపుకుంది. గుండెకు బలం పట్టునట్లు చేస్తుంది. ఆహారంగా, యిది రక్తాన్ని అభివృద్ధిపరిచి వృద్ధిచేస్తుంది. కండరాలను బలపరుస్తుంది శరీరానికి దారుఢ్యతత్వ కలిగించి, జీవశక్తిని చేకూరుస్తుంది

ఆరోగ్యానికి, దారుఢ్యానికి పెన్నిధులే మూలాధారం. శుక్రసంజీవన్ పెన్నిధులకలియిన నరాలకు, మెదడుకు మంచి గుణమిచ్చును.

అధ్యక్షుడు-డాక్టర్ తోలేశెట్టి చంద్రఘోష్, ఎం. బి. ఆయుర్వేదశాస్త్రి, ఎఫ్. సి. ఎస్. (లండన్), ఎం. సి. ఎస్. (ఆస్ట్రేలియా) లోగడ బరోడా రాష్ట్రపు కళాశాల రసాయనశాస్త్రోపాధ్యాయులు.

శుక్రసంజీవన్

యౌవన ఆరోగ్యాన్ని వృద్ధి చేస్తుంది.

అష్టాంగ లవణ్ జీర్ణశక్తిని వృద్ధిచేస్తుంది. జీవశక్తి తక్కువగా నున్న వారందరికి సాధారణంగా, జీర్ణకోశ రోగాలు వుంటూనేవుంటై. అందుచే శుక్రసంజీవన్ కొనేటప్పుడు అష్టాంగలవణ్ కూడ కొనుక్కొనండి అది క్వరలో గుణం కలిగిస్తుంది.

సాధన ఔషధాలయ — ఢాకా.

ప్రశస్తమైన, ఆయుర్వేదౌషధముల తయారుచేయువారు.

బ్రాంచీలు, ఏజన్సీలు : ఇండియాలోను, విదేశాలలోను కలవు.

మద్రాసుబ్రాంచి:—17-వీ, బ్రాడ్వే : : మైసూరుబ్రాంచి:—115, సంతపేట.

ఆంధ్ర, దత్తమండలములకు, నైజాంరాష్ట్రములకు సోల్ ఏజంట్లు:

శ్రీనివాస మెడికల్ & ఫ్యాన్సీ వర్క్సు,

రేపల్లె (గుంటూరుజిల్లా). అన్నిచోట్ల ఏజంట్లు కావలెను.

BSA-72.

సంతానము తప్పక కలుగును

మందుఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం ఐన తర్వాత చాలాకాలంవరకు బిడ్డలు కలుగని స్త్రీలు మా మందును వరనగా ఏడు రాత్రులు పుచ్చుకొన్న సంతానవతులగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్" వాడవలెను. 8-వ రాత్రినుండి నియమము అక్కరలేదు. ఆమె గర్భవతి యగును. యీ మందు నేమంది స్త్రీలకు సంతాన భిక్ష పెట్టింది.

ఒక "ప్రెగ్నాల్" సీసాలో యేడుమోతాదు లుండును.

వెల రూ. 2/8/- పోస్టేజి రు. 0—9—0 వేరు.

ఆర్డర్లను యీ దిగువ అడ్రసుకు పంపుకోండి:—

లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,

సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ.

LADY DOCTOR, ZENANA DAWA KHANA,
C. D. T. Post Box 34, DELHI.

నవీనమైన వాయిల్సురకాలు!

ఖద్దరు వాయిల్సు భారతదేశమునందే గాక విదేశములయందు కూడ నాణ్యమైనవిగాను, పటిష్టమైనవిగాను ఎంచబడుచున్నవి. 65 సంవత్సరములు పైగా ప్రఖ్యాతిచెందిన మిల్లులో తయారైన ఈ వాయిల్సు యొక్క అందమైన మన్నూ, నేత, పటిష్టమూ ఇతర వాయిల్సులో నుండజాలవు.

మిటాక్ వాయిల్సు

అద్దకము వేసినవి, రంగు వేసినవి, మెర్సిరైజ్ చేసినవి.

ది ఖటావ్ మెర్జి స్పిన్నింగ్ అండ్ వీవింగ్ కంపెనీ, లిమిటెడ్., బొంబాయి.

K. M 11

ప్రజలకు లివర్ బ్రదర్సు వారి సందేశము నెం. 8 రు.

సబ్బు జాగ్రత్తగావాడిన



వెక్కువరోజులువాడవచ్చును

సబ్బులు తయారుచేయుటకు కావలసియున్న రసాయనిక పదార్థములు, యుద్ధ సమయములో విరివిగా లభించకపోవుటచే, అందరికి సరిపడునంత సబ్బు సమకూరుట లేదు. అయినప్పటికిని, ప్రతివారును ఆరోగ్యతావసరము ననుసరించి, గృహము, గుడ్డలు, దేహము వీటిని పరిశుభ్రముగా యుంచవలయును. కావున సబ్బువిషయమై మిక్కిలి శ్రద్ధవహించి వీలయినన్ని రోజులవరకు సరిపోవునట్లుగా వాడుడు. మీ సహాయముకొరకు క్రింది విషయములను గమనించుడు.

సబ్బునునీటిలోతడవనియ్యవద్దు

సబ్బును వుపయోగించేటప్పుడు అనవసరంగా నీళ్లలో నానివ్వవద్దు. సబ్బు నీళ్లలో తొందరగా కరిగిపోవుగల స్వభావము కలదగుటచే, ఏ మాత్రం నీళ్లలో తడవనిచ్చినా కనీసము ఒక మాట చిన్నబిడ్డకు కావలసినంత సబ్బు వ్యర్థము కాగలదు. సబ్బును చిల్లులుగల పెట్టెలో పెట్టండి. సబ్బును యీ విధంగా పొడిగా వుంచినయెడల దానిని చివరవరకు వాడుటకు వీలగును.

పాతసబ్బునుక్రొత్తదానికిలతికించండి



చిన్న సబ్బుముక్కనైనా పారెయ్యవద్దు. పాతసబ్బుముక్కను క్రొత్త సబ్బునుతడిని క్రొత్త దానికి పాతముక్కను అతికించి ఎండపెట్టుడు. ఈ విధంగా పాతసబ్బును చివరదాకా వుపయోగించవచ్చును. ఈ పద్ధతి సన్‌లైటు, లైఫ్ బాయి, లక్సు టాయిలెట్ యీ అన్ని సబ్బులలోను అవలంబించ వచ్చును.

మరీఅపరితముగాపోకండి

మేము సబ్బును జాగ్రత్తగా వాడమని చెప్పటములో అసలు సబ్బును తక్కువగా వుపయోగించమని కాదు. సబ్బు శుచిగా వుండుటకు అవసరము — ఆరోగ్యముగా వుండుటకు బట్టలేమి, దేహమేమి, శుచిగా వుండుటావశ్యకము. కనుక మీ బట్టలను దేహమును ఎల్లప్పుడు సబ్బుతో శుభ్రపరచుకొనుడు — గాని సబ్బును అనవసరంగా మాత్రము వాడుకలో పాడు కానివ్వవద్దు.

లివర్ బ్రదర్సు — మంచి సబ్బులు తయారుచేయుదురు

సన్‌లైటు • లైఫ్ బాయి • లక్సు టాయిలెట్ • లక్సు లైఫ్ బాయి టాయిలెట్ • విమ్ • మంకీ బ్రాండ్

L.COM-33-169TL

పసుమర్తి కన్నయ్యశెట్టి అండ్ సన్. టెలిఫోన్. 4025. తంతివిలాసం GOLDWORKS.



సీమ కమలములు సవరం బంగారు ఆభరణములు సీమపెండి సామానులు ...

మదరాసు.

కష్టసుఖాలు

[కథ]

శ్రీ హారంబ బాబు

సంసార జీవనాడంబరం కొరకంతయునా లేదు కవికి. తండ్రి చనిపోగానే ఆ భారమంతా భార్య శ్యామ శక్తిమీదవేసి ముఖంలో తొలిత నుంచి వెలిగే ఆన దమందహాసరేఖను నిలుపుకున్నాడు. కానీ శ్యామకు ఖాన సహజమైన యౌవ్వనకళ తొలగిపోయి గాంభీర్యానికి తావిచ్చింది.

సంపదగల సంసారం కాదు. తండ్రి కోమట్ల చిట్టా ఆవర్జాలు వ్రాసి పేద సంసారాన్నింతకాలం గడిపాడు. కుమారుని సైతం ఈమార్గంలో నడుప ప్రయత్నించాడు, కానీ ప్రయత్నం సఫలం కాలేదు.

తండ్రి చనిపోయిన తరువాత కుమారుడు వైశ్యవ్యవసాయం ఆరంభించాడు, కానీ ప్రయోజనం లేకపోయింది. కవితారాధన చేసే అతనికి చిట్టా ఆవర్జాలు వ్రాయటం నిర్జీవమై నిరుత్సాహం కల్పించింది. శ్యామకి సంసారం మెలా గడపటమో తోచలేదు. భర్త శోకగూటు ప్రశ్నించింది.

"ఇంటనున్న రవంతి చెల్లిపోయింది. ఇక కీటకం గడపట మెలా?

"నీకు తెలుసు; భగవంతు డెరుగు."

"మగవారయి మీకు తెలియదు!"

కవి జనా బివ్వక పాడ నారంభించాడు.

"చాలించండి. చీకటిలో ఇల్లు కాలుతూంటె అరుణోదయాన్ని వర్ణించటం! సిగ్గు లేదూ?"

"సిగ్గు! సిగ్గెందుకు?" అంటూ కవి నవ్వనారంభించాడు.

కోపంతో గిర్రున తిరిగి శ్యామ వెళ్లింది. కవి ఆవర్జాపుస్తకం తెరిచాడు. కలం నడువ లేదు. నది ఒడ్డున కూచోవాలని కోరిక రేకెత్తింది తనని మనస్సులో.

చెంతనే నది. కవి తిన్నగా వెళ్లాడు నదివంక. ఒడ్డున కూచుని ఆకాశంవంక చూపాడు. దూరాన నల్లని మేఘాల చెంత తెల్లని పక్షుల పంక్తులు దేరి వెడుతూన్నవి. డమటి దిక్కు చూసాడు. వసంతవర్ణపు తెఱ అరుని చూపు వాపింది. నవక కిలకిలమని తన చెవుల్లో గిలిగింతలు చేసింది. తిరిగి చూసాడు. చెట్టుమీద గూడులో పిల్లకు తినిపించుతూంది పక్షి ఒకటి. కొమ్మలలో వ్యాపించిన లత మనోహరమైన సంధ్యను చూసి రంగురంగుల పూలను ఆనందబాష్పాలు లా రాలుస్తూంది. అంతా నిశ్శబ్దమైంది. నది కలకలస్వనంమాత్రం వినిపించుతూంది కవికి. స్వరం కలుపుతూ గానంచేసా డతడు.

కవి ఇంటికి మళ్లేపరికి శ్యామ విరక్తి చూపించలేదు. మందహాసం చేస్తూ సంధ్యదీపం పట్టుకొని తులసిచెంత నిలుచునుంది. "మెస్నిగ్ధకల్యాణమూర్తి — ఆమెకళ్లలో వున్నరజనీప్రసన్నత-శరీరభంగిమలో రజనీ యుగ్యష్ఠ రహస్యలహరి. కవి ఆమె కొంచెం గా "కల్యాణీ" అని పిలిచాడు. శ్యామ కిలనవ్వుతూ "కల్యాణి కాదు, శ్యామా" అని వెలుగు లాక్కుంది. గాలికి దీప మారింది.

2

మూడుసంవత్సరాలు శ్యామ సంసారం గడపటంలో నిస్సహాయయై పరిశ్రమచేసింది. పేదతీరం ఇంటినుంచి బయట నొక్క అడుగైన వేయకపోవటమే కాక, నట్టింట పీటచేసి కూచుంది. కవి కవితాదేవి నంతగా చిత్రించలేదు, చిత్రింపబడిన రసవంతసైతం ప్రజలను రంజింపజేయలేదు. సంగీతపు ఆకలితో శ్యామ తన సహనశక్తి ప్రదర్శించి నపుడుమాత్రం ఆమె కుత్సాహం కలిగించబానికని కవి వ్రాయ వారంభించుతాడు, నదిని వినిపించుతాడు.

"విను శ్యామా! రాజపుత్రిక ఏమంటూందో"

తొలుత శ్యామ హృదయం కోపంచేసి నుండేది. కవితి వింటూ నుండెమంట చల్లలేది, కుతూహలం కలిగేది.

"తరువాత? తరువాత?"

"తరువాత ఏమీలేదు"

"ఇంత చక్కగా మీరు వ్రాస్తారేం!"

"నీ కెంతో చక్కగా అనిపించుతుందేనా కవిత్వం?"

"పిఠిభాగవతపుపాటలు వ్రాయరాదూ? పేరు కలుగుతుంది, డబ్బు కలుగుతుంది"

"ఎంతో నైపుణ్యం గలవారున్నారా పాటలు కూర్చటానికి. నేను వ్రాస్తే ప్రజను ఆకర్షింపను. నా కవనమంతా నీకు వినిపించటానికే"

"కాదు. మీరు వ్రాయక తప్పదు"

కవి భాగవతపుపాటలు వ్రాయ నారంభించాడు. ఆపాటలు విని శ్యామ సంతోషానికి మేఱలేదు. కానీ ప్రజలు వాటి నుపహారంగ సైతం గ్రహింప వెనుదీసారు. పాటలలో రాగం తాళం మేళవించలేదు.

"మాసావు, శ్యామా?"

"బాహ్యాడంబరాన్ని పూజించే ప్రజలకు అంతర్గతసౌందర్యాన్ని గ్రహించే శక్తి లేదు"

కవి మందహాసం చేసాడు.

"మీరోమాటు చెప్పారు, కష్టసుఖాలు కావడికుండ లని. మన కష్టాలిలా వేలు గట్టి నిలుచుంటాయి, పోవ వస్తూనూ?"

"నుగుటి వ్రాతె నూతోల్లు చింతించినను తప్పదు.?

"ఒక్కరే కష్టమంతా అనుభవించాలని భగవంతు డాశిస్తాడేం?"

"కర్మఫలం"

"అంటే?"

"మన మనభవించుతూంది."

"సరే, భగవంతు నాశ్రయించితే కష్టాలింకా ఎక్కువవుతాయట నిజమే?"

"నిజం,"

"ఏం?"

"సుఖం కలిగితే భక్తుడు సర్వం మఱచిపోతాడు, భగవంతుని సైతం."

"మన గడ్డికొంప రాజప్రాసాదమై మనం రాజభోగం అనుభవించినను అతన్ని మఱువను."

"ఈ ప్రతిజ్ఞ ఐశ్వర్యంలో నిలువ దని అతి డెఱుగును."

"చూడండి, నిర్మలమైన ఆకాశం, దాని కావల దేవుడు లేడూ? మనదుఃఖం చూడటంలేదూ?"

"ఉన్నాడు. ఆకాశంలోని మనోహరత్వం మన దుఃఖాన్ని కప్పివేసుంది."

"ఇవ్వాళ మనోరమ యింటికి వెళ్లాను. ఆమె బంగారం గొలుసుమీద వక్షిచమత్కారంగా నుంది".

"అనుకున్నావు నీ కటువంటి గొలుసు లేదని."

"కాదు. ఆమె నా మెడలో వేసిం దా గొలుసు. అనుకున్నాను మీ రప్పుడు నన్ను చూడలేకపోయారని."

"చూసేభాగ్యం లేదు."

"ఎప్పుడూ చీకటిగా నుండను. చీకటి తరువాత వెలుతురు వస్తుంది. ఆవెలుతురులో చూసేభాగ్యం కలుగుతుంది."

"ఎవరి కెఱుక?"

త్వరలో పేదతీకపురేయి గడుస్తుం దని ఐశ్వర్యప్రభాతం వస్తుం దని శ్యామహృదయంలో ఆశ ఉదయించిం జంచేతనో. ఆమె కళ్ల దుదుట పేదకొంపలు భాగ్యప్రాసాదాలుగా, ఐశ్వర్య జ్యోత్స్న సంపూర్ణ రాహుగ్రహితచంద్రికగా మాఱటం చూసింది. తన ఆశ పేరాసయైనను నిర్హేతుకం కాదు.

3

"సదా గంభీరంగా ఏం ఆలోచించుతూంట, శ్యామా?" అని ప్రశ్నించాడు కవి కవికంఠంలోని ఆదరాన్ని ఎదుర్కొనేది శ్యామమృదుస్వరంలోని సంకల్పనయొక్క దారుఢ్యం.

"దుఃఖం చిరంజీవి కాదుగా?"

"సుఖం కలిగితే."

"చింత స్థిరమైతే రామాయణం భారతం అబద్ధం. నీరం కాదు, రాత్రితరువాత పగలు వస్తుంది."

రోజులు గడుస్తున్నవి. కానీ శ్యామ నిరీక్షించుతూన్న ప్రభాతం రాలేదు. ఆమెలో ఆధైర్యం నిరుత్సాహం నిండుకున్నవి.

"రామాయణం నిజం? సీత, సావిత్రి, దమయంతి —"

"అంతా నిజం శ్యామా! మనం చిరకాల మనుభవించి దుఃఖంతో ఐక్యమయాం. దుఃఖంకి మనకు భేదం లేదు. దుఃఖాన్ని దూరం చేసినా మనకు సుఖం లేదు. మనం మూర్తీభవించినదుఃఖం. కలిసిన ఇత్తడి బంగారం పడబఱుపవచ్చును, కానీ ఇత్తడిలోనుంచి ఇత్తడిని ప్రత్యేకించి ప్రయోజనం లేదు."

"ఈసైజం నిజం కానీ మీవేదాంతం నచ్చలేదు. మగవా డింట కూచుంటే లక్ష్మికి చోటు లేదు."

"ఏం చేయాలి?"

"నిష్ప్రయోజకులు రెండుపూటలు తిండి సంపాదించుకుంటారు. మీచేత కాదేం?"

కవి నవ్వాడు. జనా బివ్వక గానమారంభించాడు.

"తనపాట్ట పోషించుకోటానికి శక్తిలేని మగవాని బ్రతుకు —"

కోపం ఎక్కువ కావటంవలన వాక్యం పూర్తికాలేదు. క్రమంగా కలకంఠి శ్యామను పేడతీకం కలహకంఠిగా జేసింది.

"నే నింకొకరిని పెళ్లాడియుంటే?"

"సుఖంవియుందువు శ్యామా!"

"నిశ్చయంగా"

"సుఖం బజారులోని వంకాయలైతే దుఃఖాని కీప్రపంచంలో చోటు లేకపోతుంది."

విరక్తితో శ్యామ వీధిలోనికి వెళ్లింది. మనోరమయింట దాస్యవృత్తి అవలంబించిందామె. భర్తలో నుంచి తగని మనోలాలస తను ప్రయత్నించి తప్పించలేకపోయింది. అతను శ్రమపడడు; ఆకలి నోర్చగలడు! తానో? పరిశ్రమ చేయకపోతే పశింపశేని ఆకలి నెలా తీర్చుకుంటుంది?

4

మనోరమ కాశీ వెళ్ల నిశ్చయించింది. వెంట నొక పరిచారిక కావాలి. తనఉద్దేశం శ్యామకు తెలిపింది భర్తను విడిచి వెళ్లటానికి ఆమె మనస్సు వెనుదీసింది. కానీ ఆనాయాసంగా కలుగబోయే పుణ్యక్షేత్ర దర్శనం ప్రలోభనం ఉత్సాహం కలిగించిందామెలో.

"నిద్రపోతున్నారా?"

"లేదు"

"మనోరమ కాశీ వెడుతుంది. నన్ను వెంటరమ్మని చెబుతూంది."

"వెడతావా?"

"మీరు చెబితే."

"నేను చెప్పితే నీవు వెళ్లగలవా? శ్యామా!—"

"అలా అనవద్దు."

"నిరుపాయం వలన నీవు వాళ్లింట పని చేస్తూన్నావు. వేయి కష్టాలు కలిగినను నీ ముఖంలో వెలిగే వెన్నెల నాసుండెలో అలముకున్న చీకటినితొలగించుతూంది. నిన్ను విడిచిఉండలేను. అంతే కాదు—"

"మఱి?"

"చావు పుట్టువు లెప్పుడు సంభవించుతవో చెప్పలేము."

శ్యామ భర్తసుండెమీద పడి ఏడ్చింది.

మనోరమతో శ్యామ తీర్థయాటనకు వెళ్లింది. కవిసుండెలో విరహం విజృంభించి కవిత్వాన్ని జనాకర్షణీయంగా జేసింది. మనోరమ యింటికి తిరుగుగా వెళ్లాడు కవి. ఆమె వ్రాసిన ఉత్తరాలలో శ్యామకబురు లేకున్నను "అంతాక్షేమం" అనే వార్త అతని కానందం గొలిపేది. ఉత్సాహంతో నడిబొడ్డున కూచుని విరహగీతికలు వ్రాశాడు.

మనోరమ తిరిగివచ్చింది. కానీ వెంట శ్యామ లేదు. కఠోరమైనవార్త కవిచెవులను బధిరం చేసింది. శ్యామ ఈ ప్రపంచాన లేదు! అతడు నమ్మలేదు! అతని హృదయాన్ని పరీక్షించటానికి శ్యామ ఎవరెరుగనిచోట దాగియుంది!

ఇన్నాళ్లు శ్యామ యింట లేదు. కానీ, నే డతని కిల్లు శూన్యంగా కనిపించింది. విరహగీతికలు స్నేహితుల కిచ్చి ఇల్లు విడిచి వెళ్లాడు.

5

ఒకనాడు కవి కాశీ చేరాడు. శ్యామ కనిపించుతుం దని ఆశ! కాశీ అతన్ని ఆకర్షించింది. చాలరోజులు గడిచాయి.

పలచగా చీకటి క్రమ్మింది. ఇలుకు సందు. ఇళ్లలోనుంచి దీపాల వెలుతురు దారి నొకింత చూపించుతూంది. కవి వస్తూన్నాడామార్గాన. అకస్మాత్తుగా ఎదుట, చెంత కనిపించింది శ్యామ! ప్రేతస్వరూపం కారుగా! శ్యామ కాదు. ఆమె ముఖాన చిరదుఃఖచిహ్నం లేదు. ఉత్సాహం, ఉద్రేకం, సంతోషం తాండవించుతూన్నవి. బంగారువగలు, బనారస్ చీర సహజసౌందర్యాన్ని ద్విగుణీకరించుతూన్నవి. ఆనందభరించలేక కవి ఆమెను కౌగలించబోయాడు. ఆమె తప్పించుకొని వెంట రమ్మని సంకేతరూపంగా చెప్పింది.

ఇద్దరూ వెళ్లారు చంద్రుతీర్థంవంక, నిర్జన శ్మశానం. భర్త కాళ్లకు మ్రొక్కింది శ్యామ, కానీ పాదాలను ముట్టుకోలేదు. ఆవేగంభరించలేక కవి ఆమెను దగ్గరగా చేర్చుకోయాడు. తప్పించుకొని ప్రశ్నించిందామె

"క్షేమంగా నున్నారా?"

"శ్యామా!"

"మీ శ్యామ చనిపోయింది. ఆమెను పిలిచి ప్రయోజనం లేదు. రామాయణం, భారతం అబద్ధం కాదని జ్ఞాపకముంది ..... నుండెలో దావాగ్ని నెలకొంది."

"నీకోపం ఇంతదూరం వచ్చాను. చేరుతూన్నకొలది దూర మవుతూన్నావు. నీవు చచ్చిపోయావని అందరు చెప్పారు. నేను నమ్మలేదు."

"ఏం?"

"నాశ్యామ నన్ను విడిచి ఎక్కడికీ వెళ్లదు నే నెఱుగక, పరలోకమైనా."

"మీకు తెలుసునా?"

"తెలుసునని కాదు. వెళ్లదని ఆమెను మళ్లా చూడగలిగాను."

"ఈఆశ నాప్రాణాలు నిలిపింది. ఆనాడే శరీరం కళేబరమైనతనాడే చనిపోదును."

కవి త్రుళ్లిపడటం చూసి శ్యామ మందహాసంచేస్తూ చెప్పింది,

"దుఃఖంతరువాత సుఖం వస్తుందని మీ రెందుకు నేర్పారు? సుఖం కోపం నిరీక్షించి నాసుండె నిరుత్సాహంతో నిండింది సుఖం రాలేదు. కారణం? సుఖం తనంతట రాదు. రప్పించాలి—నేడు ఈచీర, ఈనగలు, ఈ కళ—దుఃఖం, కష్టం నడికినా కనిపించదు నాలో."

చాలసేపు కవి ఆమెముఖంవంక తదేక దృష్టితో చూసి చెప్పాడు.

"నీసుండెలోని రహస్యం కనుక్కున్నాను. సుఖంకోసం నడికినడికి ఆవేగంతో, మందహాసం చేస్తూన్న దుఃఖాన్నిలో సుఖజ్యోత్స్నయని పొఱబడి ఉఱికింది నీ సూక్ష్మదృష్టి. ఆదుఃఖముందహాసమే ఇపుడు నీలో వెలుపడుతూన్నకళ!"

శ్యామభర్తపాదాలమీద వ్రాలి వెక్కి వెక్కి ఏడ్చింది.

"కుమిందుతావా?"

జనాబివ్వక కవి ఆమెను బాహువులలో బంధించాడు. ఆరెండుసుండె లొకటయి ఒకరి రహస్యం ఇంకొకరికి చెప్పుకొని ఆనందంతో ఎన్నోగోలలు గడుపలేదు. పశ్చాత్తాపం ఎడబాటు కల్పించింది. ఈసారి శ్యామ నిజంగా ఈప్రపంచాన్ని విడిచింది.

బొంబాయి టెక్‌స్టైయిలు

కమిషనరుగారు 1943 వ సం॥ ఆగస్టు 27-వ తేదిన జారీ చేసిన ప్రకటన

ఆగస్టు 19 వ తేది గల ప్రకటనలో చిరరనున్న పేర్కొనబడిన ప్రకారము ఆగస్టు 31 వ తేదికి తరువాతి పూరా జిల్లాలో/పట్టణాలలో తమవద్ద నున్న నుర్తు వేయబడని నిల్వలను కంట్రోలు బోర్డువారి ద్వారా ఇండియా గవర్నమెంటు వారికి వారు యివ్వజూపునపుడు వర్తకులు, ఈ క్రింది క్రమమును అనుసరించవలెనని ఇందు మూలముగా ప్రకటించడమైనది:—

1. నూలుబట్టల యొక్కయు, నూలు యొక్కయు (పై అధికారపు) ఉత్తరువు యొక్క కార్యమాల నిమిత్తము బట్టల కొరకును నూలు కొరకును దరఖాస్తులు, క్రమముగా సెంబరు $\frac{CBX}{CL}$ లేదా $\frac{CBX}{Y}$ నమూనాలలో రెండు ప్రతులుగా వ్రాయబడి రాష్ట్రము/సంస్థానము వలన పేర్కొనబడిన అత్యంత సమీపమున నున్న స్థానికాధికారికి పెట్టుకొనబడవలెను. టెక్‌స్టయిలు కమిషనరుకు దరఖాస్తు పెట్టుకొనుట మూలముగా నమూనా ప్రతులను పొందవచ్చును. (ఇటుతరువాత రాష్ట్రాలయందున్న రాష్ట్రము సంస్థానములయందున్న రాష్ట్రము స్థానికాధికారులకు నమూనాలు పంపబడును.)

2 దరఖాస్తుతో ఈ క్రిందివాటిని కూడ జతపరచి పంపవలెను:—

(a) బట్టలు/నూలు ఏ ఖరీదుచొప్పున కొనబడినదో ఆ ఖరీదును చూపునట్టి పైకమును చెల్లించుటకైన ఇన్‌వాయిసులయొక్కయు రసీదుల యొక్కయు నకళ్లు (కొరబడిన యెడల అసలు ఇన్‌వాయిసులను రసీదులను హాజరుపరుచబడవలెను.) వీటితో కూడ వడ్డీ మరియు కలిగిన ఖర్చులయొక్క వివరమును కూడ పంపవలెను.

(b) 1943 వ సం॥ జూలై, ఆగస్టు నెలలలో దరఖాస్తుదారుడు చేసిన ఈ వస్తువుల విక్రయముల యొక్కయు, అట్టి ప్రతి విక్రయపు ధరయొక్కయు వివరము, దరఖాస్తుదారుడు తన విక్రయముల వివరమును బుజువుచేయుటకు తన పుస్తకములను హాజరుపరుచవలెనని కోరబడిన యెడల అట్లు ఆయన వాటిని హాజరు పరచవలెను. ఈ వస్తువులు ఎట్టి ధరలకు విక్రయమునకు చూపబడెనో తెలుపునట్టి కొనుగోలు దారులకు పంపబడిన వుత్తరములు, సర్క్యులరులు, మేనైన నున్నయెడల వాటి నకళ్లుకూడ పంపబడవలెను. తన నిల్వలను విక్రయించుటకు వర్తకుడు చేసిన ప్రయత్నములకు సంబంధించిన ఇతర సాక్ష్యమేమైన యున్న యెడల అది కూడ పంపబడవలెను.

(c) 1943 వ సం॥ ఆగస్టు 19-వ తేదిగల ప్రకటనలో ప్రసిద్ధపరచబడిన ధరలతో పోల్చిచూచినపుడు, యివ్వజూపబడిన వస్తువులకు దరఖాస్తుదారుడు వేసిన గరిష్ఠమైన ధర అంచనా కూడ దరఖాస్తులో తెలుపబడవలెను.

(d) బట్టయొక్క పూరా వెడల్పుతో ఒక మచ్చును నిల్వలలో ఒకటికి మించిన రంగులు కల బట్టలన్న యెడల ఆ రంగులలో తునకలను కూడ పంపవలెను.

3. స్థానికాధికారి పిలైన యెడల టెక్‌స్టైయిలు కంట్రోలుబోర్డు తాలూకు స్థానిక సభ్యునితో ఆలోచించిన మీదట దరఖాస్తును టెక్‌స్టైయిలు కమిషనరుకు పంపవలెను నిల్వయింప చూపబడిన నిల్వలను విక్రయించుటకు దరఖాస్తుదారుడు నిజమైన ప్రయత్నములు చేసెనని తాను తృప్తిపడిన యెడల ఆయన సదరు దరఖాస్తులో అట్లు వ్రాసి మరి పంపవలెను. ఈ విషయములో స్థానికాధికారి తృప్తిపడని యెడల యివ్వజూపబడిన వస్తువులను కొనుటకు గవర్నమెంటు వారికి యిష్టము లేదని యెండార్సుమెంటు వ్రాసి వర్తకునకు దరఖాస్తు త్రిప్పివేయబడును. మరిన్ని జిల్లాలు/పట్టణాలు వెంటనే తెలుపబడని యెడల వుత్తరువు ప్రకారము ఫిర్యాదు చర్య తీసుకొని రాబడుటకు దరఖాస్తుదారుడు అర్హుడై యుండును.

4 స్థానికాధికారివలన బలపరుపబడిన దరఖాస్తులు అందిన మీదట టెక్‌స్టైయిలు కమిషనరు టెక్‌స్టైయిలు కంట్రోలు బోర్డు తాలూకు చేర్మనుతో సంప్రదించి అమ్మజూపబడిన వస్తువులకు గరిష్ఠమైన ధరను, (నూటికి 5 నుండి 7 వరకు మారునట్టి) త్రోసివేతను నిర్ణయించి అమ్మజూపబడిన వస్తువులను గవర్నమెంటువారి పక్షమున కొనుటకు చివరికి నిర్ణయింపబడిన యెడల అంగీకరింపబడిన ధర చొప్పునను త్రోసివేతతోను కొనదలచుకొన్నామని దరఖాస్తుదారునకు రూఢిగా చెప్పుటకు బోర్డుయొక్క చేర్మను కోరబడును.

5 అమ్మజూపబడిన వస్తువులు ఆమోదింపబడిన యెడల సదరు వస్తువులను పరిష్కరించుటను గూర్చియు వాటి నిమిత్తము పైకమును చెల్లుబడి చేయుటను గురించియు సలహాలు బోర్డుయొక్క చేర్మనుగారు వర్తకునకు ఇచ్చెదరు. సదరు వస్తువులు అంగీకరింపబడని యెడల ఆ విషయమును తెలుపు యెండార్సుమెంటుతో దరఖాస్తు అది అసలు యే స్థానికాధికారి ద్వారా పంపబడినదో ఆస్థానికాధికారి ద్వారా త్రిప్పివేయబడును.

6. పైన చెప్పబడిన విధముగా ఒక వర్తకుడు గవర్నమెంటువారికి వస్తువులను యివ్వజూపిన సందర్భములో అట్టి వస్తువులు, పై అధికారపు వుత్తరువు యొక్క 14 (1) వ క్లాజు తాలూకు నిబంధనలనుండి తాత్కాలికముగా యిట్లు మినహాయింపబడినమూలన అతని దరఖాస్తుమీద గవర్నమెంటువారు ఒకనిర్ణయమునకు వచ్చువరకు, సదరు వస్తువులను పూరా బేళ్లలో ఆయన వుంచుకొనవచ్చును. ఆయన దరఖాస్తుపంపినట్లు దాఖలా నిమిత్తము దాని మూడవప్రతిని తానుంచుకొనవలెను. సదరు నకలుమీద, దరఖాస్తును స్థానికాధికారికి పంపిన రిజిస్టరు కదరు యొక్క నెంబరును తేదీని సిరాతో వ్రాయవలెను. దరఖాస్తు తాలూకు యీ నకలు, పై అధికారపు సిబ్బందియొక్క యే స్థానిక వుద్యోగియైన కోరినపుడు హాజరు పెట్టబడవలెను.

7. ఒకవర్తకుని దరఖాస్తును గూర్చి ఆలోచించు చున్నప్పుడు గవర్నమెంటువారికి యివ్వజూపబడిన వస్తువులను తానుయితరత్రా అమ్మకలిగిన యెడల ఆతను అట్లు చేయుటలో ఆక్షేపణ యెంతమాత్రము ఉండెడు.

మదరాసు గవర్నమెంటువారు జారీచేసిన 1943 వ సం॥ సెప్టెంబరు 4 వ తేది గల ప్రకటన

1943 వ సం॥ ఆగస్టు 27 వ తేది గల టెక్‌స్టయిలు కమిషనరుగారి ప్రకటనలో ప్రకటింపబడిన క్రమము చొప్పున 1943 వ సం॥ ఆగస్టు 31 వ తేది తరువాత గుర్తు వేయబడనట్టియు విక్రయింపబడనట్టియు తమ వద్దనున్న పూరా బేళ్లలో లేదా పెట్టెలలోనుండు బట్టల లేదా నూలు నిల్వలను ఇండియా గవర్నమెంటువారు కొనగోలు చేయు నిమిత్తము యివ్వజూపుట కుద్దేశించుచున్నట్యాగా, నిల్వలు యేయేజిల్లాలో నున్నవో ఆజిల్లాయొక్క టెక్‌స్టయిలు కంట్రోలు ఆఫీసరుకు తమ దరఖాస్తులను పెట్టుకొనవలెను. నీలగిరిజిల్లాకు తప్ప తక్కిన ప్రతి జిల్లాకును ఒక ప్రత్యేక టెక్‌స్టయిలు కంట్రోలు ఆఫీసరు కలదు. నీలగిరి జిల్లా, కోయంబత్తూరు టెక్‌స్టయిలు కంట్రోలు ఆఫీసరు విచారణాధికారములో చేర్చబడినది

ఉచితము! ఉచితము!

ప్రశస్తమైన లివర్ రిస్టువాచీలు స్విడ్జర్లాండులో తయారైనవి.

10 సంవత్సరములు గ్యారంటీ.

రు. 1000 లు పందెము అద్భుత పరిశోధన

మ్యాజిక్ ఉంగరం

ఈ ఉంగరం మ్యాజిక్, మెస్మరిజం వల్ల తయారుచేయబడినది. దీనిని ధరించినవారు ఎటువంటి అసాధ్యకార్యము నైన సులభముగా సాధించగలరు. అది యెటువంటి గండం నుండైనా తప్పిస్తుంది. దుష్టగ్రహాల బారినుండి తప్పిస్తుంది. విరోధుల్ని సైతం మిత్రులుగా చేస్తుంది. ప్రేమ, వ్యాజ్యం, ఉద్యోగాలలో జయం. పుష్కలంగా ధనాన్ని ఆర్జిస్తారు. వేయేల యిది కేవలం అంగరక్ష.

నెల రు. 1-15-0. ప్యాకింగు, పోస్టేజీలకు రు. 0-13-0 లు అధికం.

రు. 5-0-0 లకు. 3 రు. 18-0-0 లకు. 12

ఈ ఉంగరాన్ని అందరు కొనేటందుకుగాను మా యేజంట్లకు ఒక నిజమైన చేతిగడియారాన్ని ఉచితంగా యివ్వ నిశ్చయించుకుంటిమి. ఈ గడియారం అందంగా నుండును. 10 సం॥లు గ్యారంటీ యివ్వబడును.

ఒకటి లేక రెండు ఉంగరాలు కొనువారికి పోస్టేజి ఖర్చులు రు. 0-13-0. అధికము. మూడు ఉంగరాలు కొనువారికి పోస్టేజి ఉచితము.

మా ఏజెంట్లను ప్రోత్సహించుటకుగాను యీ గడియారాన్ని బహుమతిగా యిస్తున్నాము. గ్యారంటీ చేయబడిన కాలలో నిలిచిపోయినచో ఉచితంగా, మా స్వంతి బాధ్యతపైన బాగుచేయించెదము. E (2-85)

EASTERN ARTS ACADEMY,

A. NO. 233, LAHORE.